# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

*A Literary Magazine from The Telugu Fine Arts Society, Inc.*




Bulk Rate
US Postage

Address Correction Requested

JULY 1996

# తెలుగు జ్యోతి

*********************************

సంపుటి:13 జూలై 1996 సంచిక:7

*********************************

## THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
**450 Westend Ave. # 60, North Plainfield, NJ 07060**

తెలుగు కళా సమితి



**Board of Trustees 1996 & 1997**

*President*
Dr. Rama K. Jonnada
77 Hillcrest Av.
Morristown, NJ 07960
P: (201) 267-1764
F: (201) 455-0874
e-mail: jonnada1
@chelsea.ios.com

*Secretary*
Mr. Raghav Ponnaluri
450 West End Av. # 60
No. Plainfield, NJ 07060
P: (908) 754-2063

*Treasurer*
Mr. Seshu Tatikola
P : (908) 238-1681
F: (908) 613-8842

**Committees**

*Special Programs*
Dr. D. Srinivasa Rao
P: 914-838-0840
e-mail: dsr@vnet.ibm.com

*Membership Services & Community Affairs*
Mr. Satyanarayana Jasti
P: 516-294-8424

*Telugu Jyothi Publshing*
Mr. Diwakar Peri
(908) 346-1794

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (908)-463-0876
F: (908)-463-1221
e.mail:raghu@webspan.net

**Associate Editor**
Dr. Murty Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
P: (201) 334-4586
F: (201) 334-9086
e-mail:murtyb@webspan.net


## మామాట

హ్యూస్టన్‌లోని వంగూరి ఫౌండేషన్ వారు మొట్టమొదటిసారిగా నిర్వహించిన కథ, గేయాలపోటీలలో ప్రథమ, ద్వితీయ బహుమతులు పొందిన కథలను, గేయాలను 15 – 21 పేజీలలో చదవండి. కథలు రెండూ అమెరికాకు వలస వచ్చిన ప్రథమతరంవారి మనస్తత్వాలు రెండు సంస్కృతులమధ్య సతమతమవడం చాలా నిజాయితీగా నిరూపిస్తున్నాయి. రచయితలకు ఈ పోటీల నిర్వాహకులకు అభినందనలు.

డాక్టర్ గవరసాన సత్యనారాయణ గారి ఆంధ్రుల భోజనం అందరికీ ఉపయోగిస్తుందనే అనుకుంటున్నాను. శ్రీ సత్యనారాయణగారు, ఇక్కడ కొన్ని సంవత్సరాలు ఉండి, తరువాత విశాఖలో మన ఆహారానికి, రాచపుండుకు సంబంధం ఉందేమోనన్న విషయంపై పరిశోధన జరిపారు. ప్రస్తుతం బోస్టన్ లో ఉంటున్నారు. అడగగానే ఉత్కంఠతోకూడిన చక్కని వ్యాసం వ్రాసినందుకు కృతజ్ఞతలు. ఇంకా కొన్ని వ్యాసాలు వ్రాస్తారు. పాఠకుల సందేహాలను, అభిప్రాయాలను తెలియజేస్తే సమాధానాలను ఇవ్వగలము.

రామనాథంగారి మెఱపులు కాలమెంతమారినా, సంప్రదాయాలు మారవని తెలియజేస్తున్నాయి. జాతి మనుగడకు ప్రతీకలైన సత్సంప్రదాయాలు ఎందుకు మారాలి? చెడును విసర్జించాలి కానీ, మంచినుద్వాటించే వాటిని దూరంచేసుకోవడం అల్పత్వం.

రామకృష్ణ గారు, శ్రీనివాసరావుగారు వ్రాసినట్లు మన కళాకారులను మనం గౌరవించడంలో మనం ఎందుకు వెనుకంజ వేస్తున్నామో అర్థంకావడంలేదు. సారస్వత, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలంటే, తగుమాత్రంగానైనా జనం రాకపోవడం వల్ల భయం వేస్తున్నది. సంవత్సరంలో నాలుగైదు రోజులు మన కార్యక్రమాలకని, మన సంస్కృతీ పోషణకని మన తెలుగువారు కేటాయించలేరా అనే సందేహం, సంశయం వస్తున్నది. మరి మీరేమంటారు?

ఇట్లు , తమనేస్తం.......... కి.ర.

ముఖచిత్రం: --- పి. రాధాకుమారి
పుష్పలతలి విజయవాడ

## విషయసూచిక


1. మామాట.................... 2
2. From the President......... 3
3. ద్వారం సంగీత యాత్రా పర్వం..దేవరకొండ.. 4,5
4. 20 Questions....Bharati Kalasapudi..... 7
5. హైదరాబాదులేఖ......ముదిగొండ శివప్రసాద్..... 7
6. విశాఖ....గేయం....దూసి ధర్మారావు .......... 9
7. ఆంధ్రుల భోజనము.....గవరసాన సత్యనారాయణ 10-13
8. అగాధం....కథ...పూడిపెద్ది శేషుశర్మ.............................. ..15-17
9. ప్రవాసాంధ్రుని పరివేదన...గేయం.....జివిఆర్కే శర్మ..... 17-19
10. అర్చన...గేయం...రాజ్యలక్ష్మి పెనుమాక.................... 19
11. లక్షడాలర్లు...కథ...స్రవంతి.... 19-21
12. ఆంధ్రనుండి అమెరికాకు లేఖ..కొండేపూడి సుబ్బారావు22-23
13. చిత్ర (వధ) కథ.........కథ....శశి 25,29
14. మంత్రపు మామిడిచెట్టు...కథ..వేమూరి.... 27,29
15. మెఱపులు....వేమూరి వేంకటరామనాథము.... 28,29
16. ఆవాహన...సీరియల్...ముదిగొండ శివప్రసాద్.. 31-35
17. Application Form............. 36
18. Matrimonials....... 37
19. Answers to 20 questions......... 37



EDITORIAL COMMITEE: Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Ms. Bharati Bhavaraju, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Dr. K. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Laxminarayana Tangirala.


+++++++++++++++++++++++++++++++++++++++++++++++


ADVERTISEMENT DONATIONS:
Inside full page: $300, Half Page:$175, Quarter Page: $100 per year. For cover ads please calll the editor. Our year starts in January and we usually prorate the ads thru December.

*********************************************

The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.


==========================================


We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.........TFAS & TJ Committees.


==========================================

Dear Members/Guests:

We successfully concluded our third program this year - that being the concert tour of members of the Dwaram Venkataswamy Naidu Memorial Trust. They have given 36 concerts in a short period of two months, and they have travelled to various cities by Greyhound bus! In this issue, you will see an article by Sri Devarakonda Srinivasa Rao about that tour. It will be an interesting reading!

I wish to express my sincere thanks to Dr. K.V. Rao for planning schedule of the tour, Sri Devarakonda Srinivasa Rao for ably managing the tour schedule and Sri Srikonda Satyam for helping us with return travel arrangements for the artists to India. I also express my deepest gratitude to organisers and hosts in all the cities visited by these artists (Please see Devarakonda's article for their names). One observation about this concert tour is that it was hosted by Telugu families except in two cities; and mostly attended by Telugus. One reason for this may be that there are many other South Indian artists (at least four groups) visiting U.S.A at the same time, and most of our South Indian friends could not stretch their entertainment budget to attend concerts given by our artists.

I heard from many people commenting to me that Telugus are *not* interested in Classical music and that is why attendance at most of the concerts is poor. On June 8, 1996, only about seventy people attended the concert at Bridgewater, N.J. Many of our members I know, who are interested in Carnatic music, did not attend. I recognize that there are many competing demands on their week-ends. This program was announced well in advance to schedule their week-end plans. One obvious reason for the low turnout in attending a Carnatic music concert given by our Telugu artists is that it must be of low priority to many people. *It is not my desire to question their priorities.* I only want to remind them about the consequences of it on our Telugu artists and on our children, who need to be exposed to this music. Because of the policies and scheduling of tours by various South Indian organizations, opportunities for Telugu musicians to visit U.S.A are dwindling very fast. Our organization can not devote itself totally to Carnatic music, since it is multi-dimentional. Our intersts spread over many different Telugu Fine Arts such as Telugu Dramas, Classical Dances, Music in all forms, etc. My only request to our members is that when we get an occasion (which is not often) to host Telugu musicians, *please try to give higher priority to those concerts when scheduling your week-ends.* This small gesture in this direction may go a long way in retaining Telugu traditions in Carnatic music both here and in India.

**Rama K. Jonnada**


# KALA-BHAVAN

( School of Indian Dances )

is glad to announce that

***KUCHIPUDI*** dance

classes are being conducted by

**Indira Sree Ram**

(Disciple of Vempati Chinna Satyam)

***at New Jersey, Queens, Long Island and Connecticut***



**We are also holding a "KUCHIPUDI" DANCE SUMMER CAMP.**

**Please call for further information and for the nearest location to you.**

**516-775-1389 203-847-3785 908-985-5156**

# 'ద్వారం' సంగీత యాత్రా పర్వం

దేవరకొండ శ్రీనివాస రావు
Wappingers Falls, NY, 12590.

సంగీత కళానిధి కీర్తిశేషులు ద్వారం వెంకటస్వామి నాయుడు గారి పేరు తెలిసిన వారు మనలో చాలా కొద్దిమంది. ఆ మహనీయుడు సంగీత కళకి చేసిన సేవ, వయొలిన్ మీద ఆయన విశిష్ట శైలి, మొదలైన వివరాలు తెలిసిన వారు ఇంకా తక్కువ. పుట్టు గుడ్డితనం వంటి ఎన్నో వైపరీత్యాలని ఎదుర్కొని నాయుడు గారు తమ కళలో అందుకున్న అత్యున్నత శిఖరాలు మన సామూహిక జ్ఞప్తి నుండి ఏనాడో తొలగిపోయాయి. ఆంధ్రులం కాబట్టి, మనవారిని గుర్తించకపోవడం మనకి పెద్దగా కొత్త కాదు కబట్టి, ఇటువంటి విషయాలు మనని అంతగా బాధ పెట్టవు.

కానీ మన కళాకారులనీ, మన ప్రజావంతులని మనం పూర్తిగా మరచిపోలేదని నిరూపించడానికన్నట్టు 1992 లో నాయుడుగారి శతజయంతిని పురస్కరించుకుని "శ్రీ రాజలక్ష్మి ఫౌండేషన్" అవార్డును నాయుడుగారి పేరు మీద ముఖ్యంగా వారి కుటుంబ సభ్యులు నడుపుతున్న "ద్వారం వెంకటస్వామి నాయుడు ట్రస్ట్" కు బహూకరించడం జరిగింది. తెలుగు కళా సమితి లో వున్న ఆనవాయితీ ప్రకారం డా. కె.వి.రావు-డా. జ్యోతి రావు అవార్డు బహూకరించేందుకు ట్రస్ట్ సభ్యులు కొంత మందిని అమెరికాకు తె.క.స. ఆహ్వానించింది. ఈ ట్రస్ట్ సభ్యులు (ముఖ్యంగా నాయుడుగారి పిల్లలు) కూడా ఖ్యాతి పొందిన సంగీత విద్వాంసులే కాబట్టి వారి చేత అమెరికాలో వివిధ పట్టణాలలో సంగీత కచేరీలు ఏర్పాటు చేయిస్తే బావుంటుందనీ, అలా చేయడం నాయుడిగారి స్మృతికి సరైన నివాళి అనీ భావించి తె.క.స. ఆ పనికి పూనుకుంది.

అయిదారుగురు కళాకారులకి ఈ సువిశాల దేశం చుట్టూ ప్రయాణ సన్నాహాలు చేసి, సాధ్యమయినన్ని ఎక్కువ పట్టణాలలో కచేరీలు ఏర్పాటు చేయించడం అంటే మాటలా? భగీరథుడు గంగానదిని భూమిమీదకి తీసుకురావడానికి ఒక్క పరమాత్ముడే వరమీయాల్సి వచ్చింది, ఇక్కడ ఎంతో మంది సహృదయులైన మానవులు సహకరించాలే! భగీరథుడు తిన్నగా తనకి నచ్చిన చోటుకి వెళుతూవుంటే గంగ వెంట ప్రవహించిందట. నిజ జీవితంలో కచేరీలు ఇవ్వవలసిన వూళ్ళు అన్నీ గీత గీసినట్టు వుండవే! భగీరథుడుకి, 'అయ్యా గంగని మీ వూళ్ళోంచి వెళ్ళనిస్తారా?' అని అడిగే అవసరం లేకపోయింది. ఈ కలి కాలంలో, పైగా సంగీత కళాకారులతో అది కుదరదు కదా! గంగ అర్ధరాత్రి, అపరాత్రి ఏ వూరికైనా వస్తే ఎవరూ కాదనరు కానీ, ఈ కళాకారులు ఏదీ కాని వేళ వూళ్ళోకొస్తే వారిని పలకరించేదెవరు? ఆ పలకరించేవారు మైసూరుకి వెళ్ళవలసొస్తేనో, ఇతరత్రా వారికి కుదరకపోతేనో, ఇక ఆ వూరికి రావడం అనవసరమే కదా! అలా పలకరించి ఆతిథ్యం ఇచ్చే వారికి ఒక కచేరి ఏర్పాటు చేయించే పలుకుబడి, తీరిక వుంటాయా? లేకపోతే ఆ పని చేసేదెవరు? అలా చేస్తాము చెయ్యలేము అని వారు నిర్ణయించుకుని మనకి సకాలంలో చెప్పలేకపోతే ఒక అవకాశం చేజారినట్టే కదా! చేసే ఔత్సాహికులు వున్నా కళాకారులు వారికి తగిన సమయంలో ఆ వూరు చేరుకోలేకపోతే? లేక ఆ వూరికి అసలు రైలు లేక బస్సులో చేరడమే కష్టమైతే? అంతా సవ్యంగా జరుగుతుంది అనుకున్నాక ఆ వూరిలోవారికి చెయ్యాలనిలేకో చెయ్యలేకో చివరి క్షణంలో సహకరించకపోతే? చివరిగా, లక్ష్మీ దేవి కరుణించకపోతే ఈ పనులేవీ జరగవు కదా!

ఇటువంటి క్లిష్టతరమైన అసిధారావ్రతాన్ని డా. కె.వి.రావు గారి సహకారంతో తె.క.స. చేపట్టింది. మీలోని కంప్యూటర్ శాస్త్రజ్ఞులు ఇది ఒక కష్టమైన scheduling, resource allocation problem అని గ్రహించే వుంటారు. ఇటువంటి సమస్యలని సాధించడం కొరివితో తల గోక్కోవడం వంటిదే అని నిరూపించినందుకు ఒక పెద్దమనిషికి గొప్ప బహుమతి కూడా లభించింది. లలితకళలని, కళాకారులని ప్రోత్సహించాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తె.క.స. నిర్ణయించుకుంది.

మొదట్లో కళాకారుల సౌకర్యం దృష్టిలో వుంచుకుని Amtrak ద్వారా రైలు ప్రయాణానికి సన్నాహాలు ప్రారంభించాం. కాని చాలా వూళ్ళు తిరగాలంటే అది కుదరని పని అని తొందరగానే తేలిపోయింది. ఇక మాకు మిగిలిన మార్గం Greyhound బస్సులో ఏర్పాటు చేయడమే! కళాకారులు ఈ దేశం రావడానికి దాదాపు రెండు-మూడు నెలల పూర్వం నుండి మా ప్రయత్నాలు ఆరంభించాం. మన ప్రాంతంలో వున్న పెద్దల సహకారంతో వివిధ ప్రాంతాలలో వున్న ఔత్సాహికులు, సంగీతాభిమానుల పేర్లు, వారి చిరునామాలు సేకరించి వారికి మా కార్యక్రమాన్ని వివరిస్తూ వుత్తరాలు వ్రాసి వారి సహకారం కోరాము. కొంతమందిని బుజ్జగించి, కొంతమందికి నచ్చచెప్పి, కొంతమందిని డిమాండు చేసి, ఎలాగైతేనేం ఒక skeleton tour సిద్ధపరిచాం. ఇక అప్పుడు ఎవరైనా వేరే వూరి వారు కచేరి ఏర్పాటుకు ఒప్పుకుంటే అంతా తిరగతోడి మార్చేవాళ్ళం. ఇట్లా ముందుకొచ్చిన వారికి కచేరీ ఏర్పాటులో, ఆతిథ్యం ఇవ్వడంలో కావలసిన సహకారం అందించి ఆ కార్యక్రమం విజయవంతం అయ్యేటట్టూ, కళాకారులు సంతృప్తి పడేటట్టూ చూడటం మా పనిలో ఒక ముఖ్యాంశం. ఇంకా ఇండియా లోనే వున్న కళాకారులకి వీసాలు ఇప్పించడానికి కావలసిన ఏర్పాట్లు చేయడం కూడా సులభతరం కాదు!

ఏప్రిల్ 11వ తారీకున కళాకారుల బృందం న్యూయార్కు చేరుకుంది. ఏప్రిల్ 13 న వారి సంగీత యాత్ర ఆరంభం అయింది. వారు ప్రతీ వూరూ చేరే ముందర వారు వస్తున్నారని తెలియచెప్పడం, వారు వెళ్ళిపోయిన తరువాత కార్యక్రమ వివరాలు సేకరించి అవసరం అనుకుంటే తరువాతి వూరి వారికి మార్పులు చేర్పులు సూచించడం ఈ యాత్ర సమయంలో ఒక దినచర్యగా మారిపోయింది. అంతేకాక చివరి క్షణంలో మా వూళ్ళో కచేరి కావాలని అనేవారు కొందరుంటే, అక్కరలేదు అనేవారు కొందరు. కళాకారులు వచ్చే సమయం కుదరదనే వారు మరికొందరు. ఇటువంటి మార్పులు చేయడానికి బస్సు కంపెనీ వారితో రోజుకి చాలా సార్లే మాట్లాడవలసి వచ్చేది. కళాకారుల సౌకర్యం కోసం ఏ రోజునా నాలుగు నుంచి ఎనిమిది గంటలకంటే ఎక్కువ ప్రయాణం లేకుండా సాధ్యమయినంత వరకు ఏర్పాటు చేశాము. రాత్రి ప్రయాణం అయితే ఆ తరువాతి రోజు పూర్తిగా విశ్రాంతి లభించేటట్టు ప్రయత్నించాము. అక్కడక్కడ వీలు పడనప్పుడు ఆతిథేయులూ కళాకారులూ కూడా మాతో చాలా సహకరించారు. పగలనకా, రాత్రనకా వచ్చిన చిక్కులని అప్పటికప్పుడు తర్కించుకుని, అవసరమయిన వారితో సంప్రదించి తరుణోపాయం కనుక్కోవలసి వచ్చేది. కళాకారులు ఎక్కువ రోజులు ఖాళీగా వుండకుండా, అట్లాఅని అతిగా శ్రమ పడకుండా, సరైన సమయానికి ప్రతి చోటా బస్సు అందుకునేటట్టు సౌకర్యం కల్పించడం, అందుకు కావలసిన విషయాలన్నీ కళాకారులకి, వారి ఆతిథేయులకి అందించడం, ఇతరేతర సంస్థాగత కర్తవ్యాలకు చాలా సంయమనం, ఓపిక అవసరం.

ఈ విధంగా ఒక దాని తరవాత ఒక సమస్యను పరిష్కరిస్తూ ద్వారం కుటుంబం చేత మొత్తం 38 పట్టణాలలో సంగీత కచేరీలు ఏర్పాటు చేయించడం జరిగింది. చేసిన కచేరీలన్నీ చాల విశిష్టంగా వున్నాయని పలువురు సంగీత ప్రియులు మెచ్చుకున్నారు. నాయుడిగారి స్మృతికి ఈ విధంగా మనం నివాళులర్పించాం అనిపించింది. ఇటువంటి బృహత్ కార్యాన్ని ఒక వ్యక్తో, ఒక సంఘమో చేయటం కష్టం. ఈ విషయంలో మాకు ఎంతగానో సహకరించిన డా. కె.వి.రావు గారికి, ప్రయాణ సన్నాహాలలో, టిక్కెట్ల విషయంలో ఎనలేని సహాయం చేసిన సత్యం శ్రీకొండ గారికి తె.క.స. తరఫున మా ధన్యవాదాలు. వీరు కాకుండా, వివిధ స్థలాల్లో కళాకారులకి ఆతిథ్యం ఇచ్చి, వారి సంగీత కచేరీలు ఏర్పాటు చేసిన చాలా మంది సంగీతాభిమానులకి మా ధన్యవాదాలు. (వారి పేర్లు తరువాతి పేజీలో ప్రకటించాం.) అమెరికాలో మొత్తం ఒక అయిదు-ఆరు

వేల మంది సంగీత ప్రియులకి ఒక మేలైన అనుభవం అందించినందుకు ద్వారం కళాకారులు ఎంతైనా మూర్ధన్యులు. ఈ వ్రతంలో పాలుపంచుకొని తె.క.స. ధన్యమైంది.

---

Raleigh, NC: Shyam Kamaraju
Mythili Srinivasan

Savannah, GA : Poganti
Venkataratnam

Columbia, SC: Dr. Veeraswamy

Miami, FL : Narayanacharyulu
Komanduri

Gainsville, FL: Dr. Varma Pericherla

Talhassee, FL: Prof. Satish Kasturi

Auburn, AL: Dr. Siddhanti Malladi

Atlanta, GA: Dr. Ravi Sarma

New Orleans, LA: Dr. B. Radha
Krishnamurthy

Baton Rouge,LA: Dr. Surya
Duvvuri

Jackson,MS : Prakasa Rao

Temple, TX : Dr. Y.V. Rao

San Antonio, TX: Dr. Kedar
Chintapalli

Dallas, TX: Dr. Ananda Murty

Phoenix, AZ: Ram Janakiram

Las Vegas, NV: Dr. T.V. Rao

San Diego, CA: Dr. Chandra-
Sekhar Reddy

Los Angeles, CA: Vijaya Raghavan
Dr. Pundari Ganti

Sacramento, CA: Jaya Raman
Prabhu Kollipara

Reno, NV: Rajasekhar Reddy

SaltLake City, UT: Dr. S. Adusumilli

Denver, CO: K. Satyam

St.Louis, MO: Vijaya Kumar
Dr. Dandamudi

Indianapolis,IN: Radha Brahmandam

Bloomington, IL: Visweswara Rao

Springfield,IL: Dr. Samala Ramaiah

Chicago, IL: Dr. S. Sonti

Charleston, WV: Dr. R. Mukkamala

Columbus, OH: Y.P. Rao

Pittsburg, PA: Dr. Nagabhushanam
Vasanta Guntur

Cleveland, OH: Bala Venkataraman

Toledo, OH: Mani Chari

Buffalo, NY: Dr. Subba Reddy

Bridgewater, NJ: Dr. Rama Jonnada

Poughkeepsie, NY: Dr. Satya Akella

Boston, MA: Rao Maddula
Nunna Ramanaiah

Baltimore, MD: Vimala Naganna
Padma Kosaraju

*Apologies to those we may have inadvertently left out.*

# H.E.L.P. FOUNDATION

(Non-profit tax exempt organization, ID# 22-3309963)

## Supporting Orphans

WALK TO HELP

MAKE A DIFFERENCE

IN HER LIFE ....



LAKSHMI
(6 YEAR OLD)

LUNCH, T-SHIRTS
PRIZES
LEADERSHIP AWARDS

# JOIN THE WALK-A-THON

**September 8, 1996**
**Sunday, 9am - 1 pm**
**In Howell, NJ**

**For signing-up & details, please call**
**Madhavi Polepalle 908-264-7422**
**Githa & Chitti Sharma 201-335-3510**

---

If you prefer to sponsor an orphan or send donation, please tear of this part and mail to: **HELP Foundation, Inc**
**11 Patterson Court,**
**Holmdel, NJ 07733**

Name: ______________________________
Address: ______________________________
______________________________
Telephone: ______________________________

I am enclosing a check for $ ________

I want to:
Sponsor one child for one year ($250): _______
Sponsor one child for life ($2500): _______
Donation to support Orphanage: _______
Buy Super Market Gift Certificates**: _______
Volunteer my time: _______

*ALL DONATIONS ARE TAX DEDUCTIBLE*

**Super Market gives 5% discount to Foundation and you pay face value. Gift Certificate purchases are not tax-deductible.

---

**THROUGH HELP YOU CAN MAKE A DIFFERENCE**

## TELUGU JYOTI'S 20 QUESTIONS OF THE MONTH

Topic:**Elephants** *- Bharati Kalasapudi,* New Hyde Park, NY

( Every month 20 questions are being presented here. Answers could be found elsewhere in the magazine. readers are encouraged to send their own questions and answers. Your cooperation is appreciated)

1. What are two types of elephants?
2. Which elephant is larger?
3. What are tusks?
4. How long was the longest tusk on record?
5. What do you call the group of mothers and calves?
6. Who is the leader of this "group"?
7. What do scientists call the first elephant? How long ago did it live?
8. Since the first elephant how many more species of elephants have there been?
9. What species of elephants has the roughest skin?
10. What determines an elephant's life? Why?
11. What is the natural identification on each elephant?
12. What very famous imaginary legend was created from an elephant skull?
13. What are male elephants called?
14. What extinct ancestor is the closest relative of the today's elephants?
15. What part of the body does an elephant walk on?
16. How many sets of teeth does an elephant have?
17. What type of elephant is most used for labor? Why?
18. What does an elephant do o protect itself from bugs?
19. How much of its diet does the elephant actually digest?
20. Who is the most famous circus elephant in the history of the circus?

( Answers on page 37 )





• 22 kt. GOLD SETS
EXCLUSIVELY DESIGNED With.
• Precious & Semi Precious Stones
• Ear Rings, Rings, Bangles,
• Bracelets, Pendants, etc.
• Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

మీ యింటిపై ఋణాలను తగ్గించవలెనన్నా , మీ వసతిసౌకర్యాలను ఉచితంగా చర్చించదలచుకున్నా

శ్రీ ఎర్రమిల్లి సత్యనారాయణమూర్తిగారిని సంప్రదించండి

*కొత్త నివాసాన్ని కొనదలచుకున్నా, ప్రస్తుత నివాసపు ఋణాలను పొదుపుచేయదలచుకున్నా ఎన్నో ప్రణాళికలనివ్వగలము.*





U.S. MORTGAGE LENDERS

INCORPORATED

**BUYING OR SELLING A HOME ?**
BEFORE YOU PICK UP THE PAPER PICK UP THE PHONE CALL AND ASK FOR

**MURTHY YERRAMILLI**
YOUR COMMUNITY REALTORS AT

**WEICHERT REALTORS ®**

908-297-0200 908-821-7309
908-405-8863 (PAGE 24 HOURS)

**For your residential, commercial and business needs.**

We also offer free market analysis, free pre-qualification and free school reports.

I am a notary public too.

# Home Owners



$ave $50,000 to $100,000

ON YOUR EXISTING HOME LOAN

*Without* **REFINANCING !!!**

FREE INFORMATION AND A FREE COMPUTER MORTGAGE ANALYSIS

908-297-0200 CALL: 908-821-7309
908-405-8863 (PAGE 24 HOURS)

# హైదరాబాదు లేఖ – జూలై 1996

వాజ్‌పాయి ప్రభుత్వం రాజీనామా చేయగానే, దేవగౌడ ప్రభుత్వం కాంగ్రెసు మద్దతుతో అధికారం స్వీకరించింది. అస్సాం, కేరళ, బెంగల్, తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాలలో ప్రాంతీయపార్టీలు అధికారం స్వీకరించాయి. కేంద్రప్రభుత్వం బాగా బలహీనమై రాష్ట్రాలు బలపడుతున్నాయి. కాంగ్రెసు అధికారం, దేశంలో దాదాపు అంతరించినట్లే. కశ్మీరులో విజయవంతంగా ఎన్నికలు జరిగాయి. అక్కడ కాంగ్రెసు గెలిచింది. సెక్యులరిజం–అంటే మతాతీత దృక్పథమా ? మత రహిత దృక్పథమా? అనే విషయంపై చర్చకు కాంగ్రెసు ప్రతినిధి వి.ఎన్. గాడ్గిల్ ఆహ్వానించారు. కేంద్రమంత్రివర్గంలో సినీతారలను చేర్చుకోకపోవడం వారికి కోపకారణమయింది. రాష్ట్రం ఆర్థికంగా దివాలా తీసినట్లు ముఖ్యమంత్రి శ్వేతపత్రం ప్రకటించారు. ఎర్రంనాయుడు, వేణుగోపాల్ గార్లకు కేంద్రంలో మంత్రిపదవులు వచ్చాయి. బోళ్ళ బుల్లిరామయ్య పదవి రాలేదని కొన్నాళ్ళు మనస్తాపంతో అజ్ఞాతంలోకి వెళ్ళిపోయారు. జనతాదళ్‌నుండి రామకృష్ణ హెగ్డేను బహిష్కరించారు. పి.వి.కుమారుని యూరియా కుంభకోణం ( 133 కోట్లు) వెలుగులోకివచ్చింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంస్కృతికశాఖ సమర్పించిన భజగోపాలం నృత్యరూపకం (శ్రీమతి రాజేశ్వరీసాయినాథ్ సమర్పణ) బాగా ఆకట్టుకుంది. వానలుకొంచెం ఆలస్యంగా ప్రారంభమైనాయి. ఈసారి ఆంధ్రలో 47 సెల్సియస్ వరకు ఎండలు కాచాయి. ఇది ఎంతవరకు శాస్త్రీయమో–అశాస్త్రీయమో తెలియదుకాని భారతదేశం మొత్తంనుండి వేలసంఖ్యలో ( విదేశాలనుండి కూడా) వచ్చి తీసుకొనే 'వింతమందు' మృగశిరకార్తె రాగానే హైదరాబాదులో ఉచితంగా చేపమందు ఆస్మాకై పంచిపెట్టారు. డాక్టర్ జి. గోవర్ధన్ సి. నారాయణరెడ్డిగారిపై రచించిన సిద్ధాంతవ్యాసం ఆవిష్కరింపబడింది. వృత్తిరీత్యా ప్రభుత్వోద్యోగి అయిన గోవర్ధన్ ప్రవృత్తిరీత్యా శారదాపాద సంసేవకుడు. కుమారి యం.వి. రమణకుమారి సంగీతవిభావరి ఈకార్యక్రమంలో మరో హైలైట్. ఎన్.టి.ఆర్. జన్మదిన వేడుకలను చంద్రబాబు ప్రభుత్వం నిర్వహించడం లక్ష్మీపార్వతి వర్గం విమర్శలకు గురిఅయింది. లక్ష్మీపార్వతిని బలపరిచే ఎమ్.ఎల్.ఎ.లు బాబువర్గంలోకి దూకారు. డాక్టర్ వేణుగోపాల్, కరణం మల్లేశ్వరి, వెంపటి చినసత్యం, బోయి భీమన్న ఎన్.టి.ఆర్. జన్మదినం సందర్భంగా ప్రభుత్వంచేత సత్కరింపబడ్డారు. యువ కళావాహిని వారు ఆచంట వెంకటరత్నం నాయుడుగారి సహకారంతో పౌరాణిక నాటకసప్తాహం నిర్వహించారు.

ఎం.జి.ఆర్. భార్య శ్రీమతి జానకి మద్రాసులో కన్నుమూశారు. మిమిక్రీ కళాకారుడు ఫన్ డాక్టర్ చంద్రశేఖర్ ( గాయని ఎస్.జానకి తండ్రి), మాజీమంత్రి రాందేవ్, మాజీ డి.ఐ.జి. కోన రామచంద్రారెడ్డి గారు, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ వి.మల్లారెడ్డి అస్తమించారు. మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి పోవటంవల్ల వయోవృద్ధ రాజనీతిజ్ఞుణ్ణి కోల్పోయినట్లయింది. ఆర్.ఎస్.ఎస్. మాజీ అధ్యక్షుడు బాలాసాహెబ్ దేవరస్ పూనాలో కన్నుమూశారు. వారివయస్సు 80 సంవత్సరాలు. రాయలసీమ ప్రముఖ నాయకుడు మద్దూరి సుబ్బారెడ్డిని బాంబులువేసి చంపారు.

దక్షిణసాంస్కృతిక కేంద్రం "నృత్యోత్సవ్ " హైదరాబాదులో విజయవంతంగా నిర్వహించింది. అయ్యదేవర పురుషోత్తమరావుగారి నేతృత్వంలో సి.ఎస్.ఆర్. కళామందిరం వారు పౌరాణిక నాటకాలను వరుసగా ప్రదర్శించి ప్రేక్షకుల మెప్పును పొందారు. తెలుగుపద్యం అజరామరం అని ఈ ఉత్సవాలు నిరూపించాయి. పురుషోత్తమరావు లోగడ భువనవిజయం బృందంతో అమెరికా పర్యటన చేసిన విషయం పాఠకులకు గుర్తుండే ఉంటుంది. పద్యం, పాట, వచనం, అభినయం కలిసిన పద్యనాటకాలు భారతదేశంలో మరేప్రాంతంలో లేవని కేవలం అవి తెలుగువారి సొత్తు అని పండితులు ప్రారంభోత్సవసభలో ప్రశంసించారు.

జూన్ మధ్యభాగంలో వచ్చిన తుఫాను కారణంగా ఆంధ్ర,తమిళనాడు ప్రాంతాలలో నూటరవైమంది ప్రాణాలు కోల్పోయారు. నీటి ఎద్దడి తగ్గినా దీనివల్ల ఆస్తినష్టం కోట్లమీద వుంది. అధికారాలు మారటంలో నిన్నటిదొరలు నేటి దొంగలుగా న్యాయస్థానాలముందు నిలబెట్టబడుతున్నారు. జయలలితకు సన్నిహితురాలు శశికళను అరెస్టుచేశారు. పి.వి.కొడుకు ప్రభాకరరావు యూరియా కుంభకోణంలో సి.బి.ఐ. వలలో చిక్కుకున్నారు. ఈఉత్తరం మీరు చదివేనాటికి రాష్ట్రంలో మద్యనిషేధం తొలగింపబడే అవకాశాలున్నాయి. యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం మరో మూడునెలలలో పతన మవుతుందని కమ్యూనిస్టు నాయకుడు అజిత్ భట్టాచార్య చెప్పగా " ఎన్నికల నిర్వహణ" కు సిద్ధంగా ఉన్నాం–అని శేషన్ ప్రకటించారు.

తాజావార్త: ఈ ఉత్తరం ముగించే సమయానికి రామకృష్ణ హెగ్డే మరో జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమం ప్రారంభించేందుకు సన్నాహాలు మొదలుపెట్టారు. వచ్చేనెల మళ్ళీ కలుద్దాం. అందాకా శలవు. ప్రేమతో మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్

, 2-2-647/132-బి, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, హైదరాబాదు-500013.

---

## విశాఖ

*రండి ! ఇటు రండి ! మా ' విశాఖ ' చూడండి*
*తూర్పుతీర దుర్గం ఇది పర్యాటక స్వర్గం*

1. చూశారా ! ' అన్నవరం' భక్తుల బృందావనం
నారాయణుడైన సత్యనారాయణ సదనం //రండి//
2. అరహరియై అరనరుడై హరి వెలసిన ఆలయం
శ్రీవరాహ నరసింహుని కొలువే 'సింహాచలం' //రండి//
3. నగరానికి కిరీటం 'కైలాసగిరి' లాస్యం
వేయి వెలుగులై విరిసే 'వైకుంఠుని' దరహాసం //రండి//
4. నౌకానిర్మాణ కేంద్ర మదిగో 'డాల్ఫిన్స్ నోస్'
స్టీలు ప్లాంట్ జింక్ ప్లాంట్ లెక్క లేని ఫ్యాక్టరీలు //రండి//
5. పిల్లలకే విజ్ఞానం 'అప్పు ఘర్' 'ఉడాపార్కు'
వింత జంతు ప్రదర్శనం ' జూలాజికల్ పార్కు ' //రండి//
6. భీమిలీ బీచ్ రోడ్ తీరాన విహారం
మనసును కడిగేసే మంచుపూల తుషారం //రండి//
7. కొండల గుండెలు తొల్చిన రైలుదారి అద్భుతం
'బొర్రాగుహ' వింత ప్రపంచాన మహాద్భుతం //రండి//
8. అందాలా ' అరకు' లోయ ఆంధ్రాలో 'కాశ్మీరం'
'హాలీవుడ్' సినీగ్లామరిందించే ఒయ్యారం //రండి//
9. గజ్జెకట్టి నాట్యమాడు 'కళాభారతి'
గళమెత్తి పాటపాడు 'వైశాఖ వేదిక' //రండి//
10. 'యారాడ' కొండెక్కిన మబ్బు తునక 'గైడు'
'కైలాసం' కొండ దిగిన వానచినుకు 'తోడు' //రండి//
11. మా విశాల హృదయం పరిమళాల చందనం
మళ్ళీ మీ రాకకై ఎదురుచూచు నందనం //రండి//

– దూసి ధర్మారావు

*Visakhapatnam, AP*

# ఆంధ్రుల భోజనము

గవరసాన సత్యనారాయణ

చాల సంవత్సరాల క్రితం కాకినాడలో పిరిగల నాయుడు గారింట్లో ఒక రోజు మేము ఆతిథ్యం స్వీకరించాం. నాలుగు కోడి గుడ్లతో ఆమ్‌లెట్, చిక్కటి పాలకాఫీ, ఫ్రెంచి టోస్టు ఉదయం అల్పా హారంగాను, మధ్యాహ్నం భోజనంలో కోడి కూర, కైమా వేపుడు, రొయ్యల కూర, మీగడ పెరుగు వడ్డించారు. రాత్రి భోజనంలో పీతలకూర, రొయ్యవేపుడు, చేపల పులుసు, ఆ తరువాత పెరుగుతో అన్నం భుజించాం. భుక్తాయానంతో, అమ్మయ్య, ఆరు నెలల వరకు నాన్‌వెజ్ తినక్కరలేదని తీర్మానించుకున్నాం. ఆ ఆరు నెలల లోపునే నాయుడుగారికి గుండెపోటు (Heart attack) వచ్చింది.

శాస్త్రాల్లో సారాన్ని గ్రహించి రూపాయలుగా మార్చిన ఒక శాస్త్రి గారు హైదరాబాదులో ఉంటారు. వారింటికి వెళ్లిన మాబోంట్లకు ఉదయం వలాన జీడిపిక్కలతో చేసిన ఉప్మా, వెన్నతో వేసిన పెసరట్టు, చిక్కటి పాలతో టీ యిస్తారు. మధ్యాహ్న, రాత్రి భోజనాలలో రక రకాల తీపి వస్తువులు, నేతితో చేసిన వేపుడుకూరలు, ధారగా నెయ్యి, మీగడ పెరుగు వేసి కడుపు పగిలే వరకు దగ్గర ఉండి తినిపిస్తారు. అది వారి ఆప్యాయతకు, ఆదరణకు నిదర్శనం. అంత మంచి మనిషికి కూడ యాభై సంవత్సరాలు నిండకుండానే గుండెనొప్పి వచ్చింది. ఆ తరువాత నిజాం ఇన్‌స్టిట్యూట్‌లో గుండెకు ఆపరేషను చేసారు. ఇప్పుడు బాగానే ఉన్నారు.

## ఆంధ్రా భోజనము- హార్టు ఎటాక్

అమ్మోయ్! ఆంధ్రా భోజనం తింటె గుండెపోటు (హార్టు ఎటాక్) వస్తుందేమో అన్న అనుమానం చాలమందికి వస్తుంది. ఆరోగ్యజీవనం చేయాలంటే తోటపల్లి కొండల్లో ఉన్న శ్రీశాంతి ఆశ్రమంలో వడ్డించే పద్ధతిలో భోజనం చేయాలి. ఆ ఆశ్రమంలో ఒక రోజు ఉన్నాం. ఉదయం ప్రార్థనా సమావేశం తరువాత ఉప్మా, మజ్జిగ, ఒక అరటి పండు ఇచ్చారు. మధ్యాహ్నపు భోజనంలో అన్నం, కాయ కూరలతో నిండిన పప్పుచారు, మజ్జిగ, పచ్చడి, రాత్రిపూట ఆశ్రమ పాఠశాలలో చదువు కుంటున్న పిల్లలకు పూర్తి భోజనం, పెద్దలకు అల్పాహారంలో ఒక పండు, ఉప్పుడు పిండి, మజ్జిగ వడ్డించారు. ఆశ్రమ వాసులంతా సన్నగా ఆరోగ్యంగా ఉన్నారు. రాత్రి పూట భోజనానంతరం పిల్లలు చదువుకోవటానికి, పెద్దలు శ్రీఓంకారస్వామి మందిరంలో పురాణ శ్రవణానికి వెడతారు. అక్కడ పెద్దలెవ్వరికి గుండెపోటు వచ్చినట్లు గుర్తు లేదు.

అటు ఆశ్రమ జీవనం చేయలేని అట్టహాసంగా బ్రతకటం చేతగాని మధ్యస్తవర్గానికి తగిన భోజనం ఏది? ఏరకపు భోజనం చేస్తే గుండెపోటు రాదు? ఆంధ్రా భోజనం తింటే గుండెపోటు వస్తుందా? ఈ ప్రశ్నలకి సమాధానాలు కావాలంటే తరువాయి కథ చదవండి!

## గుండెపోటు రాకకు కారణాలు

గుండెపోటు రాకకు కారణాలు చాలా ఉన్నాయి. అందులో కొలెస్టరాల్ హెచ్చుగా ఉన్న ఆహారాన్ని భుజించటం అన్నది ముఖ్యమైన కారణం. రక్తపోటు (Hypertension), గుండెకండరాల రక్తనాళాలు మూసుకుపోయి ఉండటం (Coronary artery disease), పొగ తాగటం (Smoking) , మధుమేహం (Diabetes Mellitus), శారీరక పరిశ్రమ లేకపోవటం, వంశ పారంపర్యంగా కొందరికి గుండెపోటు వచ్చే అవకాశం ఉండటం అన్నవి కొన్ని కారణాలు. ఇవి అన్నీ ఉన్నా గుండెపోటు రాక పోవచ్చు. శారీరకంగా గాని, మానసికంగా గాని ఒత్తిడికి గురి అయినప్పుడు గుండె పోటు వచ్చే అవకాశం ఉంది.

ఆంధ్రాభోజనానికి, గుండెపోటుకి ఏమైనా సంబంధం ఉందా? తెలుగు దేశం లో వండుకునే వంటకాలలో ఏ పోషక పదార్థాలున్నా యో విశ్లేషించి హైదరాబాదు లో ఉన్న నేషనల్ ఇన్‌స్టి ట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ వారు 1982 సంవత్సరంలో ఒక పుస్తకాన్ని ప్రచురించారు. కాని గుండెపోటు రాకకు ఆంధ్రాభోజనానికి సంబంధం ఉందో లేదో తెలిపే సమాచారం అందులో లేదు. చాల సంవత్సరాల క్రితం బ్రిటిష్ మెడికల్ జర్నల్ లో ప్రచురితమైన వ్యాసం లో బ్రిటనులో ఉన్న జనాభాతో పోలిస్తే అక్కడ స్థిరపడిన భారతీయుల లో ఎక్కువ మందికి గుండెపోటు వచ్చిందని సిద్ధాంతీకరించారు.

## రక్తపు పోటు (హైబ్లడ్ ప్రెషరు)

గుండెపోటు రావటానికి ఒక కారణం రక్తపు పోటు. ఆ రక్తపు పోటు తగ్గటానికి ఉప్పు తగ్గించి వాడాలి. ఆంధ్రాభోజనంలో ఉప్పు ఎందుకు ఎక్కువ ఉంటుందో చెబుతాను. ఆంధ్రాలో వేసవి మండు టెండ లలో పని చేసే ఆసామీలు ఉప్పుతో నిండిన పచ్చళ్లు, కూరలు తినాలి, లేకపోతే, చెమట ద్వారా లవణాలు కోల్పోయి ని ప్రాణ చెందుతారు. అమెరికాలో ఉండి ఎయిర్‌కండిషన్డు గృహాలలో నివసిస్తూ ఎయిర్ కండిషన్డు కార్లల్లో తిరిగేవారు, శీతల ప్రాంతాలలో నివసించేవారు ఎండలు ఎక్కువగా ఉండే భద్రాచలంలో నివసించే

జనాలవలె ఉప్పు ఎక్కువగా ఉన్న ఆంధ్రా భోజనం చేస్తే, తక్కువ స్థాయిలో ఉన్న రక్తపుపోటు కొందరిలో పెరిగి పోవటమే కాక గుండెపోటుకి దారి తీస్తుంది. కాబట్టి అమెరికా వంటి శీతల ప్రాంతాలలో నివసించేవారిలో వంశ పారంపర్యంగా రక్తపు పోటు రాగల వ్యక్తులు, రక్తపు పోటు ఉన్నవారు ఉప్పు తగ్గించి భోజనం చేయాలి.

## వ్యాయామం చేయాలి

గుండెపోటు రాకుండా ఉండాలంటే తగినంత శారీరక శ్రమ గాని లేక వ్యాయామం గాని చేయాలి. ఎటువంటి వ్యాయామం చేయాలి అన్న ప్రశ్నకు రకరకాల సమాధానాలు ఆయా వైద్యుల అభిప్రాయాన్ని బట్టి ఉంటుంది. వారంలో మూడు రోజులు, ఒగర్పు వచ్చే వరకు 20 నిమిషాలు, రోజుకి ఒక్కసారి పరిగెట్టాలి అని కొందరు అభిప్రాయపడితే మరి కొందరు రోజుకి ఒక గంట పాటు నడిస్తే చాలు అని చెప్పేవారు లేక పోలేదు. వ్యాయామం వలన చాల లాభాలు ఉన్నాయి. వ్యాయామం చేస్తే రక్తం లోని మంచి కొలెస్టరాల్ (HDL) భాగం పెరిగి గుండెపోటు రాకుండా ఆపగలదు.

## సిగరెట్లు తాగరాదు

మన లంకలో వండిన పొగాకే గదా అని పొగ తాగితే, హనుమంతుడు లంకను దహించినట్లు, సిగరెట్లు మన శరీరాన్ని దహిస్తాయి. సిగరెట్లు తాగటం వలన గుండెపోటు వచ్చే అవకాశం పెరుగుతుంది. భోజనానంతరం గోవిందా అనో లేక అలాలుయా అనో లేక అల్లాహో అక్బర్, అనుకోవాలి గాని, సిగరెట్టు వెలిగించకూడదు, ఆకు చెక్కల్లో పొగాకు కలపరాదు.

## కొలెస్టరాల్

కొలెస్టరాల్ రక్తంలో ఎక్కువ పాళ్లల్లో ఉంటే గుండెపోటు వచ్చే అవకాశం పెరుగుతుంది. వంద మిల్లీ లీటర్ల రక్తంలో 200 మిల్లీగ్రాముల కన్న ఎక్కువగా కొలెస్టరాల్ ఉండకూడదు. కొలెస్టరాల్‌ను మంచి కొలెస్టరాల్ ( HDL ), చెడు కొలెస్టరాల్ (LDL) అని రెండు భాగాలుగా విభజించ వచ్చును. మంచి కొలెస్టరాల్ ( HDL ) ఎక్కువ పాళ్లల్లో ఉంటే గుండెపోటు రాదు. శరీర కణాల నిర్మాణంలో కొలెస్టరాల్ అవసరం. కాని కొలెస్టరాల్ హెచ్చు మోతాదులో ఉంటే రక్తనాళాలలోని గోడలకు అంటుకు పోయి, పెచ్చులు (plaques)గా మారి, రక్తనాళాన్ని సన్నగా చేస్తుంది. గుండె కండరాలకు రక్తప్రసారణ తగ్గిపోయి గుండెనొప్పి (angina) వస్తుంది. పెరిగిన కొలెస్టరాల్ పెచ్చులు విరిగి, హృదయ రక్తనాళం మూసుకుని పోయి, రక్తప్రసారణ ఆగి పోయి, హృదయకండరం నిర్జీవమయి గుండెపోటు రావటం జరుగుతుంది. గుండెపోటు రాకుండా తప్పించు కోవాలంటే రక్తంలోని కొలెస్టరాల్ స్థాయి తగ్గాలి. కొలెస్టరాల్ ఉన్న కొవ్వు పదార్థాలు తిన కూడదు.

కొలెస్టరాల్ అన్నది కొవ్వు పదార్థాలలో ఉంటుంది. దీనిని తెలుగులో పిత్త ఘృతాల్ అంటారు. ఆవు నెయ్యిలో, పాల మీగడలో, రొయ్యల్లో, మాంసంలో హెచ్చు మోతాదుల్లో ఉంటుంది. నూనె, నెయ్యి వేసి చేసిన వేపుడు కూరలు, మాంసం, రొయ్యల కూరలు తిన రాదు. కోడిగుడ్డులోని పచ్చసొనలో భోలెడంత కొలెస్టరాల్ ఉంటుంది. ఓవోలాక్టోవెజిటేరియన్సు అంటే కోడిగుడ్డు తినే శాకాహారులు పాలల్లోని మీగడ తీసివేసిన పాలు (Skim milk)) పచ్చసొన (egg Yolk) తీసివేసిన కోడిగుడ్లు వాడుకోవచ్చును. వంటకు వాడే నూనెలలో కొబ్బరి నూనె, పామ్ ఆయిల్ లలో ఎక్కువగా సేచురేటెడ్ ఫేట్సు ఉంటాయి కాని కొలెస్టరాల్ ఉండదు. అయితే వాటి వాడకం వలన రక్తంలో కొలెస్టరాల్ పెరిగే అవకాశం ఎక్కువగా ఉంది. అందు వలన కొబ్బరి నూనె, పామ్ ఆయిల్ మితంగా వాడాలి.

## శాకాహారం మంచిదా ?

1966 సంవత్సరంలో అమెరికన్ మిత్రులతో భారతీయ ఆచార వ్యవహారాలను ముచ్చటించినప్పుడు, కొన్ని నిర్ణీతమైన దినాలలో మాంసాహారులు కూడ శాకాహారమే తింటారని ( ఉదహరణకు వేంకటేశ్వరుని భక్తులు శనివారం మాంసాహారం తినరు) , వారంలో ఒక రోజు ఉపవాసం ఉంటారని చెపితే ఆశ్చర్యపోయారు. ఆరోజుల్లో సిరక్యూజ్ మెడికల్ కాలేజిలో పని చేస్తున్న ఒకవైద్య శాస్త్రాచార్యుడు అన్నాడు ప్యూర్ వెజిటేరియన్‌లను సైకియాట్రీ పరీక్షకు పంపాలి అని. ఈ రోజుల్లో అయితే బ్లూక్రాస్-బ్లూషీల్డు వారు పట్టిక్కుగా శాకాహారులుగా మారండి (Be a Vegetarian) అని బోర్డులు వ్రాసి బోస్టనులో రైలు స్టేషన్లలో వేలాడ తీస్తున్నారు. డీన్ ఆర్నిష్ అన్న వైద్య శాస్త్రాచార్యుడు వ్రాసిన ఈట్ మోర్, వెయ్ లెస్ (ఎక్కువ తిని బరువు తగ్గండి) అన్న పుస్తకం హార్పర్‌పెరినియల్‌ఎడిషనుగా 1 9 9 4 లో ప్రచురించారు. ఆ పుస్తకాన్ని చదివితే మన ఆంధ్రా భోజనంలోని మంచిని గ్రహించి శాకాహార భోజనం ఎలా తినాలో వ్రాసాడేమో అనిపిస్తుంది.ఆయనకు స్ఫూర్తినిచ్చిన మహానుభావుడు ఒక భారతీయ మునీశ్వరుడు అని డీన్ ఆర్నిష్ తన పుస్తక పీఠికలో పేర్కొన్నాడు.

## అందరు తిన దగ్గ ఆంధ్రా భోజనం

ఆంధ్రా భోజనం అంటే అన్నంతో ఆవకాయగాని గుంటూరు గోంగూర పచ్చడి వేసుకుని తినాలి గదా! గుండెపోటు రాకుండా ఆరోగ్యంగా ఉండాలంటే ఆంధ్రా భోజనం మచ్చుకి ఇలా ఉండాలి.

## ఉదయం తినే అల్పాహారం ( మొదటి పట్టిక )

| | బరువు గ్రాము | కేలరీలు | మాంస కృత్తులు | పిండి పదార్థం | కొవ్వు నూనె |
|---|---|---|---|---|---|
| ఇడ్లీలు3 | 170 | 229 | 7.2 | 49.0 | 0.4 |
| టమాట పచ్చడి | 50 | 32 | 0.9 | 5.0 | 0.5 |
| మజ్జిగ | 240 ml | 60 | 3.1 | 3.0 | 4.0 |
| అరటి పండు | 100 | 79 | 1.1 | 17.6 | 0.4 |
| కాఫీ | 200 ml | 85 | 3.6 | 4.7 | 5.8 |
| చక్కెర | 10 | 39.8 | 0 | 9.9 | 0 |
| ఉదయం | ఆహారం | 524.8 | 15.9 | 89.2 | 11.1 |

## మధ్యాహ్నపు భోజనం

ఆంధ్రాలో మధ్యాహ్నపు భోజనం కడుపు నిండా తింటారు. అమెరికాలో అయితే పని ఒత్తిడిలో ఉండి లంచ్ సరిగ్గా తింటానికి వీలుండదు. అమెరికాలో నివసించే ఆంధ్రులు ఉదయమే పనిలోనికి పరుగులు పెడుతూ అల్పాహారం కారులోనే తింటారు. అలాగే హడావుడిగా లంచి తింటారు. వారు ఇడ్లీలు, దోసెలు తినటానికి వీలుండదు. వారు తినదగ్గ ఆహార దినుసులు స్థలాభావం వలన ఇక్కడ ఉటంకించ లేదు, మరో వ్యాసంలో వివరిస్తాను.

రెండవ పట్టికలో మధ్యాహ్నపు భోజనంలో లభించే పోషక పదార్థాలు, వాటి కేలరీలు పొందు పరచేను.

మధ్యాహ్నపు భోజనం ( రెండో పట్టిక )

| | బరువు గ్రాము | కేలరీలు | మాంస కృత్తులు | పిండి పదార్థం | కొవ్వు నూనె |
|---|---|---|---|---|---|
| అన్నం | 200 | 222 | 4.4 | 50.0 | 0.3 |
| *పెసరపప్పు | 145 | 113 | 6.4 | 15.0 | 3.3 |
| **బెండ కాయ కూర | 140 | 226 | 5.5 | 17.0 | 15.0 |
| పెరుగు | 100 | 60 | 3.1 | 3.0 | 4.0 |
| అరటి పండు | 100 | 79 | 1.1 | 17.6 | 0.4 |
| శాకాహారభోజనం | | 700 | 20.5 | 102.6 | 23.0 |

*పెసర పప్పుకు బదులు కంది పప్పు వాడవచ్చును.

**బెండకాయ కూరకు బదులు ఏకాయకూర అయినా వాడవచ్చును.

## రాత్రి భోజనం

ఆంధ్రాలో మధ్యాహ్నపు భోజనానికి, రాత్రి భోజనానికి మధ్య అల్పాహారం తీసుకుంటారు. ఇది అమెరికాలో కుదరదు కనుక దాని ప్రసక్తి తీసుకుని రాను. రాత్రి భోజనం లో లభించే పోషక పదార్థాలు మూడో పట్టిక లో ఇచ్చాను.

## రాత్రి భోజనం ( మూడో పట్టిక )

| | బరువు గ్రాము | కేలరీలు | మాంస కృత్తులు | పిండి పదార్థం | కొవ్వు నూనె |
|---|---|---|---|---|---|
| అన్నం | 200 | 222 | 4.4 | 50.0 | 0.3 |
| బఠాణీ, బంగాళ దుంప కూర | 135 | 132 | 3.2 | 13.0 | 6.4 |
| సాంబారు | 160 | 81 | 4.0 | 12.0 | 2.1 |
| పెరుగు | 100 | 60 | 3.1 | 3.0 | 4.0 |
| అరటి పండు | 100 | 79 | 1.1 | 17.6 | 0.4 |
| శాకాహార భోజనం | | 574 | 15.8 | 95.6 | 13.2 |

*అరటి పండుకు బదులు ఏపిల్, ద్రాక్ష, నారింజ, మామిడి పండు తినవచ్చును.

## మాంసాహారులకు మరి కొన్ని కూరలు

మాంసాహారులు తీసుకునే కూరల పోషక పదార్థాలు, వాటి కేలరీలు, కొలెస్టరాల్ నాలుగో పట్టిక లో వివరించ బడింది. ఒక్క చేపల పులుసులో తప్పించి మిగిలిన మాంసం కూరలలో ఎక్కువగా కొవ్వు, కొలెస్టరాల్ ఉంటాయి. అందు వలన గుండెపోటు రాకుండా ఉండాలంటే చేపల కూరలు తిన వచ్చును కాని మాంసం కూరలు తినరాదు.

మాంసం, చేపల కూరలు ( నాలుగో పట్టిక )

| | బరువు గ్రాములు | కేలరీలు | మాంస కృత్తులు | పిండి పదా. | కొవ్వు నూనె | కొలెస్ట రాల్ |
|---|---|---|---|---|---|---|
| మేకమాంసం కూర | 145 | 237 | 10.2 | 10.0 | 17.6 | 78 |
| కోడికూర | 125 | 257 | 25.7 | 4.0 | 15.3 | 191 |
| చేపల వేపుడి | 85 | 218 | 18.2 | 6.0 | 12.3 | 163 |
| చేపల పులుసు | 110 | 141 | 17.6 | 12.0 | 2.5 | 81 |
| రొయ్యల కూర | 145 | 219 | 18.4 | 22.0 | 6.5 | 295 |

కొలెస్టరాల్ మిల్లీగ్రాములలో చూపబడింది.

## ఆదర్శ భోజనం ఏది ?

హార్వర్డు విశ్వవిద్యాలయానికి అనుబంధ సంస్థ అయిన మెసేచుసెట్సు జనరలు ఆసుపత్రి లో న్యూట్రిషను సపోర్టు యూనిట్ లో పని చేసి నప్పుడు ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారం ఎలా తీసు కోవాలో చెప్పిన సూచనలను దిగువ పొందు పరుస్తున్నాను.

మానవుడు విశ్రాంతి గా ఉన్నా, శారీరక శ్రమ చేసినా, మేధస్సును ఉపయోగించినా అవయవాల పనికి శక్తి అవసరం. ఆ శక్తి శరీరానికి ఆహారం ద్వారా లభిస్తుంది . వ్యక్తి వృత్తిని బట్టి, శరీరం బరువును బట్టి ఒక రోజుకి ఎన్ని కేలరీల శక్తి అవసరమో లెక్క వేయాలి. సాధారణంగా ఒక కిలో గ్రాము బరువుకి 30 కేలరీల శక్తి అవసరము. ఉదహారణకు ఒక వ్యక్తి 70 కిలో గ్రాముల బరువు ఉన్నాడని అను కుందాం. ఆవ్యక్తికి ఇరవైఒక్క వందల (70కి.గ్రా. X 30 = 2100 ) కేలరీలు అవసరం. తెలుగు వనితలు వాజర్గా రమారమి 5 5 కిలోగ్రాముల బరువు ఉంటారని లెక్క వేస్తే, వారికి 1 6 5 0 కేలరీల శక్తి అవ సరం. ఏ వ్యక్తి అయినా ఖర్చుకి మించి ఆదాయం ఉంటే మిగిలిన డబ్బును బ్యాంకులో దాచుకుంటారు. ఏ వ్యక్తి అయినా శరీరం ఉపయోగించుకునే కేలరీలకన్న ఎక్కువ కేలరీలున్న ఆహారాన్ని తీసుకుంటే ఖర్చుకాని కేలరీలను శరీరం కొవ్వుగా మార్చి వేసి దాచి వేస్తుంది. కరువు, కాటకాల్లో ఆహారం లభించనప్పుడు, ఎక్కువ రోజులు ఉప వాసం ఉండ వలసి వచ్చినప్పుడు, కొవ్వు కరిగి శక్తిగా (కేలరీల విడుదల) మారు తుంది. ఉండ వలసిన బరువు కన్నా పది శాతానికి మించి బరువు ఉంటే వారు తినే ఆహారం తగ్గించి, వ్యాయామం చేసి, బరువు తగ్గాలి. స్థూలకాయం ఆయుక్షీణానికి గుర్తు అని గమనించాలి.

ఆదర్శమైన భోజనంలో శరీరపోషణకు తగిన కేలరీలున్న పోషక పదార్థాలు సమపాళ్లల్లో ఉండాలి. గుండె పోటు రాకుండా ఉండాలంటే మొత్తం కేలరీలలో కొవ్వు నుండి లభ్యమయ్యే కేలరీలు 20 శాతం మించి ఉండరాదు. ఉదహారణకు 70 కి.గ్రా. బరువున్న వ్యక్తికి ఒక రోజుకి అవసరమయిన శక్తి 2 1 0 0 కేలరీలు అని లెక్క వేసేము కదా? అందులో 20 శాతం అంటే 420 కేలరీలు కొవ్వునుండి లభ్యం కావాలి. కొవ్వు ఒక గ్రాముకి 9 కేలరీల శక్తిని ఇస్తుంది కాబట్టి రోజుకి 46 . 6 గ్రాముల కన్న ఎక్కువ కొవ్వు ఉన్న ఆహారాన్ని తిన రాదు. ఒక రోజు తినే ఆహారంలో 2 0 0 మిల్లీగ్రాములకన్న మించి కొలెస్టరాల్ ఉండకూడదు.. అర పౌను కోడి మాంసంలో 224 మిల్లీ గ్రాముల కొలెస్టరాల్ ఉంటుంది. ఒక కోడిగుడ్డులో 2 1 3 మిల్లీ గ్రాముల కొలెస్టరాల్ ఉంటుంది. మాంసం, కోడి గుడ్లు తినేవారి ర_క్తంలో ఎక్కువ కొలెస్టరాల్ ఉంటుందంటే ఆశ్చర్య పడవలసిన పనిలేదు.

=========================================

(వ్యాసాన్ని పరిశీలించి సూచనలను ఇచ్చిన సర్వ ఆచార్య పెమ్మరాజు వేణుగోపాలరావు, వేమూరి వేంకటేశ్వరరావు, దుమ్ములూరు వేంకట రామకామేశ్వరశర్మగార్లకు, వ్రాయమని ప్రోత్సాహించిన సంపాదకులు శ్రీ డా. కిడాంబి రఘునాథ్ గారికి వందన సమర్పణతో )

## ఆదర్శమైన భోజనంతో పోలిస్తే ఆంధ్రా భోజనం

ఆంధ్రులు మూడు పూటల తినే భోజనంలో ఎన్ని కేలరీలు, పోషక పదార్థాలు ఉన్నాయో అయిదవ పట్టికలో చూపించాను.

మూడు పూటల భోజనం ( అయిదో పట్టిక )

| భోజనం | కేలరీలు | మాంస కృత్తులు | పిండి పదార్థం | కొవ్వు నూనె |
|---|---|---|---|---|
| ఉదయం | 524.8 | 15.9 | 89.2 | 11.5 |
| మధ్యాహ్నం | 700 | 20.5 | 102.6 | 23.0 |
| రాత్రి భోజనం | 574 | 15.8 | 95.6 | 13.2 |
| ఒక రోజుఆహారం | 1798.8 | 52.2 | 287.4 | 47.7 |

ఆదర్శమైన భోజనంతో పోలిస్తే ఆంధ్రాభోజనం లో పోషక పదార్థాలు సమపాళ్లల్లో ఉన్నాయని తెలుస్తుంది. ఉదహారణకు శరీర బరువులో ప్రతి కిలో గ్రాము బరువుకి 0 . 8 గ్రాముల మాంస కృత్తులు ఆహారం ద్వారా లభ్యం కావాలి. 7 0 కిలో గ్రాముల బరువున్న వ్యక్తికి 5 6 గ్రాముల మాంస కృత్తులున్న ఆహారం అవసరం. అయిదవ పట్టికలో చూపిన ఆంధ్రాభోజనం లో 5 2 . 2 గ్రాముల మాంస కృత్తులు న్నాయి. ఆదర్శమైన భోజనం లో 4 6 . 6 గ్రాముల కు మించి కొవ్వు ఉండగా, ఆంధ్రాభోజనం లో 4 7 . 7 గ్రాముల కొవ్వు ఉంది. ఆంధ్రాభోజనం లో 1 8 0 0 కేలరీలు ఉండగా, ఆదర్శమైన భోజనం లో 2 1 0 0 కేలరీలు ఉన్నాయి. ఆహారం లో కేలరీలు తక్కువగా లభ్యమయితే స్థూలకాయులు సన్నబడతారు. అమెరికా అంటే కేలరీల సముద్రం అని గుర్తుంచుకోవాలి. వారాంతంలో డిన్నరు పార్టీలకు పోయి మస్తుగా తిన్న వారు, వారంలో మిగిలిన అయిదు రోజుల్లో ఆంధ్రాభోజనం తింటే ఆరోగ్యంగా ఉంటారని ధీమాగా చెప్ప వచ్చును.

ఉప్పు, తీపి వస్తువులు తగ్గించి తినాలని, మాంసాహారం మానాలని గుర్తుంచుకుని, ఆంధ్రాభోజనం తింటే ఆరోగ్యంగా నూరు సంవత్సరాలు నిండు జీవితాన్ని అనుభవించ వచ్చును.

=========================================

ఆధారాలు:

1. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రీషన్, హైదరాబాదు ప్రచురించిన పుస్తకం : న్యూట్రిటివ్వేల్యూ ఆఫ్ ఇండియన్ ఫుడ్స్, 1982.
2. న్యూ ఇంగ్లండు జర్నల్ ఆఫ్ మెడిసిన్ పత్రికల్లోని వ్యాసావళి.
3. వేమూరి వేంకటేశ్వరరావు గారు వ్రాసిన సాంకేతిక పద నిఘంటువు : ఇంగ్లీషు-టు-తెలుగు డిక్షనరీ& తెలుగు-టు-ఇంగ్లీషు డిక్షనరీ ఫర్ సైన్సు స్టూడెంట్సు & జర్నలిస్టు 1994

# Arya International Communications Corporation

ARYA COM ™

# Call India 59¢ Per Minute

**24 Hours / 7 Days a Week**
**$ 100 Prepaid Calling Card**

**ANY TIME / ANY DAY**

- *No Switching*
- *No Monthly Fee*
- *No Minimum Usage Required*
- *Call From Any Phone To Any Number In INDIA*

Make check for $ 100 payable to **ARYA COMMUNICATIONS**
and mail to the address below:

**ARYA INTERNATIONAL COMMUNICATIONS CORP.**
261 Central Avenue, Jersey City, NJ 07307
Tel: (201) 792-9600 • Fax: (201) 792-9659

## 1-800-746-3920

*Wanted: Agents/Distributors*

**MAJOR MERGE OF THE TWO LEADING COMPANIES**

| Mr. SRINIVAS POLAVARAPU | & | Mr. VISHNU DEVNANI |
|---|---|---|
| **PACIFIC CONTRACTS, INC.** | | **INT'L TEL. & COMMUNICATIONS** |
| PARSIPPANY, NEW JERSEY | | JERSEY CITY, NEW JERSEY |

First Prize Winner in the 1996 Telugu Short Story Competion conducted by Vanguri Foundation of America, Inc.

# అగాధం

పూడిపెద్ది శేషుశర్మ

నిన్న తెల్లవారుఝామున ఇండియానుండి ఫోన్ వచ్చింది, మా అత్తగారు చనిపోయారని. ఆప్పటి కప్పుడు మా ట్రావెల్ ఏజెంట్‌కి ఫోన్ చేసి, హైదారాబాదుకి ప్రయాణసన్నాహాలన్నీ చేశా. ఆయన తీసికెళ్లాల్సిన బట్టలు ఉతికి, ఇస్త్రీ చేసి సూట్‌కేసులో సర్దా. ఆయన పాస్‌పోర్ట్, ట్రావెలర్స్ చెక్స్ అవసరానికి కావల్సిన కేష్ ఇండియన్ కరెన్సీ అన్నీ సమకూర్చి పెట్టా. ఇన్ని చేసి పెట్టినా, నాతో ఒక్క ముక్క మాట్లాడలేదు ఆయన. ఏ ప్రశ్న వేసినా, ఏం చెప్పినా, ముభావంగా ఒక్కముక్క చెప్పి, తప్పించుకునేవారు. ఈ రోజు ఎయిర్ పోర్ట్‌లోనూ అంతే! ఆయనని విమానం ఎక్కించి ఇంటికి వస్తూంటే మనస్సు పరిపరివిధాల పోయింది. ఎందుకో మనస్సు ఏదో కీడు శంకిస్తోంది.

మాపెళ్లి అయి పాతిక సంవత్సరాలయింది. మా పెద్దవాడికి ఇరవైమూడు సంవత్సరాలు. చిన్నబ్బాయికి ఇరవై. పెద్దాడు లా చదువుతున్నాడు. చిన్నాడు కాలేజీలో జూనియర్. పిల్లలు చిన్నవాళ్లుగా ఉన్నప్పుడు, ఆయన ఎంతో ప్రేమగా ఉండేవారు. ఆయనకున్న సహనం ఓర్పూ, అంతా ఇంతా కాదు. కాని గత మూడు నాలుగు సంవత్సరాలుగా, చిన్న చిన్నవిషయాలకు కూడా నామీద విసుక్కోవడం, ఎక్కడికైనా కలిసి వెళ్దామంటే, "నువ్వెళ్లు - నాకు పనుంది" అని తప్పించుకొని ఇంట్లో కూర్చొని పుస్తకం చదువుకోవడం, ఇవన్నీ చూస్తూంటే, ఆయనకి నామీద ఎన్నడూ లేని విముఖత కలుగుతోందని అనుమానం వేసేది. ఒకవేళ ఆఫీసులో ఏ అమ్మాయితో నైనా సంబంధం ఉందేమిటి చెప్మా అంటే అందుకు నిదర్శనాలేమీ కనిపించలేదు. విడాకులిస్తానని మా ఆయన నాతో ఏనాడూ అనలేదు. కాని ఆయన మౌన భాషలో ఏదో వెలితి, ఏదో అసంతృప్తి, నా మీద ఎన్నడూలేని అగౌరవం కనిపిస్తోంది. ఏమిటో, ఆయన ప్రవర్తనకు అర్థం? ఎయిర్ పోర్టు నుండి ఇంటికొచ్చి, తలనొప్పిగా ఉంది, ఏదైనా మాత్ర వేసుకుందామని బెడ్‌రూమ్‌లోకెళ్లా! మాత్రలు వేసుకొని బయటకు వస్తూ ఉంటే నా తలగడమీద ఒక కవరు కనబడింది. "సుశీలకి" అని రాసి ఉంది దానిమీద. ఆత్రంగా ఏమిటా అని వెంటనే కవరులోని ఉత్తరం తీసి చదవడం మొదలెట్టా.

సుశీలకి, 24 మార్చి, 94

ఎప్పటినుండో నాలో పెరుగుతూ ఉన్న అగ్ని పర్వతం బ్రద్దలయింది. సూక్ష్మగ్రాహివి నువ్వు. అంతా అర్థమయే ఉంటుంది నీకు. ఇన్నాళ్లుగా నా ప్రవర్తనకు కారణమేమిటా? అని అనుకుంటున్నావు కదూ, నాకు తెలుసు. కాని నోరు విప్పి చెప్పలేకపోయాను ఇన్నాళ్లూ. నాలో రేగిన అలజడికి ఉపశమనం కలగాలంటే, అది నీకు చెప్పక తప్పదు. పైవాళ్లతో చెప్పి, స్వంత భార్యను కించ పరచే స్వభావం కాదు నాది. అందుకే ఎవ్వరికీ చెప్పలేదు.

మన పెళ్లి జరిగి పాతికేళ్లయింది. మన సంసారం చూసే వాళ్లకి ఒక సౌధంలా కనిపిస్తుంది. ఆ సౌధ నిర్మాణం అంతా నీ ఇష్ట ప్రకారం జరిగింది. ఎందులోనూ నా ఇష్టానికి తావులేకుండా ప్రతి పనీ నీకు నచ్చినట్లుగా చేశాను. నేను వేసుకొన్న 'టై' దగ్గర నుండి, ఏ కారు కొనాలి? పిల్లల్ని ఏ స్కూల్లో చదవించాలి? ఎప్పుడు వేకేషన్‌కి ఎక్కడికి వెళ్లాలి? అన్నీ నీ ఇష్టప్రకారమే జరిగాయి. అంతా సహించాను. ఒకరకంగా చెప్పాలంటే, నాప్రమేయం లేకుండా అన్నీ నువ్వు చకచకా చేసుకు పోతూంటే హర్షించాను. కాని కొన్ని విషయాల్లో నువ్వు తీసుకున్న ... కాదు... నీ వల్ల నేనే తీసుకున్న నిర్ణయాలకు నేనే బందీనయిపోవడం నేను సహించలేక పోతున్నాను. మా అమ్మకి నాన్నకి నేను మొదటి బిడ్డను. మా అమ్మ పాతకాలపు మనిషి. పునిస్త్రీగా పెద్దకొడుకు చేతుల మీదుగా పోవాలని ఎప్పుడూ అనేది.

"ఒరే చంద్రం, నా ముసిలి తనంలో నీ దగ్గరే నీ పిల్లలతో ఆడుకుంటూ, గడిపేస్తారా! నన్ను నీ దగ్గర ఉణ్ణిస్తావా! మీ ఆవిడకి నచ్చకపోతే తగిలేస్తావా" అంటూ ఎగతాళి చేసేది. నేను చాలా ధీమాగా, "నువ్వు నాదగ్గరే ఉంటావమ్మా" అని బోర విరుచుకు మరీ చెప్పే వాణ్ణి. మా అమ్మా నాన్నల సంగతి నీకు బాగా తెలుసు. వారిద్దరూ కూడా ఎవరికీ మనస్తాపం కలిగించరు. నా చిన్నతనంలో నేనేం చేస్తానన్నా అభ్యంతరం పెట్టేవారు కాదు. మా అమ్మకు నేను డాక్టరు అవ్వాలని ఉండేది. కాని సెవెన్త్ ఫారం తర్వాత నాకు ఎం.బి.బి.యస్ .లోనూ, బి. టెక్. లోనూ, సీట్లు వస్తే బి.టెక్.లో జాయినయిప్పుడు, అమ్మగాని, నాన్నగాని, ఏమీ అభ్యంతరం చెప్పలేదు. నా ఇష్టప్రకారమే బి.టెక్., ఎం.టెక్. చేశాను. అలాగే, మా మేనమామ కూతురు సీతని నేను చేసుకోవాలని మా అమ్మకు ఎంతో ఉండేది. కాని నా ప్రాణమిత్రుడు హరి చెల్లెలు వయిన నిన్ను పెళ్లి చేసుకుంటానన్నప్పుడు, ఏమీ అనకుండా, మన పెళ్లికి ఒప్పుకున్నారు వాళ్లిద్దరూ. కానీ కట్నంకాని, లాంఛనాలుగాని లేకుండా అతి సామాన్యంగా మన పెళ్లి జరిగితే, మా చుట్టాలు కొందరు, మా అమ్మనీ నాన్ననీ అడిగేరు. "కట్నం ఎలాగూ లేదూ, కనీసం, తల్లి దండ్రులకి, అక్క చెల్లెళ్లకయినా బట్టలు పెట్టవద్దా" అని.

"వాడు ఇష్టపడి చేసుకుంటున్నాడు. ఎలాంటి గొడవా పెట్టడం మాకు ఇష్టం లేదు. రెండు చేతులా సంపాదించుకుంటున్ననాడు వాడే పెడతాడు మాకు. ఇంకోళ్లని అడుక్కోవడం ఎందుకు? " అని అమ్మా, నాన్న సర్దిపుచ్చి చెప్పారు. అంత ఉన్నతమైన వాళ్ల వ్యక్తిత్వానికి ఎంత గర్వించానో నేను ఆనాడు. అమెరికా వచ్చి మంచి ఉద్యోగంలో స్థిరపడినప్పుడు కూడా ఏనాడూ, ఇది కావాలి, అది పంపించు అని వాళ్లడగలేదు. అందరి తల్లిదండ్రులూ, చుట్టాలూ అమెరికా వచ్చి పోతూంటే, " అయ్యో, మావాడూ ఉన్నాడు, అమెరికాలో, మమ్మల్ని తీసుకెళ్లలేదు" అని బాధతో ఎవరితోనూ, వాళ్లన్నట్లు నాకు గుర్తు లేదు. మూడేళ్ల క్రితం వాళ్లు ఇక్కడకు వచ్చి రెండునెలలు మాత్రమే ఉన్నారు, గుర్తుందా! అప్పుడైనా మాకు ఇది చూపించు, అది కొను, అని ఏనాడూ బలవంతపెట్టలేదు. వాళ్లు వచ్చిన రెండు నెలలకే నీ ఉద్దేశం గ్రహించి, "ఇక్కడ మీకు బోరు కొడుతోంది, కావాలంటే మీరు తిరిగి ఇండియా వెళ్లి పోండి నాన్నా" అని నేనన్నప్పుడు "సరే" అన్నారు గాని అడ్డు పెట్టలేదు. అప్పుడైనా "అమ్మా, మీకు నాదగ్గరే ఉండాలని ఉంటే ఇక్కడే ఉండి పోండమ్మా " అని అడిగే ధైర్యం నాకు లేక పోయింది. కారణం, వాళ్లు మనతో ఉండి పోవడం నీకు ఇష్టంలేదు. నేను వాళ్లకి ఏది పంపినా నువ్వు అడ్డు పెట్టలేదు. నెల నెలా, వందో, రెండు వందలో నేను పంపినప్పుడు నువ్వు సమర్థించావే కాని, వద్దన లేదు. అందుకే నేను నా మనస్సుని సమాధాన పరచుకుంటూ వచ్చాను. కాని, రెండేళ్ల క్రితం అమ్మకి బ్రెష్టుకేన్సర్ అని తెలిసినప్పుడు, అమ్మ ఇంకెన్నాళ్లో బ్రతకదు, ఆమె కోరినట్టుగా అవసాన దశలో నా దగ్గరే ఉండాలి అని నాకెంతో అనిపించింది. కనీసం ఆమెను మన దగ్గరకు తీసుకొచ్చి, కేన్సర్ స్పెషలిష్టు గోపాల రెడ్డి

గారికి చూపించి సరైన మందులు మొదలు పెట్టి తిరిగి ఇండియా పంపుదామని నాకెంత అనిపించిందో నీకు తెలుసు.

"కేన్సర్ అని తెలిసిన తరువాత ఇక్కడ హెల్త్ ఇన్సూరెన్స్ చచ్చినా దొరకదు. ఏమైనా కాంప్లికేషన్స్ వస్తే మనం పాపర్లం అయిపోతాం, ఇద్దరు పిల్లలు కాలేజీలో ఉన్నారు. కావాలంటే మీరు ఇండియావెళ్లి ఒక నెల్లాళ్లు ఆవిడ దగ్గర ఉండి, డాక్టర్‌కి చూపించి రండి." అని నాకు నచ్చ చెప్పావు. నీతో వాదించి లాభం లేదు. ఘర్షణ తప్ప మిగిలిందేమీ లేదని ఊరుకున్నా. కాని నా మనస్సు శాంతించలేదు. నాలో పాతుకు పోయిన ఒక్క కోరికనూ ఎందుకు తీర్చుకోకూడదూ అని అనిపించేది. చిన్నప్పుడు నాకు జ్వరం వచ్చినా, దెబ్బ తగిలినా అమ్మ నాప్రక్కనే పడుక్కొని నన్ను ఊరడించేది. అలాంటిది ఆమె చనిపోతున్నప్పుడు ఆమెకు చేదోడుగా ఉందామనుకోవడం తప్పా! ఆ మాటే నీతో అన్నా. కాని నువ్వు మౌనంగా ఊరుకున్నావు. నీకు ఇష్టం లేకుండా ఏ పనిచేసే అలవాటు లేదు నాకు. కాని అంత బలమైన కోరికను అణచుకోవడం వల్ల నాలో చెప్పలేనంత కోపం పేరుకు పోయింది. అవసాన దశలో నా దగ్గర ఉండడం అటుంచి చివరి చూపుగానైనా ఆమెను చూడలేక పోయాను. అదే నా బాధ. ఆ బాధ నన్నెంతగా తిని వేస్తోందో నీకేం తెలుసు? నీ కెప్పుడూ సహకరించే వాణ్ణి నేను. మీ అక్క కొడుకు మన దగ్గర ఏడాది ఉండి చదువుకున్ననాడు నేను వద్దన లేదు. నువ్వు ఇంటీరియర్ డెకరేటింగ్‌లో సాయంత్రం వేళ క్లాసులు తీసుకుంటూంటే, పిల్లలతో ఇంట్లో ఉండేవాణ్ణి. నీ కోరికను దేనిని కాదన్నాను? అలాంటిది నా ఒక్క కోరికనూ నువ్వు ఎందుకు మన్నించలేక పోయావు? సరే, జరిగిందేదో జరిగి పోయింది. నేను వెళ్తున్నాను. తిరిగి వస్తున్నప్పుడు మా నాన్నను నాతో తీసుకొస్తాను. ఇక్కడికి వచ్చాక గ్రీన్ కార్డ్‌కి అప్లయి చేస్తాను. నీ ఇష్టాయిష్టాలతో నాకు పని లేదు. నన్నర్థం చేసుకొని ఎవ్వరికీ కష్టం కలిగించకుండా ప్రవర్తిస్తావని తలుస్తాను. నేను చేస్తున్న పని వల్లెవ్వరికీ కష్టం గాని, నష్టంగాని ఉంటుందని నేననుకోను. శేఖర్."

ఆ ఉత్తరం ముగించే సరికి విపరీతమయిన దుఃఖం పెల్లుబికింది నాలో. ఈయనకి నేనేం కష్టాలు పెట్టాను? పెళ్లయిన దగ్గరనుండీ అన్నీ అనుకూలంగా సమకూర్చి పెట్టానే! నా మీద ఎందు కంత కోపం? ఈ దేశంలో సెటిలయిన మనవాళ్లు ఎంతమంది, తల్లి దండ్రులని ఇండియాలో వదలడం లేదు? అయినా, అక్కడ వాళ్లకేం కష్టాలు వచ్చాయని? ప్రతి నెలా వందో, రెండు వందలో పంపుతున్నాం. అది రూపాయల్లో మారుస్తే మూడువేలకు పైగా ఆదాయం. రెండో కొడుకు దగ్గర ఉన్నారాయె! ఇద్దరు మనుషులకి ఆ ఆదాయం తక్కువ సొమ్మా ఏం? మా అక్క కొడుకు నా దగ్గర ఉన్నాడంటే, వాడు వయస్సులో ఉన్నవాడు. రోగాలూ రొప్పులూ వచ్చే వయస్సు కాదు. మా అత్తగారు కేన్సర్‌తో ఈ దేశంలో ఉంటే డాక్టర్లకీ, హాస్పిటల్స్‌కీ పోయాల్సిన డబ్బు నా దగ్గరా, ఈయన దగ్గరా ఏముంది? ఇల్లు అమ్మేసుకుని చిప్పట్టుకు తిరగాలి. ఇప్పుడు మావఁగారు వచ్చి, ఇక్కడ, మడి ఆచారం అంటూ ఏం గొడవ పెడతారో ఏమో! ఈ పెద్దాళ్లకి కొంచెం శుభ్రంగా ఉండడం చేతకాదు! తనెలా సర్దుకో గలదు? గుండెల్లో పెద్దరాయి పడినట్లయింది.

భారమైన మనస్సుతో, ఆ రోజు పేపరు చూద్దామని సోఫాలో కూర్చున్నా. అలవాటు ప్రకారం, లివింగ్ సెక్షన్‌లో డియర్ అబీ కోలమ్ చదవటం మొదలెట్టా. అందులో "లివ్ ఇన్ లింబో" అన్న ఉత్తరం చదవగానే, ఏదో చెప్పరాని ఆందోళనతో నా మెదడు మొద్దుబారిపోయింది. లిన్ రాసిన ఉత్తరంలో సారాంశం ఏమిటంటే – ఆమెకి పెళ్లయి ఇరవై సంవత్సరాలయిందట. పిల్లలిద్దరూ కాలేజీలో ఉన్నారుట. ఆమెకి, భర్తకి, ఎప్పుడూ ఏవో మనస్పర్థలు ఉన్నా, ఎలాగో సర్దుకుంటూ ఇన్నాళ్లూ కలిసే ఉన్నారట. ఇద్దరు పిల్లలూ గూడు వదలి పోగానే, వారిద్దరూ, ఏ విషయంలోనూ, ఏకీభవించలేక పోతున్నారని, ఇక వాళ్లిద్దరూ కలిసి జీవించడం అసాధ్యం అనీ, అందుకు తన దారిన తను పోతే మంచిదని లిన్ భర్త అంటున్నాడట. కాని లిన్ అందుకు ఒప్పుకోక మేరేజ్ కౌన్సిలింగ్‌కి పోదామని భర్తని బతిమాలుతోందట. "నీ సలహా ఏమిటి?" అని "డియర్ ఆబీకి" రాసింది. "ఇరవై ఏళ్లుగా వస్తున్న సమస్యను ఇన్నాళ్లూ పరిష్కరించ లేకపోతే, ఇప్పుడు మట్టుకు ఏంచేయగలవు? అతనికి అంత కష్టంగా ఉంటే వెళ్లిపోమను" అని ఆబీ సమాధానం. మరి నేనో? నేనలా చేయగలనా! ఒకరినొకరు అర్థం చేసుకోలేకుండా, ఒక పెద్దాయనని ఇంట్లో పెట్టుకొని, మా భార్యా భర్తలిద్దరం, ఎలా మసులు కోగలం. ఏమిటో అంతా అయోమయంగా ఉంది." అలా ఆలోచిస్తూనే సోఫాలో నిద్రపోయా.

* * *

వంటింట్లో మా చిన్నవాడికి ఇష్టమని సమోసాలు చేస్తూ ఉంటే ఫోన్ మోగింది. చేతులు కడుక్కొని ఫోనెత్తా.

"హలో సుశీలా, నేను ఉమని బాగున్నావా? ఇంట్లో వంటరిగా ఎలా ఉండగలుగు తున్నావు బాబూ? నేనైతే ఒక్క రాత్రయినా, ఒక్కర్తినీ ఉండలేను. నీకు ధైర్యం ఎక్కువే. ఇంతకీ మీ ఆయన తిరిగి ఎప్పుడొస్తున్నాడూ! ఇండియా కెళ్లాక ఫోన్ చేశాడా లేక ఇంకా ఆ అలక మూడ్‌లోనే ఉన్నాడా" బిగ్గరగా మాట్లాడుతోంది ఉమ. ఉమ నా చిన్న నాటి స్నేహితురాలు. ఇరవై సంవత్సరాలక్రితమే ఈ దేశం వచ్చి న్యూజెర్సీలో స్థిరపడింది కుటుంబంతో.

"మీ అత్తగారి అంత్యక్రియలూ అవీ సాఫీగా జరిగిపోయాయా?" తనే మళ్లీ అడిగింది.

"అయి పోయి ఉండాలి మరి. మా ఆయన వెళ్లిన తరువాత జాగ్రత్తగా చేరేను అని ఒకే ఒక్కసారి ఫోన్ చేశారు. తర్వాత ఫోన్ చెయ్యలేదు. ప్లాన్ ప్రకారం అయితే రేపటి మధ్యాహ్నానికి తిరిగి రావాలి. ఏమిటో ఉమా, అంతా గందర గోళంగా ఉంది. ఎలా జరుగుతుందో ఏమో"

"ఏమయింది సుశీలా! ఏమిటి సంగతి?" అంది ఉమ.

"ఏమో ఉమా, మనస్సేమీ బాగాలేదు" గొంతు గాద్గదికంగా అయిపోయి, నాకు నోట మాట రావడం కష్టమయింది.

"ఎప్పుడూ చలాకీగా ఉండే నువ్వు ఇలా బేలవయి పోవడమేమిటీ. మీ ఆయన ఫోన్ చేయలేదని బాధ పడుతున్నావా! అయినా ఆ ప్రవర్తన ఇప్పుడేం కొత్తది కాదు కదా." ఉమకి నాదగ్గర చనువెక్కువ.

"ఏం చెప్పమంటావు ఉమా! మా అత్తగారు పోయారా. ఆమెను ఇక్కకు తీసుకొచ్చి వైద్యం చేయించలేదని, అంతా నావల్లేని మా ఆయనకు నామీద గొంతు దాకా కోపం. ఇండియా వెళ్లేముందు ఒక పెద్ద ఉత్తరం రాసి పెట్టేరు, నన్ను నానా మాటలంటూ. తల్లి దండ్రులు చివరి దశలో తన దగ్గరే ఉండాలని తన కోరికట. "అమ్మ ఎలాగూ పోయింది కాబట్టి నాన్ననైనా తెచ్చుకొని నా దగ్గరే ఉంచుకుంటా" అని రాశారు అందులో. ఈ పాతికేళ్లలో అన్నీ నా ఇష్టప్రకారమే జరిగాయిట. తన కోరికలేమీ తీరలేదట. మా అత్తగారి చావులో తన గుండెల్లోని అగ్ని పర్వతాలు బ్రద్దలయ్యాయనీ ఇక నా

ఇష్టాయిష్టాలతో పని లేదనీ,..... ఇక మాకు తెగతెంపులయిపోతున్నట్లు రాశారు ఉమా! నేనేం తప్పు చేశాను. నువ్వు చెప్పు" అన్నా దీనంగా.

"ఇదిగో సుశీలా, వెర్రిదానిలా గోల చేయకు! మీ ఆయన నీ మంచితనాన్ని ఆసరాగా తీసుకొని నిన్ను నానా మాటలంటున్నాడు. నేను చెప్పింది విను. ఏ పిల్లలూ, తల్లి దండ్రులని ముసలికాలంలో దగ్గర పెట్టుకొని చూసుకోవటంలేదు. అ వ్యవస్థ ఇప్పుడు ఇండియాలోనే లేదు. ఇక అమెరికా మాటెందుకు? అయినా నువ్వు వాళ్లకి ఏం తక్కువ చేశావని? వాళ్ల జీవిత భరణం క్రింద ఇంతో అంతో పోస్తున్నావాయె! అత్త, మామల్ని ఈ దేశం తీసుకొచ్చి, అన్నీ చూపించావాయె. వెళ్లినప్పుడల్లా పుష్కలంగా కానుకలు కొంటావాయె! ఇంకా ఏం చేయాలేం? నన్నడుగుతే, ఈ రోజుల్లో ఆ మాత్రం చేసే వాళ్లు ఏ నూటికో కోటికో ఒకరుంటారు. నోరు మూసుకుని సంతోషించక ఈ ఆరోపణ కూడానా! నీకు గుర్తుందో లేదో. మా ఆయన కొలీగ్ ఒకాయన పేరెంట్స్ విజిటర్స్‌గా ఈ దేశం వచ్చారు, అదేదో ఊళ్లో. వాళ్ల నాన్నగారు హఠాత్తుగా స్ట్రోక్ వచ్చి హాస్పిటల్‌లో పడ్డారు. ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో పద్నాలుగు రోజులున్నాడట. వాళ్లకి 80,000 డాలర్ల బిల్ వచ్చింది. ఆ సంగతి మీ ఆయనకు చెప్తానుండు. అప్పుడర్థం అవుతుంది నీ బాధ. సరే గాని అమ్మాయ్, నువ్వేం, మనస్సు పాడు చేసుకోకు. మీ ఆయనకు మెల్లిగా నచ్చ చెప్పుదువు గానిలే" అంటూ ఊరడించింది ఉమ.

"చాలా థ్యాంక్స్ ఉమా. నాకింత ధైర్యం ఇచ్చావు. అదే చాలు. సరే నేనుంటా, మళ్లీ మాట్లాడుతా "అని ఫోను పెట్టేశా.

* * *

మర్నాడు ఆదివారం. మనస్సెందుకో చికాకుగా ఉంది. ఆయన ఎలా ప్రవర్తిస్తారో, చికాకు పడతారో ఏమో! ఏమైనా అంటే ఏం సమాధానం చెప్పాలి? మనస్సు విప్పి చెప్పుకుందామంటే, పిల్లలుఎక్కడో ఉన్నారాయె! నిండా నలభై అయిదు సంవత్సరాలయినా లేవు, ఇలా భర్తకి మానసికంగా, భౌతికంగా ఇంతదూరంగా ఎన్నాళ్లుండగలను? బ్రిటిష్ ఎయిర్‌వేస్ ఫ్లయిట్ టైమ్‌కి వచ్చింది. కష్టమ్స్ క్లియరెన్స్ పూర్తి చేసుకొని, సూట్ కేస్‌ని లాగుతూ బయటకొచ్చారు మా ఆయన. వెనకాల రావలసిన మావగారి కోసం వెతుకుతున్నాయి నాకళ్లు.

"ఎంత సేపయింది నువ్వొచ్చి సుశీలా" ఉదాసీనంగా ఉంది ఆ గొంతు. "ఒక అరగంటయింది. మావగారేరీ?" అడిగా.

"రాలేదు చాలా బ్రతిమాలాను. కాని తనకి ఈ దేశంలో తోచదని, ఇక్కడి బ్రతుకుకి తను అలవాటు పడలేనని రానన్నారు. నేనెంత బ్రతిమాలినా నామాట వినిపించుకోలేదు." అంటూ మౌనంగా ముందుకు నడిచారు. మా ఇద్దరి మధ్యా ఏర్పడిన అగాధం ఎంతలోతుగా ఉందో అప్పుడు తెలిసింది నాకు. ఈ దేశంలో స్థిరపడిన ఎందరి దంపతుల మధ్య ఇలాంటి ఆగాధాలున్నాయో! అదే ఈ దేశం వాళ్లయితే విడాకులిచ్చుకొని విడిపోతారు. మన తరువాత తరాల వారు కూడా అదే చేస్తారేమో! కాని మన తరం వారు మట్టుకు ఇలాంటి సందిగ్ధాలలో కొట్టు మిట్టాల్సిందేనా? ఇది ఎటువంటి మనో వ్యాధులకి దారి తీస్తుందో! ఉఁహుఁ లాభంలేదు. నేను ఆయనతో మనస్సు విప్పి మాట్లాడాలి. ఒకరినొకరు అర్థం చేసుకొని కష్టమోసుఖమో ఏ పని చేసినా ఈ అగాధాన్ని పూడ్చాలి. నాలో ఒక ధైర్యం ఒక ఉద్రేకం మొదలయ్యింది. పట్టుదల తలెత్తింది. మనసు మాట్లాడుతున్నా మౌనంగా కారు స్టార్ట్ చేశా.

First Prize Winner in 1996 Telugu Poetry Competition conducted by Vanguri Foundation of America,Inc.

# ప్రవాసాంధ్రుని పరివేదన

జి.వి.ఆర్.కె. శర్మ

అమెరికా ఎక్స్‌ప్రెస్‌వేలో
అయోమయం ప్రయాణగమ్యం;
అన్నీ ఉన్నా ఎదో ఆందోళన
అంతులేనిది మస్తిష్క విదళన!

ఎక్కడి వాళ్లం, ఎక్కడికొచ్చేం!
చెదరిపోయి తలా ఒక దిశగా-
కలనైనా ఊహించామా
ఈ విదేశవాసం, విషాదయోగం?

ఏనాటిదో, ఎన్నితరాలదో
అనుబంధం ఇట్టె త్రెంచి,
ప్రియభారత జనయిత్రిని వీడి
ప్రవాసిమై సాధించినదేమిటి?

పాశ్చాత్య జీవన వాహినిలో మునిగేం,
ప్రాపంచిక సుఖమంతా చవి చూసేం?
ప్రాక్పశ్చిమ విలువల సంఘర్షణలో
మనశ్శాంతి మాత్రం పూజ్యం.

నానాగుణ వరసిద్ధి ప్రదాత
అప్రతిహత మన డాలర దేవత!
నోటమాట రాకుంటేనేం?
కోట్లుంటే ఫేమ్ అండ్ నేం!

నోట్లుంటే లేనివేవి?
బోట్లూ, వేసంగి చోట్లూ-
ఓట్లూ, కాలేజ సీట్లూ-
అందుకే అడ్డమైన పాట్లూ!

విద్య నేర్పినది విజ్ఞానానికా?
వేలకి వేలు విత్తోపార్జనకా?
విజ్ఞానం వెర్రోళ్లకి, నిత్యం
డబ్బే మా ఊపిరి, స్వార్థం.

రాజకీయాలు మా నిత్యావసరాలు;
సంఘాలూ, సాహిత్య సదస్సులు
సెల్ఫ్ ప్రమోషన్‌కి సోపాన పంక్తులు,
ఈగో నెగ దోసె ఇంధన సామగ్రులు.

కృతకమైన సాంస్కృతిక సభలలో
పాత విలువల చూరులను పట్టి
వేళ్లాడుతున్నాం వీతస్పృహల వలె
పడి ఉన్నాం "ఫాసిల్స్" వలె!

దేశంకాని దేశం వచ్చినా
వదలవు పాత వాసనలు;
పీడలు, కక్షలు, కావేషాలు;
రావు రమ్యపు సమైక్య భావనలు.

అక్కడి మకిలిని ఇక్కడ కడిగి
మంచిని పెంచె మహదవకాశాన్నుడిగి
పూర్వపు స్పర్థలు, భేదాల్ పెంచాం;
విద్య నేర్చిన వ్యర్థ జీవులం!

అమెరికన్లమైనా, హాంబర్గర్లు మరిగినా
ఆవకాయ మానలేదే మనం!
కల్చర్ కబుర్లెన్ని చెప్పినా
కులభేదాలెలా మానుతాం?

స్వార్థయుక్త సారరహిత
జీవితమనే చప్పిడి కూటికి
నంజుడుకై మరి లేకుంటే ఎలా?
అందుకే ఈ కుల మతాల మసాలా!

గత చరిత్ర దుర్గంధ కూపం నుంచి
వెల్వడని మన కుల వర్ణ వ్యవస్థ గురించి
అణుమాత్రం అనుమానం అక్కర్లా–
మేట్రిమోనియల్ కాలమ్సె దాఖలా!

మనదేశంలో మనవాళ్లకన్నా
మిక్కిలి భక్తిని చూపిస్తున్నాం;
అక్కడ సంప్రదాయాలు సడలుతున్నా
ఇక్కడింకా మడికట్టుకొనే ఉన్నాం.

ఎవరూ ఊహించలేని యజ్ఞాలూ,
ఏనాడో చల్లారిన హోమాలూ,
వింత వింత వ్రత దీక్షలూ,
కోరుకుంటే యిక్కడ కోకొల్లలు

హ్రస్వలాఘవపు రుద్రాక్షల సృష్టి,
అనాయాసంగా లేచు కుండలిని శక్తి;
బ్లాంక్ చెక్ ఇవ్వగల శిష్యునికి
బొందితోనే కైలాసం ఉనికి!

మతం వెర్రితలలుగా, శిష్యుల
గొర్రెల మందలు పెరిగితే–
గురుపరంపరకేం తక్కువ?
గుడి గోపురాల కేం కొదవ?

తలపులు బోడులు కాని స్వాములు
ఇంటింటా మా ఇలవేల్పులు;
శిష్యుల గతి దేవుడెరుగు
స్వాములవారికి మాత్రం స్వర్గం!

ఇండియాలో పుట్టి పెరిగినా
అమెరికాకై అర్రులు సాచేం –
అమెరికాలో బ్రతక నేర్చినా
"అమెరికనిజ" మంటే అయిష్టం!

అబ్బాయి తిరగొచ్చు అన్ని తిరుగుళ్లు
అమ్మాయి దాచుకోవాలి తన ఒళ్లు!
అబ్బాయికి సరిపడ్డ అమెరికన్ సూత్రం
అమ్మాయికి నప్పదెంత మాత్రం!

ముందున కురికే నవయువరక్తం,
వెనకకు లాగే పెద్దల తత్త్వం –
వైరుధ్యానికి సమన్వయమెలా
అని మీమాంసాబ్ధిలో మునగా, తేలా!

కాలేము మనం అసలు "అమెరికనులం"–
కాలేము కదా అజరామరులం;
పోదెన్నటికి స్వదేశ వ్యామోహం
అందుకే ఈ విదేశవాసం "హోహం"!

స్వదేశపు స్థిమితం కావాలి
ఈ దేశపు ఐహిక సుఖాలుండాలి
గడుసువాళ్లం మనం వారెవ్వా!
కావాలి మనకి అవ్వా, బువ్వా!

ఇక్కడ స్థిరపడడానికి మనసొప్పదు
అక్కడికి వెళ్లిపోవడానికి ధైర్యం చాలదు.
పిల్లలేమవుతారో అన్న బెంగా,
పెద్దవాళ్లమై పోతున్నామనే చింతా.

కళ్లముందే వెళ్లిపోతున్నారు
కావాల్సిన వాళ్లు, నా అనే వాళ్లు –
ప్రతియింటా ఓ కేన్సర్ కేస్
హార్ట్ ఎటాక్, స్ట్రోక్ ఆర్ బైపాస్.

ఇక ఆదుకునే ఆత్మీయులెవ్వరు?
పిల్లలా? వాళ్ల ప్రయారిటీలు వేరు!
సోషల్(ఇన్) సెక్యూరిటీతో బ్రతుకుతామా?
చివరికి కేరాఫ్ నర్సింగ్ హోమా?

పూర్వార్థపు వెన్నెల వెలుగులు పోగా
అగమ్య గోచరపు టమవస రాగా –
ఏమనుకోని ఏం లాభం ఇప్పుడు?
చేసినదే అనుభవిస్తున్నప్పుడు!

ఈ స్వయంకృతమగు త్రిశంకు స్వర్గం
పరుగెత్తి పాలు త్రాగిన ఫలితం!
ముమ్మాటికి ఇది రెంటికి చెడ్డ రేవడి;
ముప్ఫైవేల ప్రవాసాంధ్రుల ట్రేజడీ!

అందమైనదే అమెరికా హర్మ్యం –
కాని అయోమయం జీవన గమ్యం –
"అన్ని ఉన్నా" తీరని ఆందోళన!
అంతులేనిది మస్తిష్క విదళన!!

Second Prize winner in the 1996 Telugu Poetry Competition conducted by Vanguri Foundation of America, Inc.

## అర్చన

### రాజ్యలక్ష్మి పెనుమాక

ఆకలి అన్నవానికి అన్నం పెడితే, అదే దైవానికి నైవేద్యం
దాహం అన్నవానికి నీళ్ళు ఇస్తే, అదే దైవానికి అభిషేకం
నగ్నశరీరం కప్పేదానికి ఒకబట్ట ఇస్తే, దైవానికి పట్టు పీతాంబరం
భీతిని పేగొట్టే ధైర్యమైన ఒక చిన్నమాట చెప్తే, అదే దైవానికి మంత్రార్చన.

అపురూపమైన అందంగా తీర్చి దిద్దిన ప్రకృతిని చూస్తే అదే భగవంతుని
అతీత, అనురాగ ప్రత్యక్ష సాక్షాత్కారాలు
వెలుగులు చిమ్మి జీవం పోసి, పోషించే సూర్యదేవుడే కళ్ళకు కనిపించే
దైవరూపం
చల్లని వెన్నెల కిరణాలు, అలవోకగా అందంగా చిమ్మే పూర్ణచంద్రుడే దైవ
ప్రేమకాంతులు
పూసే పువ్వులలో, గాలికి అల్లల్లాడే ఆకులలో, కడలి తరంగాలలో
హిమాలయ పర్వత రేణువులలో, పచ్చని పొలాల పైరులలో
కనుపించే ఆనంద భావాలే దైవానికి మంత్రపుష్పాలు
అక్కడిక్కడికి పరుగెత్తకండి, అటూ ఇటూ వెర్రివాళ్ళలా వెతక్కండి
మీహృదయ సింహాసనంలోనే అధిష్టించి ఉన్న ఆ దేవుణ్ణి తెలుసుకోండి
ఆనంద తరంగాల ఉయ్యాల లూగండి

Second Prize winner in the 1996 Telugu Short Story Competition conducted by Vanguri Foundation of America, Inc.

## లక్షడాలర్లు

స్రవంతి

రావు నా చిన్నప్పటి స్నేహితుడు. మా యిద్దరి మధ్య చెప్పుకోదగ్గ స్నేహం మిగలడానికి కారణము మాయిద్దరి ఇళ్ళు ప్రక్కప్రక్కనే ఉండడం, ఇద్దరం మా ఊర్లో ఉన్న ఎలిమెంటరి స్కూలునుండి ఆంధ్రాయూనివర్శిటీలో ఎమ్.యస్.సి. వరకు కలిసి చదవడం కావచ్చు. తరువాత పి.హెచ్.డి. చేయడానికి రావు అమెరికా వెళ్ళాడు. నేను ఆంధ్రాయూనివర్శిటీలో నే ఉండిపోయాను. చాలా మంది 'రావు వెళ్ళాడుగా, నువ్వెందుకు అమెరికా వెళ్ళలేదని అడిగినపుడు ' ఏం సమాధానం చెప్పాలో తోచక నవ్వేసే వాణ్ని. 'అమెరికా తప్పక వెళ్ళాలి' అనిగాని 'అమెరికా వెళ్ళకూడదు, జననీ జన్మభూమి అనుకొని ఈ దేశంలో ఉండిపోవాలి' అనిగానీ నేనెప్పుడూ ప్రత్యేకంగా అనుకోలేదు. రావు కూడా 'అమెరికా వెళ్ళకపోతే నాజన్మ వ్యర్థం' అన్నంత గట్టికోరిక ఉన్నవాడు కాదు. అవకాశం వచ్చింది వెళ్ళాడు.

రావుని ఏడేళ్ళ తర్వాతగానీ చూడడం లేదు. ఈ మధ్యకాలంలో మామధ్య కొన్ని ఉత్తర్తాలు, నూతన శుభాకాంక్షలు నడిచాయి. ఈ ఏడేళ్ళలో నా పి.హెచ్.డి., పెళ్ళి కూడా అయిపోయి ఆంధ్రాయూనివర్శిటీలో లెక్చరర్‌గా చేరిపోయాను. రావుకూడా పి.హెచ్.డి. అయిపోయిందని, పెళ్ళి చేసుకోవడానికి ఇండియా వస్తున్నానని రాశాడు. రావు ఇంట్లో వాళ్ళు రావు వచ్చిన వెంటనే చూడడానికి సిద్ధంగా కొన్ని పెళ్ళి సంబంధాలు మాట్లాడారు. ఇక రావు రావడం అమ్మాయిల్ని చూసి ఎవరు నచ్చారో చెప్పడమే మిగిలింది. ఏడేళ్ళ తర్వాత వస్తున్న రావుకోసం వాళ్ళింట్లో వాళ్ళేకాదు ఊరంతా ఎదురు చూశారట. అందరికన్నా ముందు రావుని ఆహ్వానించే అదృష్టం నాకే దక్కింది నేను విశాఖపట్నంలో ఉండడం వలన. రావు వాళ్ళమ్మా నాన్నలిని తీసుకొని విమానాశ్రయానికి వెళ్ళాను. ఇన్నేళ్ళ తర్వాత రావుని చూసినందుకు ఆనందం, వేషంలో భాషలో వచ్చిన మార్పుకి ఆశ్చర్యం కలిగాయి. నన్ను చూసి రావు కూడా ఆనంద పడ్డాడు. ఇన్నేళ్ళ తర్వాత కూడా మా స్నేహం మరుగున పడలేదు. ఇంటికి వచ్చిన తర్వాత భోజనం చేసి విశ్రాంతి తీసుకొని సాయంత్రం మా ఊరు వెళ్ళిపోయాడు రావు తన తల్లిదండ్రులతో కలిసి. ఆ కొద్ది సేపట్లో రావుతో ప్రత్యేకంగా మాట్లాడి నట్లనిపించలేదు నాలుగు కుశల ప్రశ్నలు తప్ప.

పది పదిహేను రోజుల్లో రావు పెళ్ళి నిశ్చయ మయిపోయింది. పెళ్ళి బట్టలు కొనడానికి వచ్చినప్పుడు రావు ఓ రెండురోజులు మా ఇంట్లో గడిపాడు. ఓ రోజు సాయంత్రం రావు, నేను కలిసి ఆంధ్రాయూనివర్శిటీ, మేము యింతకు ముందున్న హాస్టల్, తర్వాత బీచ్‌కి వెళ్ళాం. అమెరికా జీవితం గురించి, తను ఇండియా తిరిగి వచ్చే విషయం అడిగాను. అప్పుడు మొదలయింది ఈ లక్ష డాలర్ల కథ. అమెరికాలో తన విద్యార్థి జీవితం, క్రొత్త సంస్కృతిలో పూర్తిగా ఇమడలేక, భారతీయ సంస్కృతిని పూర్తిగా విడవలేక ఆ రెండు పద్ధతుల్ని ముడి వేయాలనే భారతీయుల ప్రయత్నాలూ చెపుతూ తనకి ఇండియా తప్పకుండా వచ్చేయాలనే ఉందనీ, కానీ కనీసం ఓ పదేళ్ళు పడుతుంది రావడానికని చెప్పాడు. "ఉద్యోగం దొరకదని అనుమానమా?" అనడిగాను. "అదికాదు ఇన్నాళ్ళు విద్యార్థిగా గడిపానుకదా. వచ్చిన

డబ్బులు అంతంత మాత్రంగానే సరిపోతాయి. ఇకనుంచి ఎంతో కొంత వెనకేసుకొనే అవకాశం ఉంటుంది. పైగా ఇండియా తిరిగి వచ్చేటప్పటికి హండ్రెడ్ థవుజండ్ డాలర్లు (లక్ష డాలర్లు) బ్యాంక్‌లో ఉంటేగాని వెనక్కి రావడం తెలివైన పని కాదు'', అన్నాడు.

తర్వాత 'లక్షడాలర్లు' ఎందుకు వెనకేసుకురావాలో రావు చెప్పిన వివరణ వివరంగా చెప్పడం అనవసరం. ఎందుకంటే ఆ వివరణలో చాలావరకు మారుతున్న, మారబోతున్న భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రసక్తే ఎక్కువుంది కాబట్టి. రావుతో మాట్లాడిన తర్వాత నాకర్థమైనవి రెండే రెండు విషయాలు.

ఒకటి రావు తొందర్లో ఇండియా తిరిగి రావడంలేదని, రెండవది లక్షడాలర్లు వెనకేసుకొనేంత వరకూ తిరిగి రాడని. పదేళ్ళలో లక్ష డాలర్లు మిగిలేంత జీతం వస్తుందా రాదా అని అడగడం మర్యాద కాదు కాబట్టి అడగలేదు.

రావు పెళ్ళయిన వెంటనే భార్యతో సహా అమెరికా వెళ్ళిపోయాడు. మళ్ళీ ఎన్నాళ్ళకో అనుకుంటూ వీడ్కోలు చెప్పేను. మరో ఐదేళ్ళు గడిచి పోయాయి. ఈలోగా రావుకి గ్రీన్‌కార్డు, మంచి యూనివర్శిటీలో ఉద్యోగం వచ్చాయి. చెల్లెళ్లిద్దరికీ కట్నమిచ్చి మంచి సంబంధాలు స్థిరపరచడానికి తండ్రికి సాయం చేశాడని మా ఊళ్ళో అందరూ రావు ప్రయోజకత్వాన్ని పొగిడారు. ఈ ఐదేళ్ళలో నాజీవితంలో కూడా చెప్పుకోదగ్గ మార్పులు వచ్చాయి. వంశం నిలపడానికో కొడుకు, ఇంటికి మహలక్ష్మిలా ఓ కూతురు పుట్టారు. నేను మా అమ్మా నాన్నలకి ఏకైక సంతానం కావడం వలన రావులా చెల్లెళ్ళ బాధ్యతలు, తమ్ముళ్ళ చదువుల బాధ్యతలు నాకు లేవు. నాబ్రతుకు నేను బ్రతుకుతున్నానే తృప్తినాకు, మా వాళ్ళకి ఉంది. ఊళ్ళో ఉన్న ఇల్లు, పొలం వదిలి మా అమ్మ నాన్న నాదగ్గరకు రారు. నెలకోమారు మావూరు వెళ్ళి అమ్మా నాన్నలని చూసి వస్తుంటే లోకం బుద్ధిమంతు డంటుంది నన్ను.

చెల్లెళ్ళ పెళ్ళిళ్ళలకు రావు తన భార్య లత తో వస్తున్నాడని తెలిసి ఆనందించాను. ఆ పెళ్ళిళ్ళలకు నేను కూడా నాకుటుంబంతో వెళ్ళి ఈ హడావిడంతా అయాక విశాఖ పట్నంలో మా ఇంట్లో ఓ నాలుగు రోజులు గడపమని రావుని, లతని ఆహ్వానించేం. వాళ్ళున్న నాలుగురోజులు హాయిగా గడిపాం అందరం కలిసి. పగలంతా ఊర్లో తిరగడం, రాత్రిళ్ళు కబుర్లు. అమెరికాలో ఆడవాళ్ళ జీవితం గురించి లత మా ఆవిడతో, అమెరికాలో రిసెర్చి, ఉద్యోగాలు గురించి రావు నాతోనూ చాల విషయాలు చెప్పారు. ఆమాటల్లోనే రావు లక్ష డాలర్ల కథ ఎంతవరకు వచ్చిందని అడిగాను.

''ఈ ఐదేళ్ళలో లక్షలో వందోవంతైనా మిగల్చలేకపోయానంటే నమ్ముతావా? చెల్లెలిద్దరి పెళ్ళిళ్ళు, కట్నాలు, లత ఖాళీగా ఉంటే తనకి విసుగొస్తుందని ఉద్యోగం చేయాలంటే ఉపయోగపడుతుందని కంప్యూటర్స్‌లో మాష్టర్స్ చదువుకయిన ఖర్చు వల్ల ఇప్పటి వరకు ఏమాత్రం మిగలలేదు. తిరిగి వెళ్ళిన తర్వాత లతకూడా ఉద్యోగ ప్రయత్నం మొదలు పెడుతుంది. వచ్చే ఏడాది నుంచైనా ఎంతో కొంత మిగులుతుందనే ఆశ'' అంటూ తన పరిస్థితి వివరంగా చెప్పాడు రావు.

అమెరికాలో పదేళ్ళుండి ఏమీ వెనకేసుకు రాలేదంటే మీరు నమ్మినా నమ్మకున్నా నేను నమ్ముతా రావు చెప్పిందంతా. ఎందుకంటే విశాఖ పట్నంలోనే నెలకి రెండువేలు తెచ్చుకొనేవాడు, అంతకు మూడింతలు తెచ్చుకొనే నాలాంటి వాడు, నాకన్నా రెండింతలు సంపాదించే మరొకడు 'నెలకి ఎంత మిగుల్చుతున్నాం' అంటే అందరం చెప్పే సమాధానం ఒకటే. 'ఏమీ మిగలటం లేదని, నెలాఖరుకి అప్పులేకుండా గడిస్తే చాలని.' దీన్నే మన వాళ్ళు 'ఎంత చెట్టుకంత గాలి' ని చక్కగా చెప్పారనిపించింది.

రావు భార్యతో కలిసి అమెరికా వెళ్ళిపోయాడు తిరిగి. మరో ఐదేళ్ళు గడిచిపోయాయి. నలభైయ్యో పడిలో పడుతున్నాం. ఎంతో కొంత మార్పుండాలన్నట్లు యూని వర్శిటీ వాళ్ళు నన్ను 'రీడర్'ని చేశారు. పిల్లలు, వాళ్ళ స్కూలు చదువులు, గట్రా జీవితం పరిగెడుతున్నట్లే ఉంది. ఈ ఐదేళ్ళలో రావు తమ్ముళ్ళిద్దర్లో ఒకడ్ని ఇంజనీరుగాను, మరొకడ్ని డాక్టరుగాను చేయడానికి వాళ్ళ చదువు బాధ్యత రావు వహించడం వలన మావూరి వాళ్ళు మరోమారు తమ శక్తికొద్దీ రావుని పొగిడారు.

రావు వాళ్ళ నాన్నగార్కి వంట్లో బాగాలేదని విశాఖపట్నం హాస్పటల్‌లో చేర్పించారని తెలిసి రావు ఒక్కడే ఇండియా వచ్చాడు అనుకోని విధంగా. అనుకోకుండా రావుని చూసే అవకాశం వచ్చినందుకు ఆనంద మనిపించింది. పరీక్షలు చేసినందుకు, ఆపరేషన్ చేసినందుకు తర్వాత ఓ వారంరోజులు హాస్పటల్‌లో ఉన్నందుకు యాభైవేలవరకు ఖర్చయిందంటే సామాన్యులకి కష్టంకానీ రావు అమెరికాలో ఉన్నాడు కాబట్టి సరిపోయింది. రావు 'లక్ష డాలర్ల' గురించి మళ్ళీ అడిగాను. రావు 'మామూలే' నన్నట్లుగా నవ్వి 'యిద్దరు పిల్లలు పుట్టడం, కాన్పుల్లో సాయం చేయడానికి లత వాళ్ళమ్మగారు వచ్చి వెళ్ళిన ఖర్చులు, లత ఉద్యోగం చేయడం వలన పిల్లలకి బేబీ సిట్టింగ్స్, డేకేర్ సెంటర్స్ ఖర్చులు, తర్వాత అమెరికాలో యిల్లు కొనడానికి బ్యాంక్ వాళ్ళు కొంత అప్పిచ్చినా రావుకూడా కొంత వరకు పెట్టాల్సి రావడం, తమ్ముళ్ళ చదువులకి ప్రతినెలా డబ్బు పంపించే బాధ్యత ఇద్దరూ సంపాదిస్తున్నా ఓ నాలుగైదు వేలు మిగలడం కష్టమై పోయిందట. ఆకాస్తా మిగిలింది ఈ సమయానికి పనికొచ్చింది. 'రావు ఎప్పటికైనా లక్షడాలర్లు మిగల్చ గలడా? అసలు తిరిగి ఇండియా రాగలడా?' అన్న సందేహం నాకొచ్చింది. రావు మరో పది రోజులుండి వెళ్ళిపోయాడు.

మరో ఐదేళ్ళు గడిచి పోయాయి. రావుకి తమ్ముళ్ళ చదువుల బాధ్యతలై పోయాయి. ఈ లోగా తల్లి దండ్రుల్ని అమెరికా పిలిపించు కొన్నాడు. అక్కడ కాలక్షేపం కష్టమంటూనే మనవల మీద మమతతో వెళ్ళి వచ్చారు. రావు తమ్ముళ్ళిద్దరి పెళ్ళిళ్ళకి కుటుంబంతో సహా వచ్చాడు. పిల్లలకి ఇండియా చూపెట్టాలనే ఉద్దేశ్యంతో ఆరువారాలు శలవు తీసుకొని వచ్చారు. వాళ్ళ పిల్లలకి తెలుగు సరిగా రాకపోయినా మా పిల్లల కాన్వెంటు ఇంగ్లీషు ధర్మమాఅని బాగానే కాలక్షేపం చేశారు నలుగురు పిల్లలూ కలసి. ఈమారు నేనడగక ముందే రావు తన లక్షడాలర్ల గురించి చెప్పాడు. నాకు చెప్పాల్సిన బాధ్యత తనకుందని అనుకున్నాడేమో మరి. 'లక్ష డాలర్లలో పదోవంతు పోగేయడం కష్టమైపోయిందని, వాళ్ళ అమ్మా నాన్నగారు అమెరికా రావడానికయిన ఖర్చులు, వాళ్ళని అమెరికాలో ముఖ్యమైన ప్రదేశాలు త్రిప్పటానికయిన ఖర్చులు, పిల్లలు పెద్దయిన తర్వాత వాళ్ళకి మంచి కాలేజీల్లో సీటు వస్తే చదువులకు కావాల్సిన డబ్బు సేవింగ్స్‌లో ఉంచడం ... వగైరా ... ఇలా అనంతమైన బాధ్యతల్లో మునిగి పోయానని చెప్పాడు. రావు వెనక్కి తిరిగి రాలేడేమోననిపించింది.

రావు కుటుంబంతో అమెరికా తిరిగి వెళ్ళిపోయాడు. మరో ఐదేళ్ళు గడిచి పోయాయి. రావు సహాయంతో తమ్ముళ్ళిద్దరూ అమెరికా వెళ్ళిపోయారు. ఉన్న ముగ్గురు కొడుకులు అమెరికాలో ఉండడంవలన తల్లి దండ్రులని తమ దగ్గరకు వచ్చేయమని పట్టు బట్టడం వలన రావు తల్లిదండ్రులిద్దరూ ఇండియా విడిచి పెట్టి కొడుకుల దగ్గరకు వెళ్ళిపోదామని

నిర్ణయించుకొన్నారు. వెళ్ళేముందు ఇండియాలో ఉన్న పుణ్యక్షేత్రాలు చూద్దామని టూరిస్ట్‌బస్‌లో వెళ్ళారు. ఆ బస్ ప్రమాదానికి గురవడం వలన దేవుళ్ళని చూద్దామని బయలుదేరిన వాళ్ళు దేవుళ్ళలోనే కలిసిపోయారు. వెంటనే జరగాల్సిన పనులు కూతుళ్ళు, అల్లుళ్ళు చేసినా పెద్దకర్మ చేయాల్సిన బాధ్యత పెద్దకొడుకుగా తనదని రావు భార్యతో సహా ఇండియా వచ్చాడు. అనుకోకుండా జరిగిన ఈ మార్పుకి రావు తట్టుకోలేక పోయాడన్పించింది.. 'ఇంకెవరున్నారిక్కడ నాకు' అన్న ధోరణి కన్పించింది రావు మాటల్లో. రావు ఇండియా తిరిగి రాడేమోనన్న అనుమానం నాకన్నాళ్ళూ ఉన్నా నిజంగా రాడేమోనని నాకు బాధన్పించింది. చిన్ననాటి స్నేహితుడవడం వల్ల నాకు తెలియకుండానే రావు తిరిగి ఇండియా వచ్చేరోజు కోసం నేను ఎదురు చూస్తున్నాననుకొంటా. రావు కర్థమయిందో లేదోగాని 'రావు ఇండియా రావడానికి లక్షడాలర్లు బ్యాంక్‌లో ఉండడానికున్న సంబంధం కేవలం భ్రమ మాత్రమేనని నాకు తోచింది. రావు ఇండియా తిరిగి రావడానికి కారణం ఏమయి ఉంటుందాని ఆలోచించాను. ఏమి దొరకలేదు. ఈ ఐదు పదుల జీవితంలో రావు ఇండియాలో ఎన్నేళ్ళు గడిపాడో అంతకన్నా ఓ పదేళ్ళు ఎక్కువే అమెరికాలో గడిపాడు. నిజానికి రావుకి ఇండియాతో ఉన్న అనుబంధంకన్నా అమెరికాతో ఉన్న అనుబంధమే ఎక్కువ. అందుకనేమో అమెరికా వెళ్ళిన వాళ్ళు తిరిగి వెనక్కి రారని అనుకొంటారిక్కడ. రావు తిరిగ రాడన్న బాధతో రావుకి వీడ్కోలిచ్చాను.

రావు ఇండియా రావడం, లక్షడాలర్ల కథమరచిపోయాను. ఈలోగా నా పిల్లలు చదువు పూర్తవడం, ఉద్యోగాల్లో చేరడం, పెళ్ళిళ్ళు అయిపోవడం నా బాధ్యతలన్ని అయిపోయాయి. నేను రిటైర్‌మెంటుకి దగ్గర పడుతుంటే పుట్టి పెరిగిన ఊరికి పోయి ఊళ్ళో ఉన్న నా పొలాలు చూసుకుంటూ కాలక్షేపం చేద్దామని నిర్ణయించుకొన్నా.

ఓరోజు హఠాత్తుగా రావువచ్చాడు. రావు మొట్టమొదటి మారు అమెరికా నుండి వచ్చినప్పుడు ఎంత ఆనంద పడ్డానో మళ్ళీ అంత ఆనందమన్పించింది. బహుశా ఇక్కడున్న ఆస్తి పాస్తులన్ని అమ్మి వెళ్ళి పోవడాని కొచ్చాడనుకొన్నా. కానీ నా నమ్మకాలు తారుమారు చేస్తూ రావు తను పూర్తిగా ఇక్కడ ఉండిపోవడాని కొచ్చా నన్నాడు. 'మరి లక్ష డాలర్ల సంగతేమిటని' అడిగాను. రావు నవ్వేసి "లక్షడాలర్లు పోగేయలేక పోయాను కానీ లక్షడాలర్లు సంపాదించిన తర్వాత ఇండియా వచ్చేసి పుట్టిపెరిగిన పల్లెటూరిలో ప్రశాంతంగా పుస్తకాలు చదువు కొంటూ జీవితంలో చివరిదశని గడిపేద్దామనుకొన్న 'కల' నాగుండెల్లో నిండిపోయింది. ఉరుకులు పరుగులు లేకుండా ప్రశాంతంగా గడపడానికి మన ఊరు రావడానికి లత ఒప్పుకోవడం నా అదృష్టం. లక్ష డాలర్లు వెనకేసుకో లేకపోయినా లక్షడాలర్ల విలువ చేసే నా కల నిజం చేసుకోవడాని కొచ్చాన"ని చెప్పాడు. రావు చెప్పింది వినగానే బాల్యంలో మొదలైన మా స్నేహం మళ్ళీ కొనసాగ బోతున్నందుకు ఆనంద మన్పించింది.

* * * *

*టైముకి వెయ్యకపోతే క్వార్టరు*
*చూపిస్తుంది రెడ్డుమార్కు – మీటరు*
*యిస్తాడు టిక్కెట్టు ఆఫీసరు*
*ఆ పైన*
*యిస్తుంది యింటావిడి మతిమరుపు పై లెక్చరు.*

–శశి

## Vanguri Foundation of America, Inc.

The foundation is incorporated in the State of Texas in August, 1994 as a non-profit tax-exempt organization in accordance with IRS Tax codes. One of its specific goals is to promote Telugu language in North America. As you know, since the sixties, talented Telugu authors have produced an impressive amount of superior quality literary work in Telugu poetry, drama, novels, and stories in North America. Our objective is to encourage such creative talent by publishing their works.

Dr. Pemmaraju Venugopala Rao, Atlanta, Ga, a pioneer in the development of Telugu literature in North America, is the Chief Editor of all the publcations of this foundation. As of July 1996, the Foundation has published five books in Telugu and one in English.

1995

Amerika Telugu Kathanika-Volume One
Amerika Telugu Kathanika-Volume Two

1996

Madana Sundari ( A dance drama)
by Manchiraju Venkata Rao
Amerika Telugu Kathanika- Volume Three
Malakonda Mata Manchi Mata (Collection of poems) by Undelu Mala Konda Reddy
Meandering Mind (Collection of poems in English)
by A.V.Rao

The foundation also conducted the first of its annual Best Short Story and Poetry competition.

The foundation solicits funds for specific well defined projects, such as a publication of a literary work, or award of a scholar ship or a prize won in a competion etc. The contributors will receive our publications free of cost. The donation requests will be sent whenever such a project is undertaken by the Foundation. You may choose any of the following categories for such a recognition:

| | |
|---|---|
| Grand Benefactors: | $250 or more |
| Benefactors: | $ 100 t0 $199 |
| Patrons: | $50 to $99 |
| Donars: | $ 10 to $49 |

The Vanguri Foundation appreciates the enthusiastic support received from the community and earnestly solicits continued financial contribution and support in the future, All donations are tax deductible. The contributors will receive our publications free of cost. Donations received are used primarily to pay for printing, postage, scholarships and legal and statutory obligations as required by law.

Copies of the above publications can be purchased from
Vanguri Foundation of America, Inc.
P.O.Box 1948, Stafford, TX 77497
Tel :713 493 9054, Fax 713 499 8179
Dr.Vanguri Chitten Raju, President

# ఆంధ్ర నుండి అమెరికాకు లేఖ

## తేనెలాంటి తేటతెలుగులో కుదురుగా పద్యాలు వ్రాయడమెలా?

( దేశభాషలందు తెలుగు లెస్స అన్న శ్రీనాథ, శ్రీకృష్ణదేవరాయలు, ఇటాలియన్ ఆఫ్ ది యీస్ట్ అనిపించుకున్న బ్రౌనుదొర పరంపరలు, సంగీత భాషగా త్యాగయ్య, ముత్తుస్వామి దీక్షితార్ , శ్యామశాస్త్రి, అన్నమాచార్యులు మొదలగు కర్ణాటక సంగీత వాగ్గేయకారులు వాసికెక్కించిన భాష మనది. అతి పురాతన సాంప్రదాయాలతో, నానుడులతో, చక్కనైన నుడికారంతో, గత మూడువేల సంవత్సరాలుగా ఆర్య, గీర్వాణ, పారశీక, మ్లేచ్ఛ దాడులకు తట్టుకొని, వారి వ్యావహారిక పదజాలాన్ని జీర్ణించుకుని, పరిణతిచెంది ప్రపంచభాషలలో ఒక సమున్నత స్థాయిని అధిరోహించిన భాష మనది. అయితే నవీనకాలంలో, "సిసలైన తెలుగు వారి" దాడినుండి తనకుతాను రక్షించుకోలేకపోతున్నది. పరదేశ, పరభాష అనుకరణలో సిద్ధహస్తులైన వీరు తెలుగు భాష ఉనికిని సడలించే వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. భాషను, జాతిని, సంస్కృతిని మరచిపోతే మనిషికి నిర్వచనం ఏముంది?

కొందరు తెలుగులో మాట్లాడుతూంటే మరిమరీ వినాలనిపిస్తుంది. వారి పదాల ఎంపిక, పొందిక, గమనం సముచితంగా ఉంటాయి. ప్రయత్నిస్తే అందరికీ అలవడుతుంది. ఎన్నో సంవత్సరాలక్రింద విన్నపాటలు, పద్యాలు ఎన్నటికీ మరువలేము. ఎందుకంటే వాటికొక గతి, రీతి, నీతి ఉన్నాయి గనుక ! రెండు దశాబ్దాలుగా ఎన్నో సాంఘిక, సాంస్కృతిక, సారస్వత కార్యక్రమములను బహుజన ప్రీతిపాత్రంగా నిర్వహిస్తున్న వారు చికాగో వాస్తవ్యులు శ్రీ శొంఠి శ్రీరామ్, శ్రీమతి శొంఠి శారాదాపూర్ణ దంపతులు. వారికి విశాఖపట్టణంలో ''ప్రసన్నభారతి" అనే ఉత్తమ సాహిత్య సాంస్కృతిక త్రైమాసిక పత్రిక ప్రచురణకర్త మాననీయ కవిశేఖర కొండేపూడి సుబ్బారావుగారు వ్రాసిన లేఖలలో శ్రీమతి శారదాపూర్ణగారడిగిన పద్యములు వ్రాయడమెలాగ అనే ప్రశ్నకు సమాధానాలను ఇందులో ప్రచురిస్తున్నాము. శ్రీ సుబ్బారావుగారు అత్యంత సులభశైలిలో పద్యలేఖనము గురించి వివరించారు. నెలకొక ఉత్తరం, అందులోని పాఠం ప్రచురిస్తాము. తెలుగుజ్యోతి పాఠకులకు ఈ కానుకనందజేసిన శొంఠి దంపతులకు, శ్రీ కొండేపూడి సుబ్బారావుగారికి మీ అందరి తరఫున కృతజ్ఞతలనందజేస్తున్నాను. మీ సలహాలను, అభిప్రాయాలనందిస్తారుగా.............. కి.ర.)

### మూడవ ఉత్తరం (పాఠం)

చి॥సౌ॥ శారదాపూర్ణిమకు శుభాశీస్సులతో-క్రిందటి రెండు ఉత్తరములలోను తేటగీతి పద్యలక్షణము, యతిలక్షణము నియమములు వ్రాసినాను. ఉదాహరణలు కూడ చూపినాను-పద్యమును ముందు లక్షణయుక్తంగా వ్రాస్తే తరువాత భావము, పదప్రయోగము చూచుకోవచ్చు- ఈ అంశము ఎక్కువగా ప్రతిదినమూ ఏభాగవతములోనివో పద్యాలు చదవడము వలన వస్తుంది.

1. తేటగీత పద్యమ్ములు తేలికైన
   శబ్దములకూర్చి పంపుడు సత్వరమ్మె
   వాని నే దిద్ది వెనుకకు పంపగలను
   వలదు సంశయమ్మిక తప్పు వచ్చుననుచు-
2. చదువగావలె మంచి పుస్తకములోని
   పద్యములు కొన్నియైనను ప్రతిదినము
   పద్య పఠనమ్మువలన అభ్యాసమగును
   పద్య లక్షణమును మంచి పలుకుబడియు-
3. ఎవరికైనను సరె రమణీయమైన
   పద్యరచనము మొదటనె పట్టుబడదు
   తప్పులని భయపడక పద్యములవ్రాయు
   చుండుటయె కవిత్వమ్ము నేర్చుకొనుదారి-

చూశారా ఇప్పటికిప్పుడు తేలికైన మాటలతో పద్యాలు వ్రాసుకున్నాను. తాత్కాలికంగా అప్పటికప్పుడున్న భావాలను పద్యరూపంలో పెట్టండి-గణాలు తెలుసుగదా-య,మ,లవద్ద అదే స్వరములో అక్షరాలు వాడితే సరిపోతుంది.

2. తేటగీతి అయినతర్వాత రెండవ ఛందస్సు సీసపద్యం తెలుసుకుందాం-

చాలా తేలిక

(a) ఇంద్రగ । ణములారు । ఇనగణ । మ్ములురెండు ।
పాదపా । దమ్మున । ప్రఙగు । చుండు

ఇలా నాలుగు పాదాలువ్రాసి ఒక తేటగీతి కలపాలి. సీసపద్యం పూర్తి అవతుంది. 6 ఇంద్రగణాలు 2 సూర్యగణాలు ప్రతిపాదంలోనూ ఉంటాయి.

**యతిస్థానం:** మొదటిగణము మొదటి అక్షరములో మూడవగణము మొదటిఅక్షరం 5వ గణము. మొదటి అక్షరములో ఏడవగణాద్యక్షరము యతి-పాదానికి రెండుయతులు-మొదటి యతి వేరు అక్షరములలోనూ, రెండవయతి వేరు అక్షరములలో ఉండవచ్చును-స్వరమైత్రి దేనికదే పాటింపవచ్చును-

ఇంద్రగణాలు తెలుసుగదా. నల,నగ,సల,భ,ర,త గణాలు.

| | | |
|---|---|---|
| నల | IIII | I-లఘువు |
| నగ | IIIU | U గురువు |
| సల | IIUI | |
| భ | UII | |
| ర | UIU | |
| త | UUI | |

సూర్యగణాలు న గణము III, గల గణము UI

(b) పై పాదాన్నే పై లక్షణముతో పరిశీలిద్దాము.

1. భ 2. సల 3. నల 4. సల
ఇంద్రగ । ణములారు । ఇనగణ । మ్ములురెండు ।
5. ర 6. భ 7. న 8. గల
పాదపా । దమ్మున । ప్రఙగు । చుండు.

గణాలు 8 గుర్తించాము–

మొదటియతి: ఇ – ఇ; రెండవయతి: పా – ప

(C) ఇంకొక ఉదాహరణ చూద్దాము

1. త 2. సల 3. త 4. సల

మందార । మకరంద । మాధుర్య । మునదేలు ।

5. సల 6. ర 7. న 8. న

మధుపమ్ము । వోవునే । మదన । ములకు

ఇక్కడ రెండుయతులు ఒకటే అక్షరంలో వచ్చాయి. చూశారా ఎంత సులభంగా ఉందో సీస పద్యము.

ఒక సీసపద్యాన్ని వ్రాసుకుని చూద్దాము–

| | | ∪ ∪ | | | | | ∪ | | ∪ |
సీ॥ అమెరికా । వాసము । అతిసుఖ । మ్ముగనుండు
| | | ∪ ∪ | | ∪ | | | |
సొగసుగా । నుండును । చూచుటకును
∪ | | ∪ | | ∪ | | ∪ | |
ఎత్తైన । మేడలు । ఇంపైన । రంగులు ।
| | ∪ | | | ∪ | ∪ | ∪ |
పరిశుభ్ర । ముగనుండు । బాట । లెల్ల
∪ | | | | ∪ | | | | | ∪ | |
అందరి । కినిగూడ । అరుగుట । తొందర ।
∪ | ∪ ∪ ∪ | | | | ∪ |
కారులో । నే వెళ్ళ । గలరు । వేగ
కారులే । నిజనులు । కన బడ । రచ్చులు
కారుము । ఖ్యము సర్వ । కార్య । ములకు

తే॥గీ॥ భరత । భూమికి । అమెరికా । ప్రాంత । ములకు
మధ్య । దూరము । వేలాది । మైళ్ళు । గలదు
అయిన । గూడను । ఒకదిన । మందే । మనము
ఏగ । వచ్చు వి । మానము । లెక్కి । అటకు

సీసపద్యము పూర్తి అయింది పైవిధంగా. గణవిభాగము వద్ద గీతలు గీశాము– యతిస్థానములక్రింద–గుర్తు పెట్టాము–ఏయే గణాలు వాడామో యతిమైత్రి ఏయే అక్షరాలకు కుదిరిందో పరీక్షించండి–

సీ॥ ఇప్పుడె । వ్రాసిన । ఈ యుత్త । రమునేను
పోస్టుచే । యుకొరకు । పోవు । చుంటి
బాటలో । పొడుగున । బస్సులు । కారులు
ఆటంక । మటు, దారి । కడ్డు । నిలిచె
ఎట్టులో । మెల్లగ । యేగ జా । చితిగాని
ఆలస్య । మైనది । అంత । లోనె
పోస్టు పె । ట్టెకు తాళ । ములు దీసి । వేసిన
జాబులు । గైకొని । చనిరి । వారు

తే॥గీ॥ వేళ । తప్పకుం । డగ తేపు । వేగ । పోయి
ఉత్త । రము పోస్టు । బాక్సులో । ఉంచ । వలయు
అమెరి । కాలోని । వారల । కందు । సరికి
పదియు । పదునైదు । దినములు । పట్ట । వచ్చు.

చూశారా మనము మాట్లాడుకున్నట్లుగనే పద్యము పూర్తిఅయింది– ఈ విధంగానే లక్షణము చూసుకుంటూ వ్రాస్తే మధ్యమధ్యలో మంచి పద్యాలు వస్తాయి– వచ్చే పాఠంలో ద్విపద, ఆటవెలది పద్యాలు పరిశీలించుదాము–అవిచాల తేలికే–

సీసము, గీత, ఆటవెలది, ద్విపద, కందపద్యాలు, దేశీయ ఛ్ఛందస్సులు– పెద్ద వృత్తాలు, శార్దూలము, మత్తేభము మొదలైనవి సంస్కృతచ్ఛందస్సులు– వాటి గురించి మరో ఉత్తరంలో.........

✱✱✱✱✱✱✱✱✱✱

`తెలుగు జ్యోతి' సంపాదకులకు:

పద్యాలు వ్రాసే పద్ధతి గురించి క్రిందటినెల ప్రచురితమైన వ్యాసము ("ఆంధ్రనుండి అమెరికాకు లేఖ") పై అభిప్రాయాలు తెలుపమన్నారు. "అంతా కవులము కామా? అంతింతో కందపద్యమల్లగలేమా?" అనుకోవడం సహజం కానీ.......

*పూర్వకవితలు చదువనేర్వక*
*భాష, వ్యాకరణమ్ము తెలియక*
*ఛందోబద్ధపు కవనమల్లుట*
*సాహసము కాదా?*

*యతిప్రాసలు లెక్క పెడుతూ*
*గణములను కిట్టించుకుంటూ*
*పద్యమెట్లో అల్లినా అది*
*హృద్యమెట్లగునో?*

*ఆటవెలదులు తేలికందురు;*
*ఆటవెలదే లొంగకుంటే (!)*
*లొంగునా మత్తేభ శార్దూ*
*లమ్ము లెపుడైనా?*

*"ఛందోబందోబస్తు" సడలీ,*
*వ్యాకరణ శృంఖలము వీడీ,*
*స్వేచ్ఛగా ముత్యాలసరములు*
*చెప్పితేనేమీ?*

*మంచి భావము, మంచిభాషా*
*సంవిధానము కల్గ గేయము*
*సద్యఃస్ఫూర్తిని చెప్పగల్గిన*
*పద్యమవసరమా?*

*అప్పారాయడు [1], సుబ్బారాయడు [2]*
*ఆధునిక యుగకర్త శ్రీశ్రీ*
*ఎన్నడో మార్గమును చూపగ*
*ఏల తిర్యగ్ గమనము?*

– డా॥ జి.వి.ఆర్.కె. శర్మ
Boston, MA

---

*1. గురజాడ, 2. రాయప్రోలు*

*With Best Compliments from* **THOGA VISWAM** 24

# Viswam Financial Services

Financial Strategies for the 90's

✦ **Business** ✦ **Executive**
✦ **Professional** ✦ **Personal**

**Compensation**
**Benefit**
**Investment**
**College Funding**
**Pre-Retirement**
**Estate**
**Planning**

## VISWAM FINANCIAL SERVICES

25 Mechanic St.
Red Bank, NJ 07701
☎ (908) 530-9312

826 Inman Ave.
Edison, NJ 08820,
☎ (908) 396-4860

Our *Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality PROFESSIONAL, FINANCIAL, INVESTMENT AND INSURANCE SERVICES.

We are associated with the NORTHWESTERN MUTUAL LIFE and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

### INSURANCE PRODUCTS

- Life Insurance
- Insured Savings Plan
- Disability Income Plan
- Children's Education Plan
- Health Insurance Plan
- Visitors' Medical Insurance

### RETIREMENT PLANS

- IRA and Keogh Plans
- Pension Plan
- Profit Sharing Plan
- 401(k) Plan
- Funding Options - Securities and CDs

### INVESTMENT PRODUCTS

- Stocks, Bonds, Mutual Funds
- C.Ds, Money Market Funds, Zero Coupon Bonds

### ANNUITIES

- Fixed & Variable

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

# చిత్ర (వధ) కథ

- శశి, Fairlawn, NJ

ఆదివారం మధ్యాహ్నం రెండుగంటలు, లంచ్‌చేసి, అంతా సర్దుకునివచ్చి టి.వి. ముందు కూర్చున్నారు కృష్ణమూర్తి యింటిసభ్యులంతా. కూతుర్లిద్దరినీ మధ్యలో కూర్చోబెట్టుకుని తెలుగు సినిమా స్టార్టు చేశాడు కృష్ణమూర్తి.

కృష్ణమూర్తియింట్లో ఈమధ్యనే ఒక రిజల్యూషన్ తీసుకున్నారు. ఇకనుండి ప్రతి ఆదివారం యింట్లోని సభ్యులంతా కలసి ఒక తెలుగు మూవీ చూడాలని. వారింట్లో అప్పుడప్పుడు యిటువంటి రిజల్యూషన్సు మామూలే. అందరూ కలసి కూర్చుని వీకెండు ఒకగంట చదివి, చదివినది చర్చించుకోవటం, వీక్‌లో ఒకరోజు అందరూ హౌస్‌వర్కు చేయటం, పిల్లలతోకలసి ఔటింగుకు వెళ్ళటంలాంటి రిజల్యూషన్సు చేసుకుంటారు. అది సజెస్టుచేసేది పిల్లలు కావచ్చు, పెద్దలు కావచ్చు. అందరూ యితరుల కోరికను మన్నించి అదిఫాలో అవుతారు మళ్ళీ యింకో ఛేంజ్‌కావాలి అనుకునేంతవరకూ లేదా అనుకున్న ప్రాజెక్టు పూర్తి అయేవరకూ.

ఒకవిధంగా కృష్ణమూర్తిది ఆదర్శకుటుంబమని చెప్పవచ్చు. ఇంట్లో ఒకరంటే ఒకరికి, ఒకరిమాటంటే యింకొకరికి విలువ, గౌరవం ఉన్నాయి. పిల్లలిద్దరూ టీనేజర్సు. అయినా మాకు మీ పార్టీలు బోరుకొడతాయి రాము అనరు. అక్కడకు వెళ్ళిన తరువాత వాళ్ళ ఏజ్‌వాళ్ళు లేకపోయినా బోరుకొడుతుంది అనకుండా "ఆంటీ నేను స్నాక్స్ సర్వ్‌చేయనా? టేబిల్ సెట్‌చేయనా" అంటూ తిరగటం, లేదా ఎవరైనా చిన్నపిల్లలుంటే వాళ్ళను పెట్టుకుని ఆడించటంలాంటివి చేస్తుంటారు. ఫ్రెండ్సందరూ మీ పిల్లలకు మంచీ, మర్యాదా, మన్నన ఉన్నాయంటూఉంటారు. కల్చరల్ ప్రోగ్రామ్సుకు కూడా తరచూ అటెండ్ అవుతూవుంటారు. అక్కడ బ్యానర్స్ సెట్ చేయటం, వడ్డనలు చేయటంలాంటి వాటిలో సాయం చేస్తూవుంటారు. దానాదీనా కృష్ణమూర్తి పిల్లలు అమెరికాలోఉన్నా, ఒక్క స్కూలుకి వెళ్ళినపుడుతప్ప, చాలామటుకు పదహారణాల ( అవి ఇప్పుడు లేవుకదా అందుకని అలాంటి ఆడపిల్లలు అక్కడకూడా లేరనుకుంటాను.) ఆంధ్రా ఆడపిల్లల్లా ఉంటారు.

కానీ ఇప్పుడు సమస్యంతా కృష్ణమూర్తికే వచ్చింది. ఈమధ్య చిన్నకూతురు మీరా "ఫామిలీ ట్రీ" చేయాలంటూ తీసుకువచ్చింది. మీ గ్రేట్ గ్రేట్ గ్రాండ్ పేరెంట్స్ ఎవరు? వాళ్ళ గ్రాండ్ పేరెంట్స్ ఎవరు? మన కల్చర్ ఏమిటి? ట్రెడిషనల్ వేల్యూస్ ఏమిటి? అని అడిగింది. నిజానికి కృష్ణమూర్తి, విజయ దేనికీ సరైన సమాధానం చెప్పలేకపోయారు. వాళ్ళకే సిగ్గనిపించింది. అవును, అసలు మన ట్రెడిషన్ ఏమిటి అనుకున్నారు? గురువును పూజించుము, పెద్దలను గౌరవించుము అంటూ చెప్పారు. కానీ తరువాతవాళ్ళకే అనుమానం వచ్చింది. ఇవినీతివాక్యాలు. కానీ సంప్రదాయాలు ఎలా అవుతాయి అని. అదీకాక ఈమధ్య వాళ్ళ ఫేమిలీఫ్రెండ్స్‌లో కొందరిపిల్లలు కులాంతర, మతాంతర వివాహాలేకాక జాతీయేతర వివాహాలు కూడా చేసుకున్నారు. అదిచూచి అతనికికూడ అనుమానం వచ్చింది. తనకూతుర్లు కూడా ఏ అంతర్జాతీయ వివాహంలాంటి దానికైనా పాల్పడతారేమోనని.

అందుకని వాళ్ళు ఒక నిర్ణయానికి వచ్చారు. ఇక్కడ పిల్లలకు రీడింగ్ అలవాటు చేయటానికి "డియర్" ( డ్రాప్ ఎవ్విరీథింగ్ అండ్ రీడ్ ) అని ఉంటుంది. చిన్నప్పుడు వీళ్ళిద్దరూ ఇది స్టడిటైమ్ 15 నిముషాలు రీడ్ చేయమన్నారు అని స్టోరీబుక్స్ పట్టుకుని కూర్చునేవాళ్ళు. మొదట్లో కృష్ణమూర్తి ఇదేమిటి అనుకున్నాడు కానీ తరువాత వాళ్ళు దాన్ని అర్థం చేసుకున్నది విశ్లేషించి తిరిగి వ్రాయటం, దానిగురించి వాళ్ళ అభిప్రాయాలు వ్యక్తం చేయమనటం చూచి అనుకున్నాడు- అక్కడ ఇంట్రెస్టు క్రియేట్‌చేయటం ముఖ్యంకాని అది కథలపుస్తకమా, పాఠ్యపుస్తకమా అన్నది ముఖ్యంకాదని. అతనికి తన చిన్నతనం గుర్తుకువచ్చేది. చిన్నప్పుడు చందమామ, బాలమిత్రలాంటి పుస్తకాలు చేతిలో చూస్తేచాలు తిట్టేవాళ్ళు పాఠ్యపుస్తకాలు చదవకుండా ఆ పుస్తకాలేమిటని.

కృష్ణమూర్తికూడా అదే పంథాలో నడిచి, తెలుగుసినిమాలు చూపించేసి మనకల్చరు, సంప్రదాయాలు వాళ్ళలో నూరిపోద్దామనుకున్నాడు. కష్టపడి 35మైళ్ళు డ్రైవుచేసుకుని వెళ్ళి లేటెస్టుమూవీస్ మూడునాలుగు ఇమ్మన్నాడు. దానిఫలితమే ఈ మాట్నీ షో.

అతను ఆలోచనల్లో ఉండగానే కొంతసినిమా నడిచింది. ఎందుకో అర్థంగాకుండా మూవీ స్టార్టుకావటమే గ్యాంగ్‌వార్ లాంటి దానితో స్టార్టు అయింది. అలా పదిహేను, ఇరవై నిముషాలు గడిచిపోయాయి. ఆ తరువాత కథకు కనెక్షన్ ఏమిటో తెలియని పాత్రలలో మరికొంత నడిచింది. ఇంతలో హీరోయిన్ హీరోనిచూసింది. లవ్ ఎట్ ఫస్ట్ సైట్ కామోసు, ఆమె ఊహల్లోకి జారిపోయింది. బికినీ లాంటి కోయడ్రెస్ వేసుకొని "కొంగే జారి పోతుంటే" అని పాట మొదలుపెట్టింది. ఇదేమిటి ఈ అమ్మాయి చీర కట్టుకోకుండా కొంగు జారిపోతుంది అని పాడుతుంది అనుకుంది విజయ. అంతలో చిన్నకూతురు మీరా అడగనే అడిగింది "అమ్మా కొంగు అంటే ఏమిటి" అని. రేఖ గుడ్లురుముతూ చూసింది చెల్లివైపు. విజయకు కూతురిమాటల్లో అంతరార్థం తెలిసి నవ్వి ఊరుకుంది. "ఆ, అదిగోనండోయ్! రెండోచరణంలో చీర కట్టుకుంది" అంది విజయ. కానీ ఆ అమ్మాయి పైటకొంగును ఎక్కడా భుజంమీద నిలవనీయటంలేదు. తనే తీసేసి జండాలా అలా ఎగరేస్తూనే ఉంది. ఏం పిక్చరైజేషనో ఏమిటో పాటకు, యాక్షనుకు అస్సలు సంబంధం లేకుండా ఉంది అనుకున్నాడు కృష్ణమూర్తి. మొత్తానికి రెండుగంటల "చిత్రవధ" ననుభవించి పిక్చరు పూర్తిచేశారు. తరువాత అందులో డిస్కస్ చేయవలసింది ఏమీ కనిపించలేదు. ఎవరికివారు క్వయట్‌గా డిస్పర్స్ అయిపోయారు. మిగిలిన మూవీస్ చూస్తే అవీ అలాగే ఉన్నాయి.

మూవీస్ రిటర్న్‌చేస్తూ అడిగాడు కృష్ణమూర్తి ఈసారి "మంచి ఫామిలీ సెంటిమెంట్సు మన సొసైటీని డెపిక్టు చేస్తున్న సినిమాలు ఏమయినా ఉంటే ఇమ్మని. మొదటి సినిమాలో అన్నదమ్ముల సంసారాలమధ్య గొడవలు. ఒక్కళ్ళ పిల్లల్ని ఒకళ్ళు నరుక్కోవటాలు, చంపుకోవటమూనూ. మొత్తం చిత్రమంతా రక్తపాతమే. ఇంకో సినిమాలో డబ్బుకోసం తల్లిని, తండ్రిని చిత్రహింసలు పెట్టడం లేదా తండ్రి బ్రతికి ఉండగానే తల్లిని విధవనుచేసి ఇన్సూరెన్సు, పెన్షన్ కోసం కొట్టుకోవటం, మరొకసినిమాలో బావామరుదుల పోట్లాటల్లో అన్నాచెల్లెళ్ళ ఎడబాటు. ఇక ఎవార్డు విన్నింగ్ సినిమా చాలా నేచురల్‌గా ఉంది అని పేరువచ్చిన సినిమాలో దేశం మొత్తంమీద ఉన్న సమస్యలన్నీ ఒకే కుటుంబానికి హృదయవిదారకంగా సృష్టించాడు దర్శకుడు. ఈకాలంలో ఒక గుమాస్తాకు ఎనిమిదిమంది పిల్లలు. తినటానికితిండి, ఒంటిమీదబట్టలు లేని స్థితిలో తల్లికి గుండెకు ఆపరేషను, భార్యకు జబ్బురావటం, చెల్లి లక్షలు కట్నంఅడిగే కుర్రవాణ్ణి ప్రేమించి, పెళ్ళికాకపోతే పరువుపోయే స్థితి వచ్చిందనిచెప్పటం, చివరికి బాధలకు తట్టుకోలేక మొత్తం అందరూ విషంతీసుకుని చనిపోదామనే నిర్ణయానికి రావటం. ఆ కష్టాలుచూచి మెంటల్ టార్చర్‌లా అనిపించింది. అదీకాక చూస్తున్న సినిమాల్లో సగానికిపైగా సినిమాలలో హీరోకి ఇద్దరుభార్యలు. ఇంకా టాప్‌హీరో అయితే ముగ్గురు హీరోయిన్లు. తన పెద్దకూతురు రేఖ అడిగింది కూడా "ఈజ్ బిగమీ లీగల్ ఇన్ ఇండియా" అని.

ఇక మూడవ తరహా సినిమాల్లో గుండాయిజంతో కూడిన రాజకీయాలు,

(ముగింపు 27 వ పేజీలో)

# DAMA VENKAIAH ASSOCIATES



TAXES, INSURANCE & PENSION SERVICES
(T.I.P.S)
EXPERTISE ON ESTATE TAXES

140-14 Laburnum Avenue
Flushing, NY 11355

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384

Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations


# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | 1 |
| **1943** | **Northwestern Mutual** | 1 |
| **1944** | **Northwestern Mutual** | 1 |
| **1945** | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | 1 |
| **1963** | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | 1 |
| **1971** | **Northwestern Mutual** | 1 |
| **1972** | **Northwestern Mutual** | 1 |
| **1973** | **Northwestern Mutual** | 1 |
| **1974** | **Northwestern Mutual** | 1 |
| **1975** | **Northwestern Mutual** | 1 |
| **1976** | **Northwestern Mutual** | 1 |
| **1977** | **Northwestern Mutual** | 1 |
| **1978** | **Northwestern Mutual** | 1 |
| **1979** | **Northwestern Mutual** | 1 |
| **1980** | **Northwestern Mutual** | 1 |
| **1981** | **Northwestern Mutual** | 1 |
| **1982** | **Northwestern Mutual** | 1 |
| **1983** | **Northwestern Mutual** | 1 |
| **1984** | **Northwestern Mutual** | 1 |
| **1985** | **Northwestern Mutual** | 1 |
| **1986** | **Northwestern Mutual** | 1 |
| **1987** | **Northwestern Mutual** | 1 |
| **1988** | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

# మంత్రపు మామిడి చెట్టు

వేమూరి వేంకటేశ్వరరావు

అనగా అనగా, ఒక ఊరు బయట ఒక పూరి గుడిసెలో ఒక ముసలమ్మ ఉండేది. మనిషి ఎప్పుడూ ధుమ ధుమ లాడుతూ, దుఃఖ పడుతూ, ఉండేది. అందుకనే ఆమెకు దుఃఖమ్మ అన్న పేరు వచ్చిందని ఆ ఊళ్లో ఒక పుకారు ఉంది. దుఃఖమ్మ మంత్రకత్తె అనీ, అందుకనే ఆమెని ఊరి బయటకు ప్రజలు తరిమేసేరని మరొక వదంతి ఉంది. ఇందు మూలంగా దుఃఖమ్మకి మంత్రాల ముసలమ్మ అని మరో పేరుంది.

మంత్రాల ముసలమ్మ గుడిసె వాకట్లో ఒక గున్న మామిడి చెట్టు ఉంది. అదేమి ఆశ్చర్యమో కాని, ఆ చెట్టు ఏడాది పొడుగునా కాయలు కాసేది. ముసలమ్మ మంత్ర మహిమ వల్లనే మామిడి చెట్టు ఏడాది పొడుగునా కాయలు కాస్తున్నాదని అంతా అనుకునే వారు.

ఆ గున్న మామిడి చెట్టు నుండి వేలాడుతూన్న మామిడి కాయలని చూసుకుని ముసలమ్మ మురిసి పోతూ ఉండేది. మన ముసలమ్మవే కాదు, ఆ ఊళ్లో ఉన్న కుర్రకారు కళ్లన్నీ ఎప్పుడూ ఆ కాయల మీదే ఉండేవి. కను మరుగయితే చాలు, కుర్రాళ్లు చెట్టెక్కి కాయలు కోసేసుకుని పరుగెత్తుకుని పారిపోయేవారు. కుర్రాళ్లు కాకపోతే కాకులు. అప్పుడప్పుడు లోకులు కాకుల కంటె అన్యాయంగా తయారయి కాయలు కోసేసే వారు. వచ్చే పోయే దొంగలని కాయలేక విసిగి వేసారి పోయింది, దఃఖమ్మ.

ఇలా ఉండగా ఒక రోజున ఒక సిద్ధుడు వచ్చి ముసలమ్మ తలుపు తట్టేడు. తలుపు తెరచిన ముసలమ్మకి మనిషి కనిపించ లేదు కానీ, కాళ్ల వరకూ పెరిగిన గెడ్డం, చంకలో దండం, చేతిలో కమండలం కనిపించేయి. ``అమ్మా, ఆకలి. ఈ సన్యాసికి పట్టెడు అన్నం పెట్టి పుణ్యం కట్టుకో తల్లీ'' అన్న మాటలు వినిపించేయి. పిల్లికి బిచ్చం పెట్టని దుఃఖమ్మ మనస్సులో ఒక ఊహ మెరిసింది. ఆ సిద్ధుడికి తనకున్న దాంట్లోనే కొంత పెట్టింది. సంతోష పెట్టింది.

కడుపు నిండిన సిద్ధుడు సంతృప్తితో 'బ్రేవ్' మని త్రేన్చేడు. ఏదయినా వరం కోరుకోమని ముసలమ్మతో చెప్పేడు.

ముసలమ్మ పన్నిన పన్నాగం ఫలించింది. ఆడబోయిన తీర్థం ఎదురవుతూ ఉంటే ఇంకా ఆలస్యం ఎందుకని, ``స్వామీ, నేను తప్ప నా మామిడి చెట్టు కాయలని ఎవరేనా ముట్టుకుంటే వాళ్లంతా ఆ చెట్టుకే అలా అంటి పెట్టుకుని ఉండిపోవాలి. నేను మంత్రం వేసి విడిపించే వరకు పట్టు విడకూడదు. ఇదే నా చిన్ని కోరిక.''

సిద్ధుడు 'సరే' అని చెప్పి ఆ గున్న మామిడి చెట్టు మీద మంత్రించిన విభూతి జల్లి వెళ్లిపోయాడు.

మరునాడు దుఃఖమ్మ ఊళ్లో పనులు చూసుకొని ఇంటికి వచ్చేసరికల్లా చెట్టు కొమ్మలని అంటిపెట్టుకుని ముగ్గురు కొంటె కుర్రాళ్లు వేలాడుతూ కనిపించేరు. ముసలమ్మ కనబడగానే వలవలా ఏడిచేరు. చెట్టు పట్టు నుండి విడిపించమని ప్రాధేయ పడ్డారు.

ముసలమ్మ కుర్రాళ్లని చూసి కూడా చూడనట్టు నటించి, చెట్టు కొమ్మని వేలాడుతూన్న ఒక కాయని కోసి, ఆ కాయని కుర్రాళ్లకి ఎదురుగానే కత్తిపీటతో ముక్కలుగా కోసి, ఆ ముక్కలని ఉప్పు, కారంలో ఊర వేసింది.

``మళ్లా చెట్టు మీద చెయ్యి వేస్తే కత్తిపీటతో ముక్కు, చెవులూ పరపరా కోసి ఆవకాయ పెడతాను. మారు మాట్లాడితే మిగిలిన ముక్కలని కాకులకీ, గద్దలకీ ఎగరేస్తాను. ఈ మాటుకి పోనీ కదా అని ఒదిలేస్తున్నాను'' అని బెదిరించి దుఃఖమ్మ కుర్రాళ్లని ఒదిలి పెట్టింది.

మర్నాడు తెల్లారే సరికి కొమ్మ కొమ్మనీ కుర్రాళ్లు వేలాడుతున్నారు. మరీ ఎత్తుగా ఉన్న కొమ్మని అంటి పెట్టుకుని కాకులు, పిచుకలు గోల పెడుతున్నాయి. చంకలోని గొడుగుతో కొమ్మని ఒంచి, కాయని కొయ్యడానకి ప్రయత్నం చేసిన లబోడాశంకం కూడా గొడుగు కర్రతో సహా చెట్టునుండి వేలాడుతున్నాడు. చింత జిగురేసి అంటించినట్లు అందరూ చెట్టుకి అంటుకు పోయారు.

దుఃఖమ్మకి ఒళ్లు మండింది. దుఃఖం వచ్చింది. మంత్రం నేర్చుకున్నంత మాత్రాన సరిపోయిందా. దానిని వాడ గలిగే తెలివి కూడా ఉండాలి. ఇలా ఎంత సేపని కుర్రాళ్లని బంధిస్తుంది? మరో మార్గం లేక చెట్టుని అంటి పెట్టుకుని ఉన్న పరివారాన్నంతా విడిపించింది. అవకాశం రాకపోతుందా అనుకుంది.

కొన్ని రోజులు గడచిన తర్వాత అనుకున్న అవకాశం రానే వచ్చింది. ఒక రోజున దుఃఖమ్మ ఆవకాయ కలుపుకుని అన్నం తింటూ ఉంటే ఎవరో వచ్చి తలుపు తట్టేరు. ఎంగిలి చేత్తోటే వెళ్లి తలుపు తెరచిన దుఃఖమ్మ నిర్ఘాంత పోయింది. ఎదురుగా వచ్చి నిలబడ్డది యమభటుడు!

`దుఃఖమ్మా, నీ కాలం నిండింది. ఇక వెళదాం పద'' అన్నాడు యమభటుడు.

`అప్పుడేనా?'' అనుకుంది దుఃఖమ్మ. యమభటుడుతో వాదించి ప్రయోజనం లేదని దుఃఖమ్మకి తెలుసు. అందుకని,

``వచ్చావా, నాయన్నాయనే! చూడు బాబూ, నా చెట్టుని కాసిన కాయలతో పెట్టిన ఆవకాయ ఎలా ఘుమఘుమ లాడిపోతోందో, చూడు. ఈ అంట్ల చేత్తో వస్తే ఏమి బాగుంటుంది? నువ్వే చెప్పు. ఈ చేతులు కడుక్కుని, ఆ ఆవకాయ జాడీని చంకనెట్టుకుని చక్కా వస్తాను. ఈ లోగా నువ్వు ఆ చెట్టుని కాసిన పండొకటి కోసుకుని తింటూ ఉండు బాబూ, ఇప్పుడే వస్తాను,'' అని చెప్పింది దుఃఖమ్మ.

పోనీలే, అందాకా ఒక మామిడి పండు కోసుకుని తిన్నంత మాత్రాన ఒరిగి పోయే నష్టం ఏముంటుందిలే అని నచ్చ చెప్పుకుని, దోరగా పండిన కాయని ఎంచుకుని చెట్టు కొమ్మని ఒంచి కోయబోయాడు. ఇంకేముంది. యమభటుడు కాస్తా చెట్టు కొమ్మకి అంటుకుపోయి వేలాడడం మొదలు పెట్టేడు. ఈ వ్యవహారం అంతా కిటికి తలుపు చాటు నుండి చూసి, ``దొంగనాయాలకి తగిన శాస్తి జరిగింది'' అని ముసలమ్మ సంతోషించింది.

ఈ పరిస్థితి అక్కడ యమలోకంలో పెద్ద తంటానే తెచ్చి పెట్టింది. తిరిగి రావలసిన భటుడు రాక పోవడంతో యమలోకం అంతా యమాగా తల్లడిల్లి పోతోంది. భటుడు పోతే పోయేడని ఊరుకుందికి వీలా? ఆ భటుడి 'కోటా'కి సరిపడా చావ వలసిన వాళ్లు చావకుండా భూమిమీద ఉండి పోయారు. దీని పర్యవసానంగా పుట్టవలసిన వాళ్లు వేళకి పుట్టకుండా సృష్టి ఆగి పోయింది. ఇంకా ఆలశ్యం చేస్తే పరిస్థితి విషమిస్తుందని యమధర్మరాజే స్వయంగా బయలుదేరి వచ్చి ముసలమ్మ తలుపు తట్టేడు.

``రా, నాయనా. వచ్చావా! నీ కోసమే ఎదురు చూస్తున్నాను. ఆ దున్నపోతుని అలా ఆ మామిడి చెట్టుకి కట్టి, ఇంత గడ్డేసి, వచ్చి ఇక్కడ

(ముగింపు 27వ పేజీలో)

# మెఱపులు : సంప్రదాయము

వేమూరి వేంకట రామనాధం, Piscataway, NJ

ఇది పదియేండ్ల క్రింద నైరోబీలోని మాట. మా యింట్లో మిత్రుల కలయిక ముగిసింది. అందఱు ఇళ్ళకు పోబోతున్నారు, బూట్లు తొడుక్కుని. నా భార్య ఒక ముత్తయిదువతో " ఆగండి, బొట్టు పెట్టించుకు పోదురుగాని," అన్నది. తను కుంకుమబరిణె తెచ్చేలోగా ఆమె గబగబా తన బూట్లు ఇప్పి సిద్ధంగా ఉన్నది బొట్టుకోసం. నాకు తళుక్కుమని అనిపించింది: ఇంత "ఫాషనబుల్ గరల్" కపీమని బూటు ఇప్పిండే, బొట్టుకోసమని! ఇండియాలోలాగా, మన పల్లెటూళ్ళలో లాగా, పది ఏళ్ళు కీనియాలో ఉన్నా.

నాలుగేండ్ల క్రింద మఱొక ముచ్చటయిన సన్నివేశం గమనించాను, న్యూయార్కు గుడిలో. ఒక చిన్న పిల్లవాడు-రెండు మూడు ఏళ్ళవాడు- అందఱితోపాటు డాలరునోటు హుండిలో వేస్తున్నాడు. తల్లి వెంటనే అతనిని అదమాయించి, " ఆ చేయికాదు, కుడిచేతితో వెయ్యి" అన్నది.

ఈ కుడికి ఒక విధమైన ప్రాధాన్యం "అనువాయితి" గా వస్తున్నది మనదేశంలో. పెళ్ళి అయిన పిమ్మట క్రొత్తగా, తొలిసారిగా ఇంటిలోకి వచ్చే కోడలును " కుడికాలు పెట్టిరా తల్లీ" అంటారుగదా. అంతకుముందు ఎగురుకుంటూ ఎన్నిసార్లు గడపదాటినా, ఈ క్రొత్తకోడలు హోదాలో కుడికాలితో మొదటి అడుగు వేయవలెనని పెద్దల అభిలాష. ఎడమకన్న కుడి గొప్పదని కాదు, కుడికి ఒక విధమైన సంప్రదాయ సిద్ధమైన ప్రధాన్యం ఉన్నది.

ఇలాంటి సంఘటనలను ఎన్ని అయినా ఉదాహరించవచ్చును. హైదరాబాదులో మా బావమరిది యింటిలో నేను ఉన్నప్పుడు చూచాను: పాలమ్మి తలుపుకొట్టింది, పిల్ల ఒకర్తె తలుపుతీసి గిన్నె బైటకుజూపి, 'త్వరగా పొయ్యి' అన్నది. ఆ పాలమ్మి అన్నది " అమ్మా గడప యివతలకు రండి." నాకీవాక్యం ఎంతో ముచ్చటగా ధ్వనించింది.

వివిధ పరిస్థితులలో, మనవారు ఏదేశంలో ఉన్నా ఇలాంటి "వెనుకటి" ప్రవర్తనలను ఇంకా మఱచిపోలేదు ( కనీసం, పూర్తిగా). న్యూజెర్సీలో మాయింట్లో ఒకనాడు ఒకపిల్ల (అతిథిగా వచ్చినది) బూటులు ధట్టించుతూ ముందుహాలులో పచారులు చేస్తోంది. మా యింటికి వచ్చినవారందఱకు తెలుసు, ఆ హాలుమూల నా భార్య తన చేతితో కట్టిన చిన్న సిమెంటు గుడిలో దేవుడి విగ్రహాలు ఉన్నాయి, అని. నాకోడలు రోజూ అక్కడకూర్చుని పూజచేస్తుంది. వెంటనే తలవని తలంపుగా అన్నరీతిలో మా కోడలు అన్నది," అటు దేవుడున్నాడు-" అటు బూటులతో వెళ్ళటం మనకు సొగసని ప్రాత తలంపుగదా. నిజానికి దేవుడు ఎటులేడు? నేను "కాదంబిని" లో వ్రాసిన కందమొకటి వినండి:

" అట గోడకు కల దీశ్వరు
పటమని, నీ శిరము నటుగ, పాదములిటుగా
ఘటియించి పవ్వళించెద
విటలేడో పటములేని యీశుడు, రామా."

పద్యంలో తార్కికంగా అలా అన్నానేకాని, మాకోడలు మనసులోని భావానికి నా మనసులోని భావానికి తేడాలేదు. అంతేకాదు. చాలమంది యిలాగే భావిస్తారు. ఇదీ ఒక సంప్రదాయ-ఉదాహరణమే.

మొన్నమొన్న నా జన్మదినము పేరిట వేడుక సలిపిన మిత్రులకు ఇది గుర్తు ఉండి యుండవచ్చు. నేను సభాస్థలానికి రాగానే వేదపారాయణ మొదలయింది. మా అమ్మాయి పళ్ళెము, కలశము, కొబ్బరికాయ పట్టుకొని ఎదురయింది. వెంటనే నామొగంవంకచూచి యింత కుంకుమ అద్దింది. సూటుమీద కుంకుమ నేను ధరించిన కొద్ది సమయాలలో అది ఒకటి.

ఆ సల్లాపాలలోనే ఒక ఘట్టంలో నాయెడ తమకుగల గౌరవం చూపించదలచిన సుమతులైన స్త్రీలు కొందఱు నాకు సాష్టాంగం చేశారు. (దణ్ణం పెడితే సరిపోయేదిగా.) ఇది మన ప్రాతపద్ధతి. (వారి భర్తలు చేయలేదు లెండి, సూటు నలగకుండా ప్రక్కనే నిలిచి ఉన్నారు.)

మఱొక్క ఉదాహరణ. ఎవరికైనా చీర బహూకరించేప్పుడు దానితో పాటు రవికెగుడ్డ కూడ ఈయటం మన ఆచారం. రవికె లేకుండా చీరెతోనే కనపడవద్దు తల్లీ అని దీని అభిప్రాయమేమో తెలియదుగాని, మన సంప్రదాయం అది.

ఇన్ని రకాల సంప్రదాయ-స్ఫోరకమైన సన్నివేశాలను, విషయాలను ఎందుకు సూచించానంటే, సంప్రదాయములు ఏ వ్యక్తిత్వమున్న తెగకైనా ఉంటాయి. వాటిలో అర్థం లేకపోలేదు, అది మనం క్రమేణ మఱచిపోయినా. మఱచినా-చింతచచ్చినా పులుపు చావదన్నట్లు-కొన్ని కొన్ని క్రియలుమాత్రం ఆచరిస్తూనే ఉంటాము. ఇదే సంప్రదాయానికి ఉన్నబలం.

సంప్రదాయాలకు గల హేతువులు నాకర్థమయినంతలో వివరిస్తాను. ఒకటి: కొన్నింటిలో వ్యక్తమైన అర్థం స్ఫురిస్తుంది. కత్తి చేతికి ఈయకూడదు, క్రిందపెట్టవలెనంటారు. చేతికందిస్తే వారితో విరోధం వస్తుందంటారు. భార్యాభర్తలు ఈ చిన్నసూత్రం అవలంబించి, భోజనం మేజాదగ్గఱగాని, పేపరులో కూపాను చింపేటప్పుడుకాని కత్తికత్తెరలు ఒకరికొకరి చేతికి అందించకుండాఉంటే గృహకలహాలు తక్కువవుతాయేమో.

రెండు: మీ హృదయాలు తడివిచూసుకోండి. " ప్రాత" మీద మీకు అకారణమైన అభిమానం ఉన్నదా లేదా? నేను సగటుమనిషిని గుఱించి మాట్లాడుతున్నాను. మీ అమ్మమ్మ ముసలిదైనా ఆమెదగ్గఱ కొంతసేపు గడపవలెనని, ఆమెవంట ఆమెచేత వడ్డింపించుకొని తినవలెనని, అనుకోరూ? మీ పల్లెటూరు-ఎంతదోమలమయమయినా-మీకు ఒకవిధమైన సంతోషం కలిగించదూ? మీ ప్రాతబడి ప్రక్కగా వెళ్ళినప్పుడు మీలో ఏదో అవ్యక్తమైన ఆనందం రేకెత్తదూ? అలాగే ప్రాతకాలపు సంప్రదాయమేదైనా ఆచరణలో కనిపిస్తే, హృదయం ఒక్కసారిగా స్పందిస్తుంది.

మూడు: ఏ వర్గానికైనా-దేశంరీత్యాగాని, భాషరీత్యా గాని, ప్రత్యేకమైన ఉనికిరీత్యాగాని, మతంరీత్యాగాని-ఒక వ్యక్తిత్వం ఏర్పడి ఉంటుంది. ఇది ఇతమిద్ధమని నిర్వచించలేము. అది సూచించే అనేక అంశాలలో సంప్రదాయాలకు ఒకస్థానం ఉన్నది. ఒకే సంప్రదాయం పాటించే గుంపులో తలవని తలంపుగా ఒకవిధమైన అన్యోన్యం ఏర్పడుతుంది.

నాలుగు: ఏ సమూహానికైనా ఒక సంస్కృతి అంటూ ఉంటుందిగదా. భారతీయసంస్కృతి అన్నపదం మనం వింటూనేఉంటాం. దానిఅర్థం అందఱకు సంపూర్ణంగా తెలిసినా తెలియకపోయినా, అది అనేకమైన వివిధ-అంశాలతో అల్లబడిన నేత అని అందఱకు విదితమే. అందులో సారస్వతానికి స్థానంఉన్నది, ఇతిహాసానికి కొంత, దైవచింతనకు కొంత, కర్మకాండలకు కొంత, అలాగే ఆచారాలకు, సంప్రదాయాలకు కూడ కొంత నిశ్చయమైన స్థానం ఉన్నది. ఒకవిధంగా చెప్పవలెనంటే, సంస్కృతికి లాలిత్యం కూర్చేది సంప్రదాయం. ద్రౌపదిని-కాదు, సైరంధ్రిని-తిక్కన వర్ణించిన ఒకపదం గుర్తువస్తుంది: "లలితమ్ములౌ మట్టియల చప్పుడులు." ఆకోవకు చెందుతుంది సంస్కృతిలోని సంప్రదాయం. ఇది అనుభవించవలసిందే కాని, ఇది ఇది అని తార్కికంగా నిరూపించనలవి అయినదికాదు.

చివరకు: మనసంగతి; అనగా భారతేతరదేశం వదలి ముఖ్యంగా అమెరికాలో ఉన్న తెలుగువారికి-ఒకవిధంగా హిందువులందఱకు-ఈ సందర్భంలో సూచించవలసిన విషయం ఒకటి ఉన్నది. సంప్రదాయాలు మనకు, మన తొలినాటి, అసలు గడ్డకు గల వంతెనలు. మన వేళ్ళు మనం మఱచిపోనట్లు హెచ్చరించే అప్పటప్పటి చిరుసందేశాలు. ఆ, ఎందుకులే, మనం ఎలాగో ఈ భూలోక స్వర్గంలో అతుక్కుపోయినాముగదా అనుకునేవారికి నేను చెప్పేదిలేదు. వారుకూడ-నా ఊహలో-ఏ అర్థరాత్రివేళనో మన సంస్కృతిని, మన సంప్రదాయాలను

తలచుకుంటారు, కలలోనైనా.

సంస్కృతి స్ఫోరకమైన సంప్రదాయాలను మనం ఈసడించినా మనరక్తంలో అని జీర్ణించుకుని ఉంటాయి, ముఖ్యంగా మనస్త్రీలలో. మనస్త్రీలే మన సంప్రదాయాలను సజీవంగా నిలిపే పెట్టనికోటలు. ( అందుకేగదా కొందఱు స్త్రీలునాకు సాష్టాంగం చేశారుకాని, పురుషులు చేయలేదే, అనాడు.)

సంప్రదాయానికి ప్రాతనమ్మకాలకి భేదం ఉన్నది. ఈ రెండవ తరగతికి చెందినవి యివిగో: వాయసం తీర్చాలి, అనగా ఎడమనుండి కాకి కుడికి ఎగరాలికాని, కుడినుండి ఎడమకుకాదు, మనం బయలుదేరేటప్పుడు. ఒకఊరువచ్చిన తొమ్మిదవనాడు అక్కడనుండి బయలుదేరకూడదు. అలాగే అమావాస్యనాడు ప్రయాణం ఉపక్రమించరాదు. వీటికి వ్యతిరేకంగా చేస్తే ఏమీ చెడుకాని ఎన్నో సందర్భాలు ఉన్నాయి. వాయసం తీర్చగానే పని జరగనక్కఱలేదు కూడ.

ఈ విధమైన విశ్వాసాలకు–కొందఱు ఇవి మూఢవిశ్వాసాలని అంటారు– నేను విపులీకరించిన సంప్రదాయాలకు ఎంతో భేదం ఉన్నది. ఉదాహరణకు బూటు విప్పకుండా బొట్టు పెట్టించుకుంటే ఏమి అవుతుంది? కాని మన సంప్రదాయం ప్రకారం అలాచేయరు. రవికెగుడ్డ ఈయకుండా చీరయిస్తే ఏమవుతుంది? ఇండియాకు వస్తున్న మిత్రులు చీరెలుమాత్రమే యిస్తే అక్కడిస్త్రీలు అవిగ్రహించరా? దేవుడిపటం సమీపంగా బూటుతో తిరిగితే ఏమవుతుంది? దేవుడికేమీ ఫరవాలేదు, అంత తేలికగా ఆ తిరిగిన వాడిమీద ఆయనకు కోపమూరాదు. సంప్రదాయం విలువ మన భావనలోనే ఉంటుంది. దాని వైశిష్ట్యం నేను పైన పేర్కొనిన అయిదు హేతువులమీద ఆధారపడి ఉంటుంది. అది పాటించడంలోగల ఆనందం స్వానుభవగోచరమేకాని తార్కికంగా నిరూపించవలసినదికాదు............

## చిత్రకథ -- ముగింపు

వరకట్న పిశాచాలకు బలైన ఆడపిల్లల జీవితాలు, నిరుద్యోగులైన యువకుల ఆత్మహత్యలు, తిరుగుబాట్లు–" ఆహా! చనిపోయి ఎక్కడున్నావోకానీ అందుకే అలా ఆక్రోశించావు కదయ్యా అన్నగారూ ఇదేనా మన సంప్రదాయమిదేనా అని " అనుకున్నారు కృష్ణమూర్తి, విజయ.

ఆరోజు సినిమా అయినతరువాత పిల్లలిద్దరూ మొహమాటంలేకుండా చెప్పేశారు" నాన్నా ప్లీజ్ డోంట్ బ్రింగ్ దీస్ మూవీస్ ఎనీమోర్. మాకు గుండమ్మకథ, మిస్సమ్మలాంటి మూవీసే బాగున్నాయి" అని. వెళ్తూ వెళ్తూ వాళ్ళు అనుకునే మాటలువిన్నాడు " నాన్న మనల్ని ఆర్–రేటెడ్ మూవీస్, వయొలెంట్‌వి వాచ్ చేయవద్దు అని టెలుగు మూవీస్ అన్నీ అవే తీసుకువస్తున్నారు" అని.

మూవీస్ తిరిగి ఇచ్చేస్తూ కృష్ణమూర్తి అడిగాడు " ఏమయ్యా ఏవయినా మంచి సినిమాలు ఇమ్మంటే ఇలాంటివి ఇస్తున్నావు? అని. " మీరే కదండి లేటెస్ట్‌వి అని అడిగారు మరి ఇప్పుడు వస్తున్న మూవీసే ఇవి" అని అన్నాడు షాపతను.

తిరిగివస్తూ అనుకున్నాడు కృష్ణమూర్తి " కానున్నది కాకమానదు. పిల్లలకు ఇలాంటి సినిమాలుచూపించి లేని వికారాలు, అభిప్రాయాలు ఏర్పరిచేకంటే, విజయతరఫువాళ్ళు, తన ఫామిలీవాళ్ళు అందరూ క్లోజ్‌నిట్టెడ్ కాబట్టి ముందులాగానే వాళ్ళను సెలవల్లో గ్రాండ్‌పేరెంట్స్ దగ్గరికి, అత్తలు, పిన్నులు, పెద్దనాన్నల దగ్గరికి ఇండియా పంపితే వాళ్ళే చక్కగా మన ట్రెడిషనల్ వాల్యూస్, కల్చరు నేర్పిస్తారు." అని............

## మంత్రపు మామిడి చెట్టు -- ముగింపు

పీటేసుక్కూచున్నావంటే నీక్కూడా ఇంత పప్పూ అన్నం పెట్టి ఇంత గడ్డ పెరుగు వేస్తాను. కడుపులో చల్ల...."

"ముసలమ్మా! నీ నాటకం కట్టి పెట్టి వెంటనే నా వెంట రా" గర్జించేడు, యముడు.

తన పప్పులు యమధర్మరాజు దగ్గర ఉడకవని గ్రహించి, దుఃఖమ్మ ఆవకాయ జాడీని చంకని పెట్టుకుని, "పద బాబూ పద" అని బయలు దేరింది.

తనొచ్చిన పని ఇంత సునాయాసంగా అయిపోతుందని యమధర్మరాజు కలలో కూడా అనుకోలేదు. ఎనుబోతు మీద ఎక్కి ధర్మలోకానికి బయలుదేరేడు. వెనకాతలే దుఃఖమ్మ.

"స్వామీ, నా సంగతి మరచి పోయారా" అని చెట్టు నుండి వేలాడుతూన్న యమభటుడు వెనకనుండి మొర పెట్టుకున్నాడు. యమధర్మరాజుకి విడుపు మంత్రం తెలీదు. అందుకని వెనక్కి తిరిగి, "దుఃఖమ్మా, నీ రోజులింక అయిపోయాయి కదా. ఇంక ఆ భటుణ్ణి విడిపించేయ్" అని ఒక హుకుం జారీ చేసేడు.

"నువ్వు నన్ను విడిపిస్తేనే నీ భటుడ్ని నేను విడిపిస్తాను" అని బేరం పెట్టింది దుఃఖమ్మ.

యమధర్మరాజుకి గొంతుకలో పచ్చి వెలక్కాయ పడ్డంత పనయింది. ఒక్క నిమిషం ఆలోచించి, "దుఃఖమ్మా, చివికి శిథిలం అయిపోతూన్న నీ శరీరంలోనికి మళ్లా నీ ప్రాణాన్ని జొప్పించి ఏమి ప్రయోజనం? కాని నీ కోరిక ప్రకారం నిన్ను, అంటే నీ పేరుని, ఈ భూలోకంలో చిరకాలం ఉండేలా చేస్తాను. నా భటుణ్ణి ఒదిలేయ్" అని బేరం పెట్టేడు. ముసలమ్మ ఒప్పుకుంది.

అందుకనే నేటికీ ఈ లోకం దుఃఖమయంగా ఉంది.


# CALL INDIA FOR 59¢ / MIN

**ANYTIME 24 HRS. / DAY - 7 DAYS / WK.**

| Country | ¢/minute | Country | ¢/minute |
|---|---|---|---|
| Australia | 49 | Japan | 59 |
| Canada | 29 | Singapore | 59 |
| Hong Kong | 59 | UK | 39 |
| Bahamas | 59 | Norway | 59 |
| France | 59 | Switzerland | 59 |

(Minimum Purchase $100 & $5
Processing fee = 170 Minutes to India)

**No** Activation Fees
**No** Added Surcharge
**No** Switching Present Carrier
**No** Monthly Fees
**No** Fine Print
**No** Minimum Usage Required

**SEND YOUR CHECK OR MONEY ORDER TO:**

U.S. Universal INC.
N5152 Summit Drive
Fond du Lac, WI 54935

1-800-929-9996
Tel: 414-929-8696
Fax: 414-922-7024

Laxman Kailas, President

**DOMESTIC LONG DISTANCE LOW RATE CARDS ALSO AVAILABLE**

# Investment Management & Estate Planning On a fee Basis

## Individual Asset Planning Corporation offers:

### Investment Management Services:

* Existing portfolio review
* Investment goal setting
* Investment policy statement preparation
* Investment selection & on going management
* Assets in custody with a NYSE member firm
* Quarterly performance reports in compliance with AIMR standards
* Year-end tax data reports
* On going financial planning services

### Estate Planning Services (wills & trusts):

* Designing of wills & trusts
* Zero estate tax strategies
* Assistance with implementation of planning strategies
* State of the art advice & 15 years of experience

**For a no-obligation initial consultation, please contact:**

**Ram Kolluri CFP**
**Principal, Individual Asset Planning Corporation**
**Registered Investment Advisors**
**103 Carnegie Center, Ste. 100**
**Princeton, NJ 08540**
**800-637-9955 / 609-452-2929**

# ఆవాహన....సీరియల్.

...ముదిగొండ శివప్రసాద్

(గత సంచిక తరువాయి)

## 13

మాధవరావు మానసికంగా బాగా అస్వస్థుడైనాడు. శారీరకంగా చిక్కిపోయాడు. ఉద్యోగం మీద దృష్టి సన్నగిల్లింది. ఆఫీసులో కూర్చోలేక పోతున్నాడు. లెక్కలలో తప్పులవల్ల వందలమీద వేలమీద రూపాయల తేడా ఒక్కొక్కసారి వస్తున్నది. అయినా వేయిస్తంభాల గుడిని వదలడం లేదు.

మళ్ళీ పూర్ణిమ వచ్చింది.

ఆ మరునాడు సాయంత్రం మన మిరువురం సంపెంగ తోటలో కలుసుకున్నాము.

"ఏమిటి నీ ముఖం యివ్వాళ షోడశ కళా ప్రపూర్ణమైన చంద్రునిలా వెలుగుతున్నది?" అన్నావు నీవు.

"మన లౌకిక వివాహం జరుగబోతున్నది" అన్నాను నేను.

నీవు నావైపు ఆశగా చూశావు.

సోమూ! ఆ చూపు నేనెప్పుడూ మరిచిపోలేను.

"కాంచీపుర విజయయాత్ర తరువాత వస్తూ బాలాత్రిపుర సుందరి సమక్షంలో, మానసికంగా మనం వివాహం చేసుకున్నాము. కాని ఇప్పుడు శాస్త్రోక్తంగా మా అమ్మ రాణీగారితో మాట్లాడి వివాహం చేయబోతున్నది. సోమూ! నాదో కోరిక..."

"ఏమిటి?"

"రుయ్యమ్మ, అన్నయ్య మంత్రిగార్లకు నీవు నిర్మించిన ఆ కళ్యాణ మంటపంలోనే మన వివాహం కూడా జరగాలి" అన్నాను ఉత్సాహంతో.

నీవు చిరునవ్వు నవ్వావు.

"ఏం, రాజకుమార్తె అయిపోవాలనా?" అన్నావు.

"అంతకన్నా ఎక్కువే! నీవు అఖిలభారత ఖ్యాతి గాంచిన శిల్ప సార్వభౌమునివి. నీ హృదయాధిరాణిని నేను. భారతదేశానికే రాణిని" అన్నాను నేను.

"రాణీగారూ! మీ పరిపాలన యింకా ప్రారంభం కాలేదు. ఈ లోపల నాకు రాజుగారు కొన్ని ఆజ్ఞలు యిచ్చారు" అన్నావు.

"అంటే?"

సోమూ! నీవప్పుడు నాకు అధికారపత్రాన్ని చూపావు. అందులో మందడలో గోళకీమఠ నిర్మాణం చేపట్టాలనీ, వేయి స్తంభాల గుడిని పూర్తిచేయాలనీ వుంది.

"అవును దేవీ! గోళకీమఠం అఖిల భారతస్థాయిగల వీరశైవ విద్యాపీఠంగా తీర్చిదిద్దాలనిశివాచార్యుల వారి కల. ముదిగొండలోని నా నిర్మాణమూ కాంచీపురంలోని నా విధ్వంసక చాకచక్యమూ మళ్ళీ రుయ్యమ్మ కళ్యాణ మంటప నిర్మాణంలోని నా ప్రతిభ ఆయనను ముగ్ధుణ్ణి చేశాయట! అందుకని గోళకీ మఠ నిర్మాణం నాకు అప్పగించారు. నేనే ప్రధాన శిల్పాచార్యుణ్ణి. నాకింద ఎందరో వయసు మళ్ళిన మహా శిల్పులు పనిచేస్తారు.

ఇక పోతే వేయిస్తంభాల గుడి రుద్రదేవుని కాలంలో ప్రారంభమైంది. రుద్రదేవుల అకాలమరణమూ, వారి తమ్ముడు మహాదేవుడు రాజ్యానికి వచ్చినా యువరాజు జైతుగి దండయాత్రలూ, ఈ నిర్మాణ కార్యక్రమానికి వందయేండ్ల ఆటంకంగా నిలిచాయి. మహాదేవుని కొడుకు గణపతి దేవుడు, ఆయన తండ్రిమీద ఎంత ప్రేమ వుందో పెదనాయనగారి మీద కూడా అంతే గౌరవం వుంది. అందువల్ల రుద్రదేవుడు సంకల్పించిన ఈ గుడి తనకాలంలో తన కళ్ళ ఎదురుగానే పూర్తి అయితే చూచి కన్ను మూయాలని ఆయన చివరి కోరిక. అందుకనే గోళకీ మఠనిర్మాణం ముగియగానే వేయి స్తంభాల గుడిపని మొదలుపెట్టమని ఆజ్ఞాపించారు" అన్నావు.

"మంచిది! వివాహమైనాక నేనూ నీతో మందడ వస్తాను. నేను అభినయం చేస్తూ వుంటాను, నా భంగిమలను నీవు చెక్కు" అన్నాను నేను.

"బాగుంది. పెళ్ళికి పోతూ పిల్లిని చంకబెట్టుకొని పోయాడట వెనుకటికి ఒకడు. అలా వుంది నీ సంగతి. నీవు నా వెంటవుంటే నా ధ్యానం నీమీదే వుంటుంది, శిల్పం మీద వుండదు" అన్నావు నీవు.

సోమూ! నాకెందుకో ఆ క్షణాన అశుభం స్ఫురించింది మనస్సుకు. లేకుంటే నీ నోట ఆపాడు సామెత ఎందుకు రావాలి?

"అమంగళం ప్రతిహత మగుగాక!" అనుకున్నాను మనస్సులోనే.

ఆనాటి సంపెంగతోట సమావేశం నేనిప్పటికీ మరచిపోలేను.

నేను వెల్లికిలా పచ్చగడ్డిపై పడుకున్నాను. మొగసాల గంటలు మొదటి జాము గడిచినట్లు సూచించాయి.

"ఇక వెళ్దామా?" అన్నావు నీవు.

నేను నీ కాళ్ళపై తల ఆనించి పడుకొని -

"ఊహూఁ" అన్నాను.

"ఎందుకని?"

"ఏమో - నాకు యివ్వాళ వెళ్ళాలనిపించడం లేదు".

"నాకూ అలాగే వుంది. కానీ..."

ఆ తర్వాత నీవు మాట్లాడలేదు. నేనూ మాట్లాడలేదు.

నాకు తెలియకుండానే నిద్రపట్టింది.

మెలకువ వచ్చి చూచేసరికి పక్కన నీవు లేవు.

మొగసాల మీది గడియారం మూడవ జామును తెలియజేసింది.

అప్పుడు లేచి నేను ఇంటికి వెళ్ళాను.

సోమూ! అదే నా బతుకుకు మిగిలిన ఆఖరి మధుర రాత్రి!!

మరునాడు తెలిసింది తెల్లవారుజామునే నీవు మందడ వెళ్ళి పోయావని.

రాత్రి చెపితే నాకు బాధకలుగుతుందని చెప్పకుండా దాచావని గ్రహించాను.

సోమూ! శివాచార్యులవారు నిన్ను శిలలతో బంధించి వేశారు.

రాళ్ళు తప్ప వేరే ప్రపంచం నీకు కన్పడకుండా చేశారు.

దానితో నన్ను పూర్తిగా మరచిపోయావు..."

కామసాని భోరున ఏడ్చింది.

మాధవరావు నిర్విణ్ణుడైనాడు.

ఆమెను ఓదార్చడానికి అతడికి శక్తి చాలడం లేదు.

కొంచెమాగి కామసాని మళ్ళీ యిలా చెప్పింది.

"నీకోసం అలా ఎదురుచేస్తూ కూర్చున్నాను. దినాలు గడిచాయి, వారాలు గడిచాయి, పక్షాలూ నెలలూ దొర్లాయి. ఒకటి రెండుసార్లు నేను మందడ రావాలని ప్రయత్నించాను. కాని నాకు రాజానుమతి లభించలేదు. బంగారు పంజరంలో చిలుకలాగా అయిపోయాను.

ఒకనాడు నేను అంతఃపురానికి వెళ్ళాను. అప్పుడు రుద్రమదేవి, రుయ్యమ్మలు ఏకాంతంలో వున్నారు.

ముమ్మడమ్మకు కొడుకుపుట్టాడు. ఆ శిశువుకు ప్రతాపరుద్రుడని నామకరణం చేశారు.

ఆ సందర్భంగా జరిపే వేడుకలో నృత్య ప్రదర్శనాల ఏర్పాట్లకై రమ్మని రుద్రమదేవిగారే కబురుపెట్టారు.

నేను రావడం వారికి తెలియదు.

"ఉత్సవాలకు అంతా వచ్చారు. కాని సోమేశ్వరుడు మాత్రం రాలేదు" అన్నారు రుద్రమదేవిగారు.

"నేనే వద్దన్నాను. సోమేశ్వరుడు కళాతపస్వి. అతణ్ణి నిర్మాణ కార్యక్రమం నుండి భంగంచేయడం నాకు ఇష్టం లేదు" అన్నది రుయ్యమ్మ.

"కావచ్చు. కాని ఆస్థానశిల్పి రాకపోతే ఎవరైనా ఏమైనా అనుకుంటారు" అన్నారు రుద్రమదేవి.

"వాళ్ళ అభ్యంతరాలు రేపటికి తీరిపోతాయి. కాని సోమేశ్వరుని శిల్పం అజరామరమై నిలుస్తుంది" అన్నాది రుయ్యమ్మ.

"పాపం! కామసాని ఏమనుకుంటుందో?" అన్నారు రాణీగారు.

రుయ్యమ్మ కొన్ని క్షణాలు మౌనం వహించి, "నిజమే! కామసాని బాధ నాకు తెలుసు. ఆమె వివాహం కాకుండా ఆపింది నేనే! కాని నేనేం చేయను? నా ఆదర్శం వేరు" అన్నది రుయ్యమ్మ.

ఈ మాటలు విని నేను కొయ్యబారిపోయాను. పుట్టెడు దుఃఖం ముంచుకు వచ్చింది.

ఈ మహాతల్లేనా మనలను విడదీసింది?? ఇంతవరకూ శివాచార్యుల వారి ఆజ్ఞ, ప్రభువులవారి కోరిక - అని అనుకుంటున్నాను.

సోమూ!

ఇక నేను ఒక్కక్షణం కూడా అక్కడ నిలబడలేదు.

గిరుక్కున వెనుదిరిగి పోయాను. అంతఃపుర దాసీజనం వచ్చి "కామసాని వచ్చి వెళ్ళిపోయింది" అని చెప్పారట రాణీగారితో.

"అరెరే! మాట్లాడకుండానే ఎందుకు వెళ్ళిపోయింది?" అన్నారట రాణీగారు. మళ్ళీ ఒక్కక్షణం ఆగి -

"రుయ్యమ్మా! మన సంభాషణ కామసాని విన్నట్టున్నది. అందుకే విచారంగా వెళ్ళిపోయివుంటుంది" అన్నారట రాణీగారు.

సోమూ! ఆ సాయంత్రం నేను నృత్య ప్రదర్శన ఇవ్వలేదు.

కబురు మీద కబురు నాకు అందాయి. అయినా సరే మొండికెత్తాను.

నాకీ ఆస్థాన నర్తకీ పదవి వద్దు -

ఈ సామ్రాజ్యమూ వద్దు - తెగించిన దాన్ని రుద్రమదేవి మాత్రం ఏమి చేయగలదు??

"ప్రతాప రుద్రులవారి నామకరణోత్సవ సందర్భంగా ప్రదర్శన యిచ్చి తీరాలి. లేకుంటే అది అశుభంగా భావిస్తారు పెద్దలు" అని మళ్ళీ పరిచారికలు కబురు తీసుకొని వచ్చారు.

"ఏమిటి అశుభం? రుద్రమ్మగారి తర్వాత ఇతడే రాజవుతాడా? ఈ ప్రతాప రుద్రునితోనే ఈ సామ్రాజ్యం ఏమైనా అయిపోతుందా - నా నృత్య ప్రదర్శన లేకపోతే? నాకు శరీరం అస్వస్థంగా వుంది! పొండి" అని తరిమివేశాను వచ్చిన వాళ్ళను.

సోమూ! ఆనాడు ఆస్థాన నర్తకి నృత్యం లేకుండానే ఉత్సవం ముగిసింది.

నీకు ఆశ్చర్యం కలుగవచ్చు నాకింత సాహం ఎలా వచ్చిందని?

సోమూ!

నాకూ ప్రేమ, అభిమానమూ వుంది.

కామ క్రోధ లోభ మోహాలున్నాయి.

నేను గొప్ప నర్తకిని కావచ్చు!

కాని సామాన్యమానవురాలినే!

మానవ గుణాలన్నీ నాకూ వున్నాయి.

నీ ప్రేమముందు నాకీ సామ్రాజ్యమెంత?

ఆస్థాన నర్తకీ పదవి ఎంత??

నిజం చెప్పవద్దూ. ఆనాటి నుంచే నాకు మనోవ్యాధి పట్టుకుంది. దిన దినమూ క్రుశించి పోసాగాను. అన్నము, నీరూ, హితవు తప్పి పోయాయి. "సోమూ, సోమూ" అని నీ పేరును జపిస్తూ తిరిగేదాన్ని, తడవకొకసారి సంపెంగ తోటకు వెళ్ళి పిచ్చిదానిలా అక్కడ ఎంతోసేపు కూర్చునేదాన్ని.

నా దురవస్థ చూచి మా అమ్మ చాలా బాధపడింది. పూర్వం లాగా నాకు నృత్యం చేయాలనే కోరికలేదు.

ఒకటి రెండుసార్లు రాణీగారు కబురుపెట్టినా నేను పోలేదు.

దానివల్ల వారికి కోపం వచ్చిందో ఏమో నా మీద వారికి అనుగ్రహం తప్పినట్లుంది. ప్రతాపరుద్రుడి జన్మోత్సవానికి నృత్యం చేయలేదని ముమ్మడమ్మ చాలా బాధపడిందట.

నిజమే! రాజకుమార్తె కాబట్టి ఆమె బాధపడుతుంది. ఆ బాధకు విలువ వుంది. కాని నా బాధ ఎవరు పట్టించుకోరా??

నాకు పెళ్ళాడి, సుఖించాలనే కోరిక వుండటం తప్పా??

రుయ్యమ్మకు మొగుడు కావలసి వచ్చినపుడు నాకక్కరలేదా?

ఈమాటే ఆమెను అడగాలని అనుకున్నాను.

అలా అనుకొని ఒకసారి ఇందులూరి అన్నయ్యగారి భవనానికి వెళ్ళాను.

భటులు నన్ను అడ్డగించారు.

నివ్వెరపోయి "ఆస్థాన నర్తకికి అభ్యంతరమా?" అని వారిని కసిరాను.

సోమూ!!

నేను ఆస్థాన నర్తకిని కానని, ఆ పదవి నుండి నన్ను తొలగించారని ద్వారాపాలకులకు తెలుసు. కాని నాకు తెలియదు కదా!!

వాళ్ళు లోపలికి కబురు పెట్టారు.

కాని నాకు అనుమతి లభించలేదు.

అప్పుడు నా దుఃఖం ఏమని వర్ణించను సోమూ? కాంచీపుర విజయంతో వచ్చినప్పుడు లక్షలాది ప్రజలతో స్వాగతమందుకున్న కామసానికేనా ఈనాడు ద్వారాపాలకులచేత తిరస్కారం??

భోరున ఏడుస్తూ ఇంటికి పోయి మంచంమీద పడిపోయాను.

ఆ తర్వాత కొన్నాళ్ళకు...

ఆస్థాన నర్తకీ భవనం ఖాళీచేయించి, ఈ గుడికి వెనుక మోహరివాడకు దూరంగా వున్న వీరభద్ర నగరంలో మాకు ఇల్లుయిచ్చారు.

మా అమ్మతో వచ్చేశాను నేను.

"రాజానుగ్రహం తప్పిపోయింది" అని మా అమ్మ ఏడ్చింది.

"పోతే పోయింది నాకది అక్కరలేదు. నాకు కావలసిందల్లా ఒక్కటే. ఒక్కసారి రుయ్యమ్మను కలియడం. ఆమెను నిలబెట్టి కసితీరా అడగవలసిన నాలుగూ అడగడం" అన్నాను.

సోమూ! ఆ అవకాశం రానే వచ్చింది. అకస్మాత్తుగా ఒకనాడు సాయంత్రం రుయ్యమ్మ స్వయంగా మోహరివాడలోని మా ఇంటికి వచ్చింది..." కామసాని అదృశ్యమైంది.

మాధవరావు లేచాడు.

# 14

మళ్ళీ పూర్ణిమ వచ్చింది. కామసాని ప్రత్యక్షమై మాధవరావుకు కథ చెప్పడం మొదలు పెట్టింది.

"మా అమ్మ అప్పుడు ప్రదోషకాలార్చనకై దేవాలయంలోకి వెళ్ళింది. నేనొక్కతెనే మంచం మీద పడివున్నాను. అప్పుడు రుయ్యమ్మ అలా ఒంటరిగా వస్తుందని నేను కలలోకూడా ఊహించలేదు.

రుయ్యమ్మ అధికారదర్పంతో రాలేదు.

చాలా సామాన్యంగా పాదచారియై లోపలికి వచ్చింది. వెంజావళి రవికె, హూని పట్టుచీరె ధరించి వున్నది.

నేను లేవబోయాను.

ఆమె నివారించి దగ్గరలోనే వున్న ఆసనాన్ని నా సమీపంలోకి లాక్కుని కూర్చున్నది.

"కామసానీ! నీ శరీరారోగ్యం సరిగా లేదని విన్నాను..." అన్నది.

"ఆఁ - ఏదో మీ దయవల్ల!"

"ఎందుకా కోపం?"

"నాకు మిగిలింది అదే రాజకుమారిగారూ! నా ప్రియుణ్ణి నాకు దక్కకుండా చేశారు. ఆస్థాన నర్తకి పదవినుండి తొలగించారు. ఏకశిల నుండి అనుమ కొండ మోహరి వాడకు చేర్చారు. ఇంకా మీరు చేయగలిగిందేముందో చేయండి. నా బొందిలో ప్రాణాలు మిగిలి వున్నాయి. వాటిని కూడా తీసుకునేందుకు వచ్చారేమో తెలియదు' ' అన్నాను క్రోధంతో.

రుయ్యమ్మ మాట్లాడలేదు.

"తగిన వైద్యుణ్ణి పంపామే!" అన్నది.

"చెంపదెబ్బకొట్టి క్షమించమని అడిగినట్లున్నది నీ ధోరణి. నాకు వ్యాధి నీ వల్ల వచ్చింది. ఈ వ్యాధికి ఔషధం మందడలో వుంది. నీవు పంపిన వైద్యుని దగ్గర లేదు" అన్నాను తిరస్కారంగా.

రుయ్యమ్మ మళ్ళీ కొంతసేపు మౌనం వహించింది.

"నీవు ఆవేశంలో వున్నావు కామసానీ! నేనేం చెప్పినా అర్థం చేసుకోలేక పోవచ్చు!" అన్నది రుయ్యమ్మ.

"నీవేమీ నాకు చెప్పనక్కర్లేదు. నేను నిన్ను రమ్మనలేదు కూడాను. ఏనాడు నేను ఆస్థాన నర్తకిగా పనికిరాకుండా పోయానో ఆనాడే మన సంబంధ బాంధవ్యాలు తీరిపోయాయి. కేవలం లక్షలాది మీ ప్రజానీకంలో నేనూ ఒక అనామకురాలిని. నన్ను చూడడం కోసం ఏ రాజకుమార్తె రానక్కరలేదు".

రుయ్యమ్మ మళ్ళీ మౌనం వహించింది.

కొంచెం ఆగి, " నీ ఆరోగ్యం బాగాలేదు. ఆస్థాన నర్తకీ పదవి అలంకార ప్రాయమైనది కాదు. నిత్యం నృత్య ప్రదర్శనలు ప్రభువుల ఎదుటా, రాయబారుల ఎదుటా, స్వయంభూస్వామి ఎదుటా వుంటాయి. అలాంటిది నీవు నీ బాధ్యత నిర్వహించలేనప్పుడు వేరేవారిని నియమించి వారికి రాజనర్తకీ లాంఛనాలు జరిపించి, ఆ భవనం యివ్వడం తప్పనిసరి అయింది. అందువల్ల నీకు అవమానం జరిగిందని నీవు భావించవద్దు. నీ శరీరారోగ్యం చక్కబడితే మళ్ళీ నీ పదవీ, నీ భవనమూ నీకు లభిస్తాయి" అన్నది రుయ్యమ్మ.

"ఆహాహా! మీ ఔదార్యానికి ధన్యవాదాలు! కాని ఒక విషయం ఆలోచించండి రాకుమార్తెగారూ! మీ అక్కగారికి కొడుకు పుట్టాడు. సంతోషం. ఆస్థాన నర్తకిని రాజసేవకురాలిని కాబట్టి నేను నర్తించి తీరాలి. అది రాజధర్మం. కాకుంటే తల తీసేస్తారు. నిజానికి నేనే ఆ పదవినుండి తొలగిపోదామనుకున్నాను. ఇంతలోనే తొందరపడి మీరు తీసివేశారు. ఏమయితేనేం మీ ఔదార్యం మీరు ప్రదర్శించారు. కాని ఒక్కటి ఆలోచించండి -

ముమ్మడమ్మ, రుయ్యమ్మలు ఎలాంటి స్త్రీలో నేనూ అలాంటి స్త్రీనే! మీకు మానవ వాంఛలు ఎలావున్నాయో నాకూ అలాగే వున్నాయి. అధికారం వుంది కదా అని వాటిని అణిచివేస్తే ధర్మం ఎక్కడుంది?

పేదల కోపం పెదవికి చేటన్నట్లు ఏమీ చేయలేననేకదా మీరు నన్ను సోమేశ్వరునికి దూరం చేసింది? సోమేశ్వరుడికి దూరం కావడంతో మానసిక రుగ్మతపట్టుకుంది.

ఫలితంగా నర్తించలేక పోయాను.

నర్తించలేదని పదవి తొలగించారు.

అనాదరం ప్రకటించారు.

ఏదో కళ్ల నీళ్లు తుడవడానికా అన్నట్లు ఓ ఇల్లూ, ఇంత భరణం యిచ్చి ఓ వైద్యుణ్ణి చూపించారు.

రుయ్యమ్మా! ఇది నీకు ధర్మమా?? ఒక రాజకుమార్తెగాకాక ఒక స్త్రీగా ఆలోచించు -

నీవు సోమేశ్వరునివద్ద చేరి గుస గుసలాడుతున్నప్పుడే అనుకున్నాను - ఏదో ముప్పు ముంచుకొస్తున్నదని. కాని, నీవు యింతకు తెగించావని అనుకోలేదు. ఒక స్త్రీగా ఇంతకంటే ఏమి చెప్పను?" అని భోరున ఏడ్చాను.

రుయ్యమ్మ స్థాణువులా నిలబడి పోయింది. కొంతసేపటికి నా ఉద్వేగం తగ్గింది.

వెక్కిళ్ళు ఆగిపోయాయి.

అప్పుడు మెల్లగా రుయ్యమ్మ యిలా మొదలు పెట్టింది.

"కామసానీ! నీకు నేను తీరని అన్యాయమే చేశాను. నీవు నన్ను ఎన్ని విధాల అపార్థం చేసుకోవాలో అన్ని విధాలా చేసుకున్నావు. పోనీ దానికేం, పైన పరమేశ్వరుడున్నాడు. భూమిమీద నేనున్నాను. శాంభవీ దీక్ష పొందిన పవిత్రురాలిని. స్వయంభూసేవకురాలిని. నా చిత్త శుద్ధి శివునికి తెలుసు. నీవు ఏమనుకున్నా నాకు బాధలేదు.

నిజానికి ఒక రాజకుమారితో ఒక పాలితురాలు అనకూడని మాటలన్నీ అన్నావు. అంతేకాదు ఒక స్త్రీతో మరొక స్త్రీ కూడా అనకూడని మాటలన్నావు. నేను ఇందులూరి అన్నయామాత్యుల ధర్మపత్నిని. అభిజాత్య గౌరవం కలదాన్ని. అలాంటిది నన్ను అనుమానించి, అవమానించావు. అయినా నేను నిన్ను ఏమీ అనను కామసానీ!

ఎందుకంటే నీమీదా, సోమేశ్వరుని మీదా నాకుగల అభిమానం అలాంటివి! అయితే నీకు అర్థంకాని విషయం ఒకటివుంది. సోమేశ్వరుని నుంచి నిన్ను నేనెందుకు దూరం చేశానూ అని ?!

ఇది కొంచెం జాగ్రత్తగా ఆలోచించవలసిన విషయం. ఎట్టి అపార్థానికీ తావు యివ్వకుండా ఆలోచించు కామసానీ!

సోమేశ్వరుడు దైవాంశ సంభూతుడు.

కారణ జన్ముడు.

ఒక విధంగా నీవూ కారణ జన్మురాలివే! నీవు రాజకుటుంబానికి కాంచీపురంలో చేసిన సేవ కూడా తక్కువదికాదు.

కానీ నీ ఉపాధి పార్థివం.

అంటే శరీరాన్ని అంటిపెట్టుకున్న కళ నీది. శరీరంతోనే దానికీ చ్యుతీ, గతీ వుంటాయి.

లలిత కళలన్నిటిలోకీ కవిత్వం ఎక్కువ కాలం నిలుస్తుంది. ఎందుకంటే అది శబ్దాన్ని ఆశ్రయించుకున్నది కాబట్టి. తర్వాత నిల్చేది శిల్పం. మిగిలిన చిత్రలేఖనం, సంగీతం, అభినయం మూడూ శాశ్వతాలు కావు. ఎందుకంటే వాటి ఉపాధులు తాత్కాలికాలు.

ఈ దృష్ట్యా నీకళ దైవ దత్తమయినదైనా అది శాశ్వతంగా నిలువదని నాకు తెలుసు. కాని సోమేశ్వరుని కళ అలా కాదు.

కామసానీ! మరో పాతికేళ్ళకు నీవూ, నేనూ ముసలి వాళ్ళమై పోతాము. ఆ తర్వాత మరో పాతికేళ్ళకు పరలోకానికి పోతాము. అంటే మరో వందఏళ్ళ తరువాత ఈనాడు నీకంటికి కన్పడుతున్న ఏ జీవి జీవించివుండదు. ఇది సృష్టి క్రమంలో తప్పించుకోలేని ఒక సత్యం! ఈ సృష్టి నిరంతర పరిణామశీలి. అందులో మనం నశించక తప్పదు. నీవూ, నేనూ, మా అక్కా, మా అమ్మగారూ అందరూ నశించిపోతారు. అలాగే కాలక్రమంలో సోమేశ్వరుడు కూడా నశించిపోతాడు.

ఈ చ్యుతిని ఎవరూ ఆపలేరు.

అయితే నాకొక కోరిక వుంది.

సోమేశ్వరుడు నశించి పోకూడదని.

పార్థివమైన ఈ శరీరానికి అది ఎలా సాధ్యం??

అతడు అమరత్వం కళద్వారా పొందగలడు.

అతని శిల్పసృష్టి యుగ యుగాలకూ నిలిచి వుండగలదు.

అందుకై అటు సోమేశ్వరుడూ, ఇటు నీవూ, కొన్ని త్యాగాలు చేయక తప్పదు. వివాహం చేసుకొని అవసరమైతే కళా ప్రదర్శనకు దూరంగా మామూలు జీవితంలో స్థిరపడాలని మీరు సంకల్పించారని విన్నాను. సోమేశ్వరుడు నీతో సామాన్య కుటుంబ జీవనంలో మునిగిపోతే యిక అతడి ఉలి పనిచేయదు. నీ కరచరణాలు నర్తించవు సభా ముఖంలో. నీ నృత్యం కేవలం నీ భర్తకు మాత్రమే అంకితం అవుతుంది అప్పుడు.

అది అనుభవం ద్వారా మేమే ఊహించాము. అందుకని నేను ఒకటి ఆలోచించాను. నీ కుటుంబ జీవినాన్ని ఆటంకపరిచి యిటు నిన్నూ, అటు సోమేశ్వరుణ్ణి చరిత్రలో శాశ్వతంగా నిలబెట్టాలని అనుకున్నాను. ఒక విధంగా యిందులో నా స్వార్థం కూడా వుంది. సోమేశ్వరుణ్ణి నేనూ హృదయపూర్వకంగా ప్రేమిస్తున్నాను. అయితే అది నీవనుకునే శారీరక ప్రేమ కాదు. అంతకంటే

కామసానీ!

నేను నిన్ను చేయమని కోరుతున్న త్యాగం చాలా మహత్తరమైనదే!

ఒక స్త్రీ మరొక స్త్రీని కోరకూడనిదే -

అయినా కోరుతున్నాను -

అయితే కేవలం నా కోసం కాదు, సోమేశ్వరుని కోసమే. ఈ త్యాగం నీవు చేయక తప్పదు కామసానీ!

మన సామ్రాజ్య చరిత్ర కోసం నీవీ త్యాగం చెయ్యి. ఇది నాకే కాదు, నీ ప్రేమకూ ఒక పరీక్షే! నీ ప్రియుని అమరత్వం కోసం నీవీ త్యాగం చేయలేవా కామసానీ?

"అయితే సోమేశ్వరుడు శిల్ప నిర్మాణం పూర్తి చేసిన తర్వాత గృహస్థ జీవితంలో స్థిరపడకూడదా?"

"పడవచ్చు! కాని ఆ శిల్ప నిర్మాణం ఎన్ని దశాబ్దాల కాలం నడుస్తుందో ఎవరు చెప్పగలరు?"

ఆమాటలు విని కెవ్వున కేకవేసి నేను మూర్ఛపోయాను. ఆ తర్వాత రుయ్యమ్మ..." ఇంకా ఏదో చెప్పబోయి కామసాని అదృశ్యమైంది.

పదిహేను నిమిషాలు ఐపోయాయి. మాధవరావు బలహీనంగా లేచాడు.

# 15

మాధవరావును బ్యాంకు వుద్యోగం నుండి సస్పెండు చేసి ఎంక్వైరీ పెట్టారు.

మతిలేకుండా ఆయన చేసిన పనివల్ల కొన్ని లెక్కలు తల్లక్రిందులైనాయి. దానివల్ల బ్యాంకుకు కొన్ని లక్షల మీద కాష్‌లో తేడా వచ్చింది.

లక్ష్మి లబోదిబోమని ఏడ్చింది.

రాం, కాత్యాయనులు కూడా కంట తడిపెట్టారు.

"ఆయన చేస్తున్న ప్రతి మతిమాలిన పనినీ మీరు ప్రోత్సహిస్తూ వచ్చారు. పూర్ణిమ కాకముందే ఆయన్ను తోలుకొని మీరా పాడుబడ్డ మంటపానికి పోవడం, ఆయన చేసే పనేదో చంద్రమండల యాత్రలాగా భావించి మద్దతు నివ్వడం వల్ల యింతపని జరిగింది" అని కాత్యాయని మొగుణ్ణి తీవ్రంగా విమర్శించింది.

ఉదాత్తమైనది. నీకు చెపితే అర్థంకాని ప్రేమ అది. ఇదొక అమలిన శృంగారం. పోని నీకు లౌకిక పరిభాషలోనే చెప్పాలంటే - సోమేశ్వరుడు నా సోదరుడనుకో!

ఇప్పుడు తీరిందా నీ అనుమానం?

కామసానీ!!

సోమేశ్వరుడు అమరుడు కావాలి!

అతడితోపాటు మన కాకతీయ శిల్పం కూడా చిరస్థాయిగా చరిత్రలో మిగిలిపోవాలి. ఇందుకోసం నేనొక జంటను తీరని బాధకు గురిచేశానని నాకు తెలుసు. కాని గత్యంతరంలేదు.

శివాచార్యులు కాదు, నేనే సోమేశ్వరుణ్ణి మందడ గోళకీ శిల్ప నిర్మాణానికై పంపుతూ మా అమ్మగారి పేర ఆజ్ఞాపత్రం పంపాను. మా పూర్వీకుల నిర్మాణాకాంక్ష సహస్ర మంటప శిల్ప రూపంలో సజీవంగా వుండాలని నేనే సంకల్పించాను. నేను చెప్పానంటే బాగుండదు కనుక మా తాతగారి పేరుమీద చెప్పించాను. కామసానీ! నేను జన్మసిద్ధంగా క్షత్రియ కన్యను. కాని ఇందులూరి వంశంతో సంబంధం జరగడంతో నాలోని క్షాత్రం నశించి బ్రాహ్మ్యం ప్రవేశించింది. నేనిప్పుడు బ్రాహ్మణ స్త్రీగా మాట్లాడుతున్నాను. సాత్విక స్వభావంతో నిండిన నా మాటలు నీకెలా అర్థమవుతాయో

తెలియదు. నీవెలా అర్థం చేసుకున్నా నేను బాధపడను.

నీకు జరుగురాని అన్యాయమే జరిగింది. ఆ అన్యాయం జరగడం కేవలం కాకతాళీయం. సోమేశ్వరుని ప్రేమసీ స్థానంలో మరొకరున్నా వారికీ యీబాధ తప్పేది కాదు.

అందుకు నా సంకల్పమే కారణమా?

చెప్పు కామసానీ?

శాంతంగా ఆలోచించి చెప్పు?

సోమేశ్వరునికి లోకాతీత శక్తులివ్వడానికి నేనే కారణమా?? అతణ్ణి నీవు ప్రేమించడానికి నేనే కారణమా? అతడు మా ఆస్థానంలో ప్రవేశించడానికీ నేనే కారణమా?

ఇవన్నీ దివ్య సంకల్పాలు!!!

కేవలం సోమేశ్వరుని దృష్టి శిల్పం నుండి సంసారంలోకి మరల్చకుండా అడ్డుపడిన సంఘటనకు మాత్రం నేనే కారణం.

"ఇది చంద్రమండల యాత్ర కాకపోయినా అలాంటిదే కాత్యాయనీ! ఎనిమిది వందల సంవత్సరాలకు పూర్వం జీవించివున్న వ్యక్తి మనతో ప్రత్యక్షంగా మాట్లాడుతూ ఆనాటి సాంఘిక, రాజకీయ, మత పరిస్థితులన్నింటినీ వివరిస్తున్నది. మాధవరావు తాను కామసానితో జరిపిన సంభాషణ మొత్తం ఏ రోజుకారోజు నాకు చెపుతుంటే నేను దానిని రికార్డుచేసిపెట్టి ఆనందరావుతో చర్చలు జరుపుతున్నాను" అన్నాడు రామచంద్రరావు.

"నిజమే లెండి! ఎద్దు కంటికి పుండైతే కాకికేం నొప్పి?" అన్నది కాత్యాయని.

"ఇదుగో. నువ్వు అనవసరంగా నన్ను ఆడిపోసుకోకు. మాధవ్ మీద లక్ష్మికున్న దానికన్నా నాకు ఎక్కువ ప్రేమవుంది. స్వంత అన్నదమ్ములం కాకపోయినా, రక్తసంబంధంకన్నా ఎక్కువ ప్రేమ బాంధవ్యమే మాది".

"ఆ! మీ బాంధవ్యం కనపడుతూనే వుంది. రెండువేల రూపాయల నిక్షేపంలాంటి వుద్యోగం ఊడింది. దయ్యమో తెలియదు, భూతమో తెలియదు. దాని వలలో పడ్డాడాయన. ఇక లక్ష్మి గతి ఏంకాను? వరంగల్ స్టేషన్ రోడ్‌లో జ్వాలాపతి లింగ శాస్త్రిగారున్నారుట. అట్లాంటి వారి నెవరినైనా పిలిచి డబ్బుకు వెనుదీయకుండా మంత్ర చికిత్స చేయించండి మొర్రో అని నేను నెత్తినోరు పెట్టి మొత్తుకుంటున్నాను మొదటినుంచీ. నా మాట విన్నలేదు. చివరికిట్లా ముంచుకొచ్చింది" అని కంట తడి పెట్టింది కాత్యాయని.

"కాత్యాయనీ! మనకు పన్నెండవ శతాబ్దానికి సంబంధించిన అనుమానాలు కొన్ని వున్నాయి.

ఆనాటి మాండలిక భాష ఎలా వుండేది? రుద్రమదేవి గణపతి దేవుని కుమార్తె ఔనా కాదా? రుద్రదేవుడు ఎలా చనిపోయాడు? రుద్రమ దేవునిమీదికి అతడి తమ్ముడు మహాదేవుడు తిరుగుబాటు చేశాడని అంటున్నారు చరిత్రకారులు. ఇది ఎంతవరకు నిజం?

ప్రతాపరుద్రుడు ఎలా చనిపోయాడు? గణపతిదేవుని కాలంలో తిక్కన ఎందుకు ఏకశిల వచ్చాడు? పాల్కురికి సోమనాథుని కాలం ఏమిటి?

గణపతిదేవుడు పరిపాలనకు వచ్చేసరికి కళ్యాణ కటకంలో బసవేశ్వరుడు లింగైక్యం చెందాడా - లేదా?? ఇలా ఎన్నో ముఖ్యమైన చరిత్రకాంశాలు తెలుసుకోవలసినవి వున్నాయి.

అవన్నీ తెలుసుకునేందుకు మాధవరావును వేయి స్తంభాల గుడికి పంపడం తప్ప వేరే మార్గం కనబడటం లేదు" అన్నాడు రామచంద్రరావు.

"నిజమే! ఇళ్ళు కాలిపోతుంటే మీబోటివాడే పేలాలు వేయించుకొని తింటున్నాడట వెనుకటికి. అటు మాధవరావు దిన దినమూ క్షీణించిపోతున్నాడు. మీరేమో పాల్కురికి సోమనాథుని కాల నిర్ణయం గూర్చి ప్రయోగాలు చేస్తూ కూర్చోండి. పూర్తిగా చేతులు కాలాక ఆకులు పట్టుకొని ఏంలాభం?" అన్నది కాత్యాయని.

"నీవు చెప్పే మాటల్లో నిజం వుంది. కాని ఏం చేయను? నేను హిస్టరీ టీచరును. చరిత్ర నిర్మాణంలో నాకు కొంత బాధ్యత కూడా వుందిగా" ఈ మాట విని కోపంతో కాత్యాయని భర్తవైపు క్రూరంగా చూచి విస విసా నడుచుకుంటూ వంటగదిలోకి వెళ్ళిపోయింది.

మాధవరావు దాదాపు వున్మత్తునిలా తయారైనాడు. రాత్రింబవళ్ళు "కామసానీ - కామసానీ" అని కలువరిస్తున్నాడు. కూతురు దగ్గరికి వచ్చినా లక్ష్మి దగ్గరికి వచ్చినా గుర్తుపట్టడం లేదు. "నేనే భళ్ళాల సోమేశ్వరుణ్ణి. నీకు అన్యాయం చేశాను కామసానీ' ' అంటూ దుఃఖిస్తున్నాడు.

పూర్ణిమ సాయంత్రమే కాకుండా ప్రతిరోజూ సాయంత్రం వెళ్ళి శిథిలమంటపంలో కూర్చుంటున్నాడు.

సాయంత్రం అలా వెళ్ళి కూర్చొని ఏ పది కొట్టిన తర్వాతనో ఇంటికి వస్తున్నాడు.

ఒక్కో రోజు రాకపోతే రామచంద్రరావో, లక్ష్మో వెతుక్కుంటూ పోయి బలవంతంగా ఇంటికి తీసుకువస్తున్నారు.

గోపాలస్వామి గుడివద్ద వేణుగోపాలాచార్యులని ప్రసిద్ధ ఆయుర్వేద వైద్యుడున్నాడు. క్రానిక్ డిసీజెస్ కూడా ఆయన నయంచేస్తాడు. రాం వెళ్ళి గోపాలచార్యుల వారిని పిలుచుకొని వచ్చాడు. ఆయన వచ్చి పరీక్షించి చూచి "ఈయనలో ఉన్మాద లక్షణాలు కనబడుతున్నాయి. ఇది హిస్టీరియా కిందికి మారే అవకాశం చాలా ఎక్కువగా వుంది. బొత్తిగా నరాల బలం తప్పిపోయింది" అని చెప్పి కొన్ని లేహ్యాలు, చూర్ణాలు ఇచ్చి వెళ్ళాడు.

వేణుగోపాలచార్యులవారు చెప్పిన విషయం లక్ష్మికి తెలియకుండా దాచాడు రాం!!

ఈలోగా పూర్ణిమ వచ్చింది.

"పోనీ, ఈ సారికి విశ్రాంతి తీసుకో మాధవ్! మరీ బలహీనంగా వున్నావు" అన్నాడు రాం.

"నెల రోజులుగా ఎదురు చూస్తున్న శుభదినమది. ఈ పదిహేను నిమిషాల కోసం ముప్పై రోజులుగా తపన పడుతున్నాను. నా కామసానికి నన్ను దూరం చేయకండి" అని గట్టిగా అరిచి రాం చేతుల్లోంచి బలవంతంగా విడిపించుకొని వీధిని పడ్డాడు మాధవ్ -

చంద్రోదయం వేళకు మాధవ్ గుడికి చేరాడు. కొన్ని కొన్ని చరిత్రకాంశాలను అడిగి తెలుసుకో వలసిందిగా మాధవ్ చెప్పి పంపాడు రాం.

చంద్రోదయమైంది.

కామసాని ప్రత్యక్షమైంది.

"సోమూ! మండపంలో గోళకీమఠ నిర్మాణం కొంత ముగిసింది. నీవు ఏకశిలకు వచ్చావని తెలిసింది. నా కోసం వస్తావని ఎదురుచూశాను. రాలేదు. దానితో నామీద అనుగ్రహం తప్పిపోయిందని గ్రహించాను. నన్ను నేనే తిట్టుకున్నాను. ఎందుకొచ్చిన జన్మమిది?

అడవి కాచిన వెన్నెల!!

సోమూ! రుయ్యమ్మ చేసిన ధర్మోపన్యాసం ఎంత గొప్పదైనా ఆదర్శప్రాయమైనా నేనా స్థాయికి మానసికంగా ఎదగలేదు. రుయ్యమ్మ ఈ విషయాలు నాకు చెప్పింది. ఒకవేళ నా స్థానంలో తాను వుంటే అప్పుడేమై వుండేది? ఇలాగే ఆలోచించి వుండేదా??

ఏమో! ఆమె, ఇందులూరి అన్నయ్యగారు నిరంతరం రాజకీయాలలో మునిగి తేలుతూ వుంటే సామ్రాజ్యం కోసం సాంసారిక జీవితాన్ని చాలా భాగం త్యాగం చేస్తూ వుండవచ్చు.

అలాంటి పాక్షిక త్యాగం నేను చేయలేనా??

కనీసం కళ్యాణ వేదికకే నోచుకోలేదే నేను?

అయితే నాది పూర్ణ త్యాగమా?

జీవితాంతం ఒక బౌద్ధ సన్యాసినిలా జీవించేందుకు నామనస్సు సిద్ధంగా లేదు.

సోమూ! ఆమాటే నీతో అన్నాను పద్మాక్షి మందిరంవద్ద!

నీవు నన్ను కలుసుకోవడానికి రావని తెలిసిపోయింది. అందువల్ల నేనే ప్రయత్నించి నీ ఉనికిని గూర్చి ఆచూకీ తీసి నీవు పద్మాక్షి మందిరానికి వస్తున్నానవని తెలుసుకున్నాను.

శరీరం కులాసాగా లేదు.

అయినా వచ్చాను.

పద్మాక్షి మందిరం పక్కన వున్న కొన్ని దిగంబర జైన విగ్రహాలను వీర భద్ర విగ్రహాలుగా అశ్వయుజ కార్తీక మాసాల ఉత్సవాలలోపలే చేయాలని రాణిగారు సంకల్పించి నిన్ను పిలిపించినట్లు తెలిసింది.

గుడివద్ద నన్ను చూచినీవు దిగ్భ్రాంతుడివైనావు. నేను నవ్వి అన్నాను "మనిషినే - దయ్యాన్ని కాను".

"కావచ్చు. కాని ఎందుకిక్కడికి వచ్చావిప్పుడు?"

"ఏం రాకూడదా?"

"నేను వస్తున్నానని నీకు తెలిసిందా?"

"ఔను"

నీవు అప్పుడు మౌనం వహించావు.

"ఏం! నిన్ను చూచేందుకు కూడా నేను నోచుకోలేదా సోమూ?"

"అదికాదు కామసానీ -"

"అవును కామసాని స్థానానికి దిగి పోయాను, దేవి స్థానం నుండి"

భోరున ఏడ్చాను.

నా కన్నీళ్లు చూచి నీవు తొట్రుపాటు చెందడం గమనించాను.

"విధి చాలా క్రూరమైనది దేవీ! ఒక్కొక్కప్పుడు వ్యక్తి సంకల్పానికి అతీతంగా పరిస్థితులు వస్తుంటాయి".

"వచ్చిన విచిత్ర పరిస్థితులను వ్యక్తి తనకనుగుణంగా తీర్చి దిద్దుకోవడాన్నే పురుషార్థం అంటారు సోమూ! నీకంతటి ప్రమాదకరమైన పరిస్థితి ఏమి వచ్చిందని నన్ను చూడడం మానివేశావు? బహుశా రాజాజ్ఞ కారణం కావచ్చు. ఔనా?"

నీవు మౌనం వహించావు.

"నిజమేనా?"

"కొంతవరకూ నిజం!"

"అయితే నా అనుమానం నిజమైంది. ఆ రాక్షసి రుయ్యమ్మ నిన్నూ నన్నూ ఇలా దూరం చేసిందన్నమాట!"

"అంతమాట అనకు దేవీ! నేను మానసికంగా ఎలాంటి తీవ్ర సంఘర్షణకు గురి ఔతున్నానో నీకు చెప్పకూడదు. కాని రుయ్యమ్మ కోరిక వెనుక ఒక ఉదాత్త ఆశయం వుంది. లౌకికమైన మన ప్రేమ జీవితంవల్ల మరో చిన్న సోమేశ్వరుడు పుడతాడు. నీవూ నేనూ ఆ బంధాలలో పడి కొట్టుకుంటాము. కాని శిల్పాలకు తండ్రిని కావాలని రుయ్యమ్మ కోరిక. మహాత్యాగాల వల్ల, తపస్సు వల్లనే కాని మహాఫలితాలు సాధింపబడవు. దేవీ! నీవు కూడా నీ నృత్యాన్ని ఎందుకు దివ్యాంకితం చేయకూడదు?"

"సోమూ - సోమూ! మాటలు నేర్చిన చిలుకలా రుయ్యమ్మ నీకు బోధించిన పాఠాలను నాదగ్గర వల్లించకు. నేనా స్థాయికెదగలేదు. నృత్యాని కంకితమైన దేవదాసిలా నేను జీవించలేదు. నాకు వైవాహికజీవితం కావాలి".

"అయితే?..."

"ఆఁ! ఏమిటి సోమూ అయితే? మరెవరినైనా చేసుకోని సుఖపడమని అనబోతున్నావా? నీ నాలుక ఎంతమాట అనేందుకైనా తెగించిందని నాకు తెలుసు..."

"లేదు దేవీ! అయితే... ఇక పరమేశ్వర సంకల్పం ఎలా వుంటుందో కాని మానవ ప్రయత్నంలో ఏమీ లేదని అనబోయాను" అన్నావు నీవు.

నీవు విశాలమైన శిలావేదిక మీద కూర్చున్నావు.

నీకు ఎదురుగా శోకమూర్తిలా కూర్చున్నాను నేను. అప్పుడు నీవేమన్నావో నీకు గుర్తుందా సోమూ?

"లేదు..." అన్నాడు మాధవరావు.

అప్పుడు నీవన్నావు కదా... "దేవీ?.... నేను యశోధర చిత్రాన్ని వేయిస్తంభాల గుడిలో చిత్రిస్తాను" అని. అదివిని నేను విషాదంగా నవ్వాను.

మనబతుకెలా వుందో నీ కోరికా అలాగే వుంది సోమూ!

"వీరశైవం అధికారమతంగా వున్న రాజ్యంలో బౌద్ధమతపరమైన శిల్పం నీవు చెక్కడం ఓహోహో..." అన్నాను నేను.

అప్పుడు నీవన్నావు "ఏమతమైతే ఏం కాని, మాననీయమైన లక్షణాలు అందరిలోనూ ఒకటే కదా! నాకెందుకో యశోధర చాలా గొప్పదని అనిపిస్తుంది దేవీ! బుద్ధుడు సర్వసంగ పరిత్యాగి అయినాడు ఆదర్శపురుషుడైనాడు. తాను చేసిన త్యాగానికి లక్షలెట్లు కీర్తి ప్రతిష్టలూ పొందాడు. వాటిని ఆయన ఆశించి ఆ త్యాగం చేయకపోవచ్చు. కాని లభించాయి. అయితే యశోధర మాటేమిటి?

ఆమె సంఘర్షణ ఎందరు గమనించారు?

యశోధర అంటే నాకెంతో యిష్టం.

వేయి స్తంభాల గుడిలో ఆమె మూర్తిని చెక్కుతాను"

సోమూ! పరోక్షంగా నీవు నన్ను పొగుడుతున్నావని గ్రహించాను. యశోధర పేర నా మూర్తిని వేయిస్తంభాల గుడిలో చెక్కుతావని నీవు చెప్పదలచినట్లు నేను గ్రహించాను.

ఇంతలో ఆలయ శిల్పనిర్దేశం కోసం అధికారులు కోటనుండి వచ్చారు.

నీవు లేచావు.

నేను కన్నీళ్ళతో పద్మాక్షి గుడి దిగిపోయాను.

ఆ తర్వాత -

ఆ తర్వాత నా ఆరోగ్యం బాగా క్షీణించింది.

పద్మాక్షి శిల్పాలు పూర్తి చేసి తిరిగి నీవు మందడ వెళ్ళినట్లు.

ఈ లోగా రాజప్రసాదం నుండి నా స్థానంలో తిరిగి మా అమ్మను ఆస్థాన నర్తకిగా నియమించదలచినట్లూ, అంగీకారం తెలుపవలసిందని శ్రీముఖం వచ్చింది. ఈ విషయం మా అమ్మనాతో చెప్పింది.

రుయ్యమ్మ తన ఔదార్యాన్ని మళ్ళీ ప్రదర్శించుకుంటున్నది.

"మంచిది! ఇంకేం వెళ్ళు రాజ కుమార్తెల ముందు ఛెంగు ఛెంగుని గెంతవచ్చు" అన్నాను నేను.

"మీ ఆదరానికి కృతజ్ఞురాలిని. కాని వయోభారంవల్ల నేనా బాధ్యతకు తగను" అని మా అమ్మ తిరిగి సమాధానం పంపించింది.

కొంతకాలం గడిచింది.

ఒకనాడు మా అమ్మ నాతో చెప్పింది. "మందడలో శిల్పాలు పూర్తి అయినాయి. కాని రుయ్యమ్మ ఆశించిన ప్రయోజనం మాత్రం తలక్రిందులైంది.

మీ ఇరువురిని వేరు చేసి ఇద్దరినీ కళాతపస్వులుగా చేద్దామని ఆమె సంకల్పమట! కాని నీవిట్లా రోగిష్టివైనావు. అక్కడ సోమేశ్వరుడూ అన్యమనస్కుడైనాడట! శిలల మీద ధ్యానం నిలుపలేక పోతున్నాడట!...." అని.

ఈ వార్తవిని దుఃఖించాను.

స్పృహ కోల్పోయాను.

ఆ తర్వాత... ఆ తర్వాత సంఘటనలు కలలో జరిగినట్లుగా జ్ఞాపకం... ఎందుకో శివాచార్యులవారు వచ్చినట్లు - నన్ను అభిమంత్రిస్తున్నట్లు... ఆ తర్వాత...

మళ్ళీ.... సోమూ! నిన్ను చూస్తున్నాను.

నీతో మాట్లాడుతున్నాను" అని కామసాని పెద్దగా ఏడ్చింది... ఒకేసారి యాభై విపంచికలు మీటినట్లు ఏడ్చింది.

వెంటనే మాధవరావు మానసికోద్రేకాన్ని భరించలేక స్పృహ తప్పి పడిపోయాడు. శిథిల మంటపంలో కామసాని ముందు.

కామసాని అదృశ్యం కాలేదు -

ఇంకా పదిహేను నిమిషాలూ కాలేదు!!

(ఇంకావుంది)

తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

**TASNEEM, M.D.,**

**PEDIATRICS**

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

NEETHA CORALS

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

(718) 779-2947

LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna
Metlife

(908) 821-0873

3084 Highway 27
Kendall Park, NJ 08824

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

TELUGU FINE ARTS SOCIETY

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

తెలుగు కళా సమితి

## MEMBERSHIP APPLICATION FORM

19___(New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ______________ Last ______________ First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ______________ Last ______________ First

______________ Maiden Name

CHILDREN/: DATE OF BIRTH ______________

ADDRESS: ______________ No. ______________ Street

______________ City ______________ State/Zip Code

PHONE: ______________ Home ______________ Office

OCCUPATION: ______________ Member's ______________ Spouse's

**I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)**

SIGNATURE:____________________ DATE:__________

**MEMBERSHIP: ( ) LIFE $150 ( ) FAMILY $25/YR**
**US RATES ONLY ( ) SINGLE $20/YR ( ) STUDENT $15/YR**
**CANADA: ADDITIONAL $50 FOR LIFE AND $10 FOR OTHER MEMBERSHIPS**

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
450 Westend Ave. # 60, North Plainfield, NJ 07060

Children of the members automatically becomes members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

*********************************************

Change in Address:
Name:______________
Address:______________

City/State/Zip Code______________

______________

**F96027706:**Alliance invited from Telugu Brahmin professionals, 25-29 yrs. for a very fair, pretty sister, 23 yrs. Final year law student.Pl.cl.(201) 945-5463 for further details.

**F96027806:** Alliance invited from Telugu Brahmin boy for a Telugu Brahmin girl, 28 yrs. very fair and beautiful, Engineer and MBA, well employed in east coast. Vegetarian. Very short marriage annulled. Please reply to the following address.

**F96047904**: Brother seeks correspondence for sister, 31, 5'4", M.S. employed in NJ (willing to relocate), software engineer, slim, attractive, trained in carnatic music from Telugu Brahmin Vegetarian gentlemen. Call(908) 975-9894.

**F96048004**: Uncle invites correspondence for pretty, slim, 26/5'6" Telugu Padmashali family oriented, educated girl. Widowed 3 years ago with two daughters (ages 3 and 4 year), but the grand parents and great grand parents are willing to adopt the children if an alliance ensues. No bars, widowers, divorcees with or without children welcome. Please call (914) 961-4318.

**F96048104:** Engineer brother invites correspondence from 25 to 30 years professional for sister living in India, 23/5'5" slim, beautiful. educated (Law), Hindu, Caste no bar. Call (908) 940-0265.

F96068202:Telugu Brahmin parents invite correspondence for their daughter, Canadian Citizen, 26, 5'3", computer programmer from well-settled Non-Vathulas Gotra Brahmin, 27-30, Non-smoker. Pl.r.t.the address below with photo.

**F96078301**: Telugu Brahmin parents invite correspondence for their daughter 34/5'4", fair complexion, never married, health professional, working in East Coast, raised in U.S. and US citizen from Telugu Brahmin gentlemen, non-smokers with good family background. Pl. respond with biodata and a recent photo to the following address.

**M96026106:** Telugu Brahmin (Bharadwaja) parents invite alliance for their son 28/5'6" tall, US citizen, computer science professional, well settled with six figure income. Modern and broad-minded family. Caste no bar. Pl.Cl. 9609) 716-1767.

**M96026206**: Telugu Brahmin parents invite correspondence from Telugu Brahmin girls with professional back ground, 21-24 yrs., US citizen or PR for their US born son, raised with traditional values, 26/5'6", non-smoker, resident physician. Biodata & recent photo requested to the following address.

**M96056303:** Telugu Vysya parents invite correspondence from Vysya/Brahmin beautiful MD girls for their son, very fair, US citizen, M.D., 29/5'9" vegetarian. Please reply to Box 335, Hollis, NY 11423 with photo.

**Address for correspondence when the advertisers request to send to an address:** 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters, daughters and sons) the matrimonial ad appears SIX consecutive times free of charge. If they would like to continue the ad for another six times in a batch, a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert per month. We request the members not to insert on behalf of not-immediate family.

**Coding: 1st ltr: Male or Female; Next two digits: Year, Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial number; Next digit: Number of times it appeared.**




ఈ టైమ్‌కే ...

* స్పీడుగా వస్తున్న స్కూటర్ తగిలి కింద పడ్డాడో కుర్రాడు.

వెంటనే ఆ స్కూటర్‌వాలా స్కూటర్ ఆపి ఆ పిల్లవాడ్ని లేవదీసి

"ఇది తీసుకో బాబు. మీ నాన్నావాళ్ళకి చెప్పకు" అన్నాడు పది రూపాయలిచ్చి.

"అలాగేనండి. మరి రోజూ మీరీ టైముకే వస్తారా" అడిగాడా కుర్రాడు హుషారుగా.

– గొల్లపూడి శైలజ


## *ADVERTISEMENT DONATIONS*

**INSIDE:** **Full page: $300 per year**
**Half page: $175 per year**
**Quarter page: $100 per year**

**Please call the editor, for cover ads.**

**We can prorate the amount for less than a year ads. Please call for information.**


**Answers to 20 questions of the month:**

1. African and Asiatic (or Indian). 2. African. 3. Two teeth that grow very large. 4. 11.5 feet. 5. A herd. 6. An old female 7. Moeritherium (meer-uh-THEER-ee-um) - it lived more than 45 million years ago. 8. 600 species. 9. African. 10. Its teeth. Because of the coarse food the elephant eats wears out the teeth, one set after another. When the last set is worn out the elephant dies because it cannot chew its food any more. 11. The ceases on its legs. 12. The legend of the cyclops, the one-eyed giant. 13. Bulls. 14. The Wooly Mammoth. 15. Its toes. 16. Six sets. 17. Asiatic elephants because they are easier to train. 18. Spray itself with dust or cover its skin. 19. Only about .5 of its diet. 20. Jumbo.

# When you journey home, discover the India you've never seen.

India beckons you home with the promise of reunions and remembered places. It is a chance to visit the scenes of stories passed down through the generations. And trace the steps of your forefathers through the ancient monuments and temples of your heritage.

India takes you on an adventure through history and tradition, culture and custom. A journey that reaches from the heights of the Himalayas to the beaches of Goa. From modern Bombay to the sands of Rajasthan. A journey from past to present that enriches your future.




**india**

**Experience the adventure**

☐ **Yes! Please send me information on the India I've never seen before.**

Name ______________________

Address ______________________

City ______________ State ______ Zip ______

Mail to: Government of India Tourist Office
30 Rockefeller Plaza, 15 North Mezzanine
Dept. MH, New York, NY 10112

Or call: New York 212-586-4901
Los Angeles 213-380-8855



Sekhar Vemparala MBA, CFP

## American Express Finanical Advisors Inc.

# When You Empty Your Desk, Should You Empty Your 401(k)?

Regardless of why you left your job, don't leave your 401(k) behind; it could limit your options and restrict your financial flexibility at a time when you may need it most.

Discuss your changes and your options with someone who's part of your future, not your past. Call today for a free, no-obligation consultation.

*Personal advice for personal change.*

**Sekhar Vemparala MBA, CFP**

**61, South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652**

**(800) 437-8526**

AMERICAN EXPRESS ®

FINANCIAL ADVISORS

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

HOURS
Mon. – Fri. : 10 am - 6 pm
Saturday : 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member
ASTA
American Society of Travel Agents